ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
తాడేపల్లిగూడెం fb.com/vaartha
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
1-10-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 244 పేజీలు: 10+4 వెల: 6.50

ఒక దేశం, ఒకే ఎన్నికకు కేంద్రం కసరత్తు

కర్ణాటక ముఖ్యమంత్రిపై ఇడి కేసు నమోదు
5లో



'పద్మభూషణ్' మిథున్‌కు

## 'ఫాల్కే'

భారతీయ చలనచిత్రరంగంలో అత్యంత ప్రతిష్టాత్మక పురస్కారానికి ఎంపిక

కెరీర్ ప్రారంభం 1976లోనే 'మృగయా'తో జాతీయ ఉత్తమ నటుడు పురస్కారం

బాలీవుడ్‌లో 'బెంగాల్ టైగర్'గా గుర్తింపు

ఏడుపదుల వయసులోనూ నటుడిగా అలరిస్తున్న మిథున్

**ముంబయి, సెప్టెంబరు 30:** సినీరంగంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు. ఈ యేడాది ప్రముఖ నటుడు మిథున్ చక్రవర్తిని వరించింది. దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుకు మిథున్ చక్రవర్తి ఎంపికైనట్లు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ సోమవారం ప్రకటించింది. వచ్చే నెల అంటే అక్టోబర్ 8న జరిగే 70వ జాతీయ చలనచిత్ర అవార్డుల వేడుకలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకోంటారు. మిథున్ చక్రవర్తి 1976లో సినీప్రస్థానం ప్రారంభించారు. నటుడిగా,
>>2

కల్తీ నెయ్యికి

# ఆధారాలున్నాయా?

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడకం వివాదంపై సుప్రీంకోర్టు ఘాటుగా స్పందించింది. దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచాలని హితవుపలికింది. లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగించారనడానికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా అని ప్రభుత్వం తరపున న్యాయవాది ముకుల్ రోహత్గీని జస్టిస్ బి ఆర్ గవాయ్, జస్టిస్ కేవీ వి బాలకృష్ణన్ ధర్మాసనం ప్రశ్నించింది. కల్తీనెయ్యియని లడ్డూలో వాడారో లేదో పూర్తిగా తెలియకుండా ముఖ్యమంత్రి ఎలా ప్రకటన చేస్తారని సుప్రీంకోర్టు నిలదీసింది. ఈ అంశంపై విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించిన అనంతరం కల్తీ నెయ్యిపై మీడియా ముందు ప్రకటన చేయడంపై ధర్మాసనం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇటువంటి ప్రస్తుత పరిస్థితుల్లో కొత్తగా నియమించిన సిట్ సరిగ్గా విచారణ జరపగలదా? అన్న సందేహాలు ఉన్నాయని న్యాయస్థానం పేర్కొంది. స్వామి వారిలడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యిని వినియోగించినట్లు ఎలా తెలిసిందంటూ సుప్రీంకోర్ట్ సందేహం వ్యక్తం చేసింది. అలాగే స్వామి వారి ప్రసాదం లడ్డూని పరీక్షల కోసం ల్యాబ్‌కి ఎప్పుడు పంపారని ముకుల్ రోహత్గిని ధర్మాసనం ప్రశ్నించింది.

ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపితే బావుంటుందని ధార్మ సనం అభిప్రాయపడింది. అనంతరం ఈ కేసు విచారణను జస్టిస్ భీ ఆర్ గవాయ్, జస్టిస్ కేవీ బాలకృష్ణన్ ధర్మాసనం గురువారానికి వాయిదా వేసింది.





తిరుమల లడ్డూ వివాదంపై ఘాటుగా ప్రశ్నించిన సుప్రీంకోర్టు

సిట్‌ను నియమించిన తర్వాత మళ్లీ మీడియా ముందు ప్రకటనలా?

నెయ్యి కల్తీ అయిందని ఎలా తెలిసింది?

దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచండి: సుప్రీం కోర్టు



వేగంగా సాగుతున్న 'సిట్' దర్యాప్తు

క్షుణ్ణంగా నెయ్యి టాంకర్ల పరిశీలన

పలువురు వైష్ణవ బ్రాహ్మణుల విచారణ

**తిరుమల,సెప్టెంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదం కల్తీనెయ్యితో తయారుచేశారనే వివాదంపై ఏర్పాటైన సిట్ బృందం దర్యాప్తును వేగవంతం చేసింది. విచారణలో భాగంగా మూడవరోజు సోమవారం మధ్యాహ్నం 12గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు సిట్ బృందంలోని ఐజి సర్వశ్రేష్టత్రిపాఠి, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, మరికొందరు డిఎస్పీలు, సిఐలు తిరుమలకు చేరుకున్నారు. తిరుమలలోని మార్కెటింగ్ గిడ్డంగా ప్రాంగణంలోని పిండిమర పక్కన ఉన్న పరిశోధనశాల (ల్యాబొరేటరీ)వద్ద నెయ్యి ట్యాంకర్లను పరిశీలించింది. ఆ సమయంలో సరఫరా అయిన గోడౌన్‌కు వచ్చిన రెండు నెయ్యిట్యాంకర్ల నుండి నమూనాలు సేకరించారు. ల్యాబ్‌లో నాణ్యతా పరీక్షచేసే యంత్రాలు, పనితీరును అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గోడౌన్లలో ముడిసరుకుల నాణ్యతను సిట్ అధికారులు పరిశీలించారు. ఆ నెయ్యి ట్యాంకర్లు ఎక్కడ నుండి వచ్చాయి, వాటిని ఎంతటి భద్రత నడుమ తీసుకువచ్చారు అనే కోణంలో
>>2

# 'సుప్రీం'వ్యాఖ్యలతో కింకర్తవ్యం?

**తిరుమల,సెప్టెంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదంలో కల్తీనెయ్యి వాడారని,నాణ్యతలేని లడ్డూలు విక్రయించారనే దుమారంలో సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యలు అందరిలోనూ ఆసక్తికరంగా మారింది. లడ్డూలకు కల్తీనెయ్యి వాడారనే,నాణ్యతలేని లడ్డూలు తయారుచేశారని ఆరోపణల వివాదంలో ఆధారాలు ఏవైనా ఉన్నాయా?అంటూ సుప్రీంకోర్టు వ్యాఖ్యలతో టిటిడి అధికారులు కూడా ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. టిటిడి తరపున న్యాయవాది కూడా గతంలో తిరుమలకు వచ్చిన నెయ్యిట్యాంకర్ల నుండి నమూనాలు (శాంపిల్స్)ను తీసి ల్యాబ్‌లో పరీక్షలకు పంపలేదన్నారు. లడ్డూల కల్తీ నెయ్యి లేదనేది ఆయన పరోక్షంగా అంగీకరించారనేది న్యాయ నిపుణుల అభిప్రాయం. అసలు లడ్డూలకు వాడిన నెయ్యి కల్తీపై ఆధారాలు ఉన్నాయా అంటూ సుప్రీం ధర్మాసనం ప్రశ్నలకు టిటిడి వద్ద సమాధానం లేకపోయింది. ఇదిలా ఉండగా ఈ వ్యవహారంలో ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)ను నియమించి మూడు విభాగాలుగా విడిపోయి మొదలుపెట్టిన దర్యాప్తు పై కూడా వ్యాఖ్యలు చేయడంతో ఇప్పుడు కింకర్తవ్యమేమిటని టిటిడి వర్గాల్లో శ్రీవారి భక్తుల్లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. అయితే ఇప్పటికే తిరుమల దేవుని లడ్డూల తయారీలోగత వైసిపి ప్రభుత్వంలోని టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, అధికారులు నాణ్యతలేని నెయ్యి సరఫరా చేయించుకున్నారని, జంతువుల కొవ్వునూనె, చేపనూనె, ఇతరత్రా పదార్థాల నూనెలతో కలసిన నెయ్యి సరఫరా చేశారనేది టిటిడి వాదన. ఇదే అంశంపై రెండువారాలు క్రిందట ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా మారాయి. ఈ నేపథ్యంలో టిటిడి అధికారులు కూడా నెయ్యికల్తీ జరిగిందనే ఆధారాలతో ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దీనిపై సమగ్ర దర్యాప్తుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు ఐజి సర్వశ్రేష్టత్రిపాఠి, డిఐజి గోపీనాథజెట్టీ, ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు
>>2

కల్తీనెయ్యి వివాదం విచారణలో 'సిట్'కు ప్రత్యామ్నాయం వస్తుందా?

నకిలీ నెయ్యితో లడ్డూల తయారీ ఆధారాలపై ట్విస్ట్!



# 'స్టార్టప్ హబ్'గా రాష్ట్రం

ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు ఆదేశం

ఐటి, ఎలక్ట్రానిక్స్‌లో అగ్రగామి కావాలి

డ్రోన్ టెక్నాలజీ పార్కు స్థలాన్ని గుర్తించండి: సీఎం చంద్రబాబు



**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్టార్టప్ హబ్‌గా తీర్చిదిద్దాల్సి ఉందని, ఆదిశగా సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రాష్ట్రాన్ని ఐటి అండ్ ఎలక్ట్రానిక్స్ రంగంలో దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. నేడు వివిధ ఐటి కంపెనీలు ద్వితీయశ్రేణి నగరాలకు విస్తరించేందుకు ఆసక్తి కనపరుస్తున్న నేపథ్యంలో ఐటీ కంపెనీలను రాష్ట్రానికి తీసుకువచ్చేలా ప్రయత్నాలు చేయాలన్నారు. ఐటీ ఎలక్ట్రానిక్స్ కమ్మునికేషన్స్ ఆర్టీజీఎస్ విభాగాలపై స సీఎం చంద్రబాబు పలు కార్యక్రమాల్లో భాగంగా ఐటీ ఎలక్ట్రానిక్స్ కమ్యునికేషన్స్ సమీక్షను నిర్వహించారు. ఈ సం దర్భంగా సీఎం మాట్లాడుతూ విశాఖపట్నం ఐఐఎం, తిరుపతి ఐఐటీ ఇతర ఎడ్యుకేషన్ సం స్థల సహకారంతో దేశవ్యాప్తంగా ఉత్తమ విధా నాలను అనుసరిస్తున్న స్టార్టప్‌లను గుర్తించి వాటని రాష్ట్రానికి తీసుకొచ్చే ప్రయత్నం చేయాలన్నారు. రాష్ట్రంలో డ్రోన్ టెక్నాలజీ టెస్టింగ్ పార్కు ఏర్పాటుకు అనువైన ప్రాంతాన్ని గుర్తించాలని ఆదేశించారు. పౌరులకు అవసరమైన వివిద రకాల సేవలను అందించేందుకు యాప్ అందుబాటులోకి తెచ్చేలా రూపకల్పన చేయాలన్నారు. ఇప్పటికే టాటా సంస్థ ఈ విషయంలో ప్రత్యేక యాప్ రూపొందించి కొంత వరకూ మెరుగైన సేవలను అందిస్తోందని చెప్పారు. పౌరులకు సంబంధించి పలు రకాల సేవలందించడంలో లాజికల్ కన్సూజన్ కు రావాలన్నదే తన ఆలోచన అని, ఆ దిశగా వెంటనే కసరత్తు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు ఎస్ఆర్ఎం ఆర్టిఫిషియల్ ఇంటిలెజిన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసేందుకు రిలయెన్సు సంస్థ ఆర్టిఫిషియల్ డేటా సెంటర్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసే యోచనలో ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో సైబర్ సెక్యురిటీ సంబంధించి ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న అన్ని సీసీ కెమెరాలను పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడ ఏ ఘటన జరిగినా గుర్తించి కాలంలో చర్యలు తీసుకునేలా పూర్తిగా అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. రాష్ట్ర మానవ వనరులు, ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్స్ అండ్ఆర్టీజీఎస్ శాఖ మాత్యులు నారా లోకేశ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఐటీ రంగాన్ని అన్ని విధాలా ప్రోత్సహించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ విధానంలో ప్రజల సమస్యలను స్ట్రీమ్ లైన్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఐటీ ఎలక్ట్రానిక్స్ రంగంలో మెరుగైన అభివృద్ధి తీసుకోవాల్సిన అంశాలపై ఒక సమగ్ర ప్రణాళికను సిద్ధం చేయనున్నట్టు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఎం అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్రా ఏపీ ఫైబర్ నెట్ ఎండి దినేశ్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## దర్యాప్తు, విచారణ సంస్థలతో చంద్రబాబు భేటీ

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని దర్యాప్తు విచారణ సంస్థలతో సచివాలయంలో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పలు కేసులు విచారణ, వాటి దర్యాప్తునకు సంబంధించిన అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఫైబర్, నెట్ మదనపల్లెలో ఫైళ్ల దగ్ధం ఇసుక దోపిడీకి సంబంధించిన కేసులపై ఆరా తీశారు. మదనపల్లె ఫైల్స్ దగ్ధం కేసుపై సీఐడీ విచారణ జరుపుతోంది. దీనికి సంబంధించి రాష్ట్రంలో చేపట్టిన చర్యలతో పాటు కేసు పురోగతిపై చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా గతంలో జరిగిన ఇసుక దోపిడీ పైనా విచారణ జరుగుతోంది. దీనిపైనా సీఎం వాకబు చేశారు. మద్యం కుంభకోణంపైనా సంబంధిత అధికారులను చంద్రబాబు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ భేటీలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ డీజీపీ ద్వారకా తిరుమలరావు, హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్, విజిలెన్స్ డీజీ. సీఐడీ చీఫ్ హాజరయ్యారు. ఇక మద్యం, గనులు, ఫైబర్ నెట్, భూ కబ్జాలు మదనపల్లె ఫైల్స్ వంటి వాటిల్లో దర్యాప్తు పురోగతిపై చర్చించారు సీఎం చంద్రబాబు, ఇప్పటికే ఏపీఎండీసీ మాజీ ఎండీ వెంకట్రామిరెడ్డిని అరెస్ట్ చేశామని సీఐడీ అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు మద్యం ఫైబర్ నెట్ భూ కబ్జాల కేసుల్లో దర్యాప్తు ఎంత వరకు వచ్చిందని ఆరా తీశారుసీఎం చంద్రబాబు . ఏపీ బెవరేజెస్ మాజీ ఎండీ వాసుదేవ రెడ్డి అవినీతి వ్యవహారంపై విచారణపై సమీక్షలో ప్రస్తావించారు.

మదనపల్లెలో తగులబడిన ఫైళ్లు ఘటన దర్యాప్తు ఎంత వరకు వచ్చిందని ప్రశ్నించారు. దర్యాప్తు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం చంద్రబాబు మరోవైపు దర్యాప్తు సంస్థల అదినేతలతో సీఎం చంద్రబాబు సమావేశం నిర్వహించారు.

జెత్వానీ ఐ ఫోన్లు తెరిపించేందుకు

## మరో తప్పుడు కేసు!



**విజయవాడ క్రైమ్ సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** బాలీవుడ్ నటి కాదంబరీ జెత్వాని కేసులో తాజాగా మరో ట్విస్ట్ వెలుగులోకి వచ్చింది. నాటి ప్రభుత్వ పెద్దల మొప్పు కోసం కాదంబరిపై పోలీసుల మరో తప్పుడు కేసును నమోదు చేసిపటేకల కొత్తగా బయటకు వచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరి పదో తేదీ నుంచి 14 వరకు కోర్టు కాదంబరీ జెత్వానీ ఆమె తల్లిదండ్రులను పోలీసు కస్టడీకి అనుమతించింది. ఈ సందర్భంగా జెత్వానీ ఉపయోగించే ఐ ఫోన్లను తెరిచేందుకు విశ్వప్రయత్నం చేశారు. అప్పటికే వాటని నాటి నిఘా విభాగాధిపతి పీఎస్ఆర్ ఆంజనేయులు తెరిపించేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఈ నేపథ్యంలో పోలీసు కస్టడీలో ఆమెతో ఐ ఫోన్లను తెరిపించేందుకు పీఎస్ఆర్ ఆదేశాల మేరకు కాంతిరాణా, విశాల్ గున్నీ తీవ్రంగా ప్రయత్నించారు. ఫోన్లను తెరిచేందుకు ఆమె అంగీకరించలేదు.ఢిల్లీలో ఉన్న కాదంబరి సన్నిహితుడు అమిత్‌కుమార్ సింగ్‌ను విజయవాడ తీసుకొస్తే ఆమె కంగారులో ఫోన్లలాక్ ఓపెన్ చేస్తుందని కాంతిరాణా, విశాల్ గున్నీలకు విద్యాసాగర్ సలహా ఇచ్చారు. వైకాపా నేత విద్యాసాగర్ సలహా మేరకు కాంతిరాణా, ఓ ప్రణాళికను అమల్లో పెట్టారుఇందులో భాగంగా ఫిబ్రవరి 10న పటమట పోలీసుస్టేషన్ పరిధిలోని ఓ స్పా సెంటర్‌పై పోలీసులతో దాడిచేయించారు. ఇందులో దొరికిన ఈశాన్య రాష్ట్రానికి చెందిన ఓ మహిళను అరెస్టు చేశారు. ఆమెను ఈ కేసులో ఏ1 గా చేర్చి కేసు నమోదుచేశారు. ఏ2గా కాదంబరీ జెత్వానికీ సన్నిహితుడైన అమిత్ కుమార్ సింగ్‌ను చేర్చారు. అతను దిల్లీ నుంచి ఇక్కడకు మహిళలను సరఫరా చేస్తున్నారని అభి యోగాలు నమోదుచేశారు. ఈతప్పుడు కేసును అడ్డుపెట్టుకుని అమిత్‌ను అరెస్టు చేసేందుకు ఆఘమేఘాలపై నలుగురు సభ్యులతో కూడిన బృందాన్ని ఏర్పాటుచేశారు. వారి విమానంలో దిల్లీకి వెళ్లేందుకు సీపీ కార్యాలయంల నుంచే టికెట్లను బుక్ చేశారు. దిల్లీ వెళ్లిన విజయవాడ పోలీసులకు అక్కడ అమిత్‌సింగ్ జాడ దొరకలేదు. చివరకు ఖాళీచేతులతో తిరిగి వచ్చారు. ఈలోగా కాదంబరీ జెత్వానీ, ఆమె తల్లిదండ్రులు పోలీసు కస్టడీ ముగిసింది.దీంతో ఆమెఫోన్లను తెరింపించేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి.



## దసరాకు 6వేల ప్రత్యేక రైళ్లు

తెలుగు రాష్ట్రాల నుంచి 664

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** ప్రస్తుత పండుగల సీజన్‌లో ప్రజల సౌకర్యార్థం రైల్వేశాఖ దేశ వ్యాప్తంగా ఆరు వేల పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి అక్టోబర్, నవంబర్ మాసాల్లో దేశంలోని ఆయా రాష్ట్రాలలో ప్రజల భక్తి శ్రద్ధలతో జరుపుకునే దసరా, దీపావళి, చాట్ పండుగల నేపథ్యం ప్రయాణికుల రద్దీని, అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక రైళ్ల ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకై దక్షిణమధ్య రైల్వే 650 విశాఖపట్నం డివిజన్ నుంచి మరో 14వెరసి మొత్తం 664 పండుగ ప్రత్యేక రైళ్లను నడుపుతుండగా, తూర్పు తీర రైల్వేజోన్ మొత్తం 62 పండుగ
>>2

## వైద్య, ఆరోగ్యం మరింత పటిష్టం

మంత్రి సత్యకుమార్ యాదవ్

**కడప, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** వైద్య ఆరోగ్య రంగాన్ని, వైద్య విద్యను మరింత పటిష్టం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం వైఎస్ఆర్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ జిజిహెచ్ ప్రాంగణంలోని ప్రభుత్వ దంత వైద్య కళాశాలలో రూ.14 లక్షలతో అభివృద్ధి చేసిన మిని ఆడిటోరియం, ఎమర్జెన్సీ డెంటల్ క్లినిక్, సెంట్రల్ ల్యాబ్‌లో రూ.2లక్షలతో ఏర్పాటు చేసిన అధునాతన పరికరాలను, అలాగే రిమ్స్ సూపర్ స్పెషాలిటీ బాకులో రూ.6 కోట్లకు పైగా వెచ్చించి నూతనంగా ఏర్పాటు చేసిన క్యాథ్ లాబ్ సెంటర్‌ను ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపల్‌రెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి, జెసి అదితిసింగ్‌లతో కలిసి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం దంత వైద్యకళాశల మిని ఆడిటోరింయంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఏ ఒక్క నిరుపేద ప్రాణానికి వైద్యం కొరత రాకూడదన్న సహృద్భావంతో రాష్ట్ర సిఎం చంద్రబాబు, వైద్య ఆరోగ్య రంగంలో విప్తవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పటికే డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం పూర్తి ఉచితంగా అందిస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య ఆరోగ్య రంగాన్ని, వైద్య విద్యను మరింత పటిష్టం చేస్తున్నాయన్నారు. గ్రామస్థాయిలో కూడా నాణ్యమైన ప్రభుత్వ వైద్యాన్ని అందిం చాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయ న్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి జిల్లా స్థాయి ఆసుపత్రులకు అన్ని ప్రభుత్వ వైద్య శాలల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతోందన్నారు. దశలవారిగా రాష్ట్రంలో ఇప్పటికే మంజూరైన వైద్య కళాశాలలను పూర్తి చేసి ప్రారంభించడం జరుగు తోందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వ యంతో జిల్లాస్థాయి ఆరోగ్య కేంద్రాలలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం జరుగు తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న మౌలిక సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి కోరారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో నాణ్యమైన మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసేలా మార్పును తీసుకురావాలని అన్ని విభాగాల వైద్యాధికారులకు మంత్రి సూచించారు. కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ,వైద్య
>>2



సోమవారం ప్రభుత్వ దంత వైద్యకళాశాల, జిజిహెచ్ సూపర్‌స్పెషాలిటీ బ్లాకుల్లో పలు అభివృద్ధికార్యక్రమాలను ప్రారంభిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్



## 15 నుండి పూర్తి స్థాయిలో ఇసుక: మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** గత వైఎస్ పాలనలో జరిగిన అరాచకాల్లో దెబ్బతిన్న వ్యవస్థలన్నింటినీ చక్కదిద్దుతున్నా మని, వాటిని పునరుద్ధరించేందుకు కొంత సమయం పడుతోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. జగన్ రెడ్డి ఇసుకను ఆధాన వనరుగా భావిస్తే మేము ప్రజలకు ఇసుక ఉచితంగా అందించాలని ఇప్పటికే నిర్ణయించాం. వరదలు, వర్షాకాలంలో ఇసుక రీచులు తవ్వకూడదనే ఎన్జీటీ ఆదేశాల మేరకు రీచుల్ని నిలిపేశాం. అప్పటి వరకు స్టాక్ పాయింట్స్, డీ సిల్టేషన్ ద్వారా ఇసుక అందించాం. అక్టోబర్ 15 నుండి ఇసుక రీచుల్ని ప్రారంభించబోతున్నాం. అదే సమయంలో బోట్‌మెన్ సొసైటీలు,పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలను కూడా చేప డుతాం. ధూర ప్రాంతాలకు రవాణా చార్జీలు అధికం అవుతున్నాయనే సమస్యను అధిగమిస్తాం. అ వాంతరాలన్నింటినీ అధిగమించిఅక్టోబర్ 15 నుండి ఉచిత ఇసుకను అందిస్తామన్నారు.

## పట్టభద్రుల ఓటర్ల నమోదుకు ఇసి నోటిఫికేషన్

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలో ఓటర్ల నమోదుకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. అక్టోబరు 1 నుంచి నవంబరు 6 వరకు ఈ జిల్లాలపరిధిలో పట్టభద్రులైన ఓటర్ల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఫాం–18 ద్వారా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ఈసీ సూచించింది. నవంబర్ 23న ఓటర్ల జాబితా ముసాయిదాను ప్రకటించనున్నారు. డిసెంబర్ 9 వరకు అభ్యంతరాలను స్వీకరించి అదే నెల 30న తుది జాబితాను వెల్లడించనున్నారు. ఇప్ప టికే ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రులు నియోజకవర్గాల్లో ఓటర్ల నమోదుకు ఈసీ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే.

## హిందుత్వంపై పవన్ కల్యాణ్ ట్వీట్

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం వివాదంలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పటికే ప్రాయశ్చిత్త దీక్ష చేస్తున్నారు. ఇక, ఈ తరుణంలో ఆయన తిరుమలలో జరగుతోన్న వ్యవహారంపై అంతా నోరువిప్పాలని పిలుపు నిచ్చారు. మరోవైపు తాజాగా ఆధ్యాత్మికత హిందుత్వంపై సోషల మీడియా వేదికగా ట్విట్టర్ లో ఓ పోస్టు పెట్టారు. దేవాలయాలు, సైన్స్ మధ్య ఉన్నబంధాన్ని భారత దేశ చరిత్ర దేశ సంస్కృతుల్లో కనపడుతూనే ఉంటాయన్న ఆయన దేవాలయాలకు ఖగోళ శాస్త్రం గణిత శాస్త్రాల మధ్య సంబంధం స్ఫూర్తిదాయకంగా ఉంటాయన్న ఆయన ఆలయాలకు ఖగోళ శాస్త్రం గణిత శాస్త్రాల మధ్య సంబంధం స్ఫూర్తి దాయకంగా పేర్కొన్నారు. వివిధ ప్రదేశాల్లో ఆధ్యాత్మిక ప్రాముఖ్యత మన చుట్టూ ఉన్న ప్రపంచంతో మనల్ని అనుసందానం చేస్తుం దన్నారు. దేవాలయాలు, వాటి గోడలలో కూడా తరతరాలుగా జ్ఞానం నిక్షిప్తమై ఉందన్నారు. సంస్కృతి విజ్ఞానికి కేంద్రాలుగా దేవాలయాలు భాసిల్లేవనే గుర్తుచేశారు. దేవాలయాలు సైన్స్ ఆధ్యాత్మిక రంగాలను ఏకీకృతం చేసేవి అంత రాలను తగ్గించేవి అంటూ తన ట్విట్టర్ హ్యాండి ల్‌లో జనసేన అధినేత ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.ఓ వీడియోను షేర్ చేశారు.




తిరుమలలోని పరిశోధనాశాల వద్ద సిట్ బృందం తనిఖీలు

# వేగంగా సాగుతున్న 'సిట్' దర్యాప్తు

>> కూడా డ్రైవర్లను విచారణ చేశారు.ఇప్పుడు నందిని డైరీ ట్యాంకర్లను తనిఖీ చేశారు. నెయ్యి నాణ్యత బావుందని తేల్చారు. కాగా గతంలో నాణ్యతలేని నెయ్యి సరఫరా జరిగినపుడు ఎలా కనుగొనలేకపోయారు, నెయ్యి నాణ్యత ఎలా గుర్తిస్తారు అనే ప్రశ్నలు వేసి సమాధానాలు రాబ ట్టారు. కాగా ఇదే నెయ్యినాణ్యత లేదని తమిళనాడు దిండిగల్‌కు చెందని ఏఆర్ డైరీ పై విచారణకు వెళ్లడంతో ముందస్తుగా ఆ డైరీ ఎండి రాజశేఖరన్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. టిటిడి ఫిర్యాదుతో తిరుపతిలో ఏఆర్ డైరీపై కేసు నమోదైందని, ఎఫ్ఎస్ఎస్ఏఐయ నిబంధనలు అనుసరించలేదని పిటిషన్‌లో పేర్కొన్నాడు. వివరాలు తీసుకోకుండానే కేసు పెట్టారని తన ఆవేదన తెలిపారు. మరీ దీనిపై హైకోర్టులో ఎలాంటి నిర్ణయం వెలువడనుం దనేది కూడా ఆసక్తికర అంశంగా మారింది.

# 'సుప్రీం'వ్యాఖ్యలతో కింకర్తవ్యం?

>> నేతృత్వంలో ముగ్గురు డిఎస్పీలు, ము గ్గురు సిఐలతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ సిట్ బృందం గత మూడురోజు లుగా తిరుమల,తిరుపతిలో పర్యటించి కల్తీ నెయ్యి సరఫరా జరిగిందా?ఎలా గుర్తించారు? ఇందుకు సూత్రధారులు, పాత్ర ధారులు ఎవరు, ట్యాం కర్లలో నెయ్యికల్తీ డైరీల నుండే జరిగిందా!అనే అన్ని కోణాల్లో విచారణ చేపట్టారు. టిటిడి మార్కె టింగ్ విభాగం కొను గోళ్ళ జిఎం మురళీకృష్ణ ఏకంగా తమిళనాడు లోని దిండిగల్ ఏఆర్ డైరీనుండి నాలుగుట్యాం కర్ల కల్తీనెయ్యి వచ్చిందని, నాణ్యత లేకపోవడం తో వెనక్కుపంపామని వెల్లడించి, నిబంధనలు పాటించకుండా సరఫరా చేసిన నెయ్యికి ఏఆర్ డైరీయాజమాన్యం తప్పిదమని తిరుపతిలో పోలీ సులకు ఫిర్యాదుచేశారు. ఈ ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ కూడా సిట్ బృందం స్వాధీనం చేసుకుంది.

**'సిట్' బృందం నిశిత సోదాలు,పరిశీలనలు:** తిరుమలేశుని లడ్డూ కల్తీ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఐజి త్రిపాఠి నేతృత్వంలోని సిట్ సోమవారం మూడోరోజు తిరుమలకు చేరుకుంది. ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు సిట్ అధికారులు తిరుమలలోని మార్కెటింగ్ గిడ్డంగా ప్రాంగణంలోని పిండిమర పక్కన ఉన్న పరిశోధనశాల(ల్యాబరేటరీ)వద్ద నెయ్యిట్యాం కర్లను పరిశీలించింది. ఆ సమయంలో సరఫరా అయిన గోడౌన్‌కు వచ్చిన రెండు నెయ్యిట్యాం కర్లనుండి నమూనాలు సేక రించారు. ల్యాబ్‌లో నాణ్యతా పరీక్షచేసే యం త్రాలు, పనితీరును అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గోడౌన్లలో ముడిసరుకుల నాణ్యతను సిట్ అధికారులు పరిశీలించారు. ఆ నెయ్యి ట్యాంకర్లు ఎక్కడ నుండి వచ్చాయి, వాటిని ఎంతటి భద్రత నడుమ తీసుకువచ్చారు అనే కోణంలో కూడా డ్రైవర్లను విచారణ చేశారు. ల్యాబ్‌లోని టిటిడి ఉద్యోగుల నుండి సమాచారం సేకరించారు.

**స్వతంత్ర్యప్రతిపత్త సంస్థ ఏర్పాటుకు మొగ్గుచూపుతారా!?:** తిరుమల దేవుని లడ్డూ కల్తీ,నాణ్య తలేని వివాదంపై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలపై కల్తీకి సంబంధించి ఆధారాలు ఉంటే సమర్పిం చాలని, అసలు ఆధారాలు లేకుండా వ్యాఖ్యలు చేశారనేది ఇప్పుడు మరింతగా చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు సిట్ అధికారులు ఎలా కల్తీనెయ్యి బాగో తం విచారణ చేస్తారు?ఏ అంశాలపై దర్యాప్తు కొనసాగుతుందనేది మరీ అందరిలోనూ ఉత్కంఠగా మారింది.

# తహసీల్దార్ చెప్తే హైకోర్టు, చార్మినార్ కూల్చేస్తారా?

**హైడ్రా చర్యలపై తెలంగాణ హైకోర్టు సీరియస్**

**నిబంధనలు పాటించకుంటే జీవో 99పై స్టే ఇస్తాం**

**వర్చువల్‌గా రంగనాథ్, నేరుగా అమీన్‌పూర్ తహసీల్దార్ కోర్టులో హాజరు**

**పొలిటికల్‌బాస్‌ల సంతృప్తికోసం పని చేయకండి**

**శని, ఆదివారాల్లోనే ఎందుకు కూల్చివేస్తున్నారు?**

**విచారణ 15కి వాయిదా, కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశం**

**హైదరాబాద్, సెప్టెంబరు 30,ప్రభాతవార్త:** హైడ్రాపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రా చర్యలు ఇదేవిధంగా ఉంటే స్టే ఇవ్వాల్సి వస్తుందని ఘాటుగా హెచ్చరించింది. సెలువు రోజుల్లో కూల్చివేతలు ఏంటంటూ నిలదీసింది. పొలిటికల్ బాస్‌ల మెప్పు కోసం యత్నిస్తూ.. అధికారులు చట్ట వ్యతిరేకంగా పనిచేస్తే ఇంటికి వెళ్తారు జాగ్రత్త అంటూ మందలించింది. కోర్టుల స్టేలను కూడా పట్టించుకోకుండా కూల్చివేతలు చేపడితే, ధిక్కరణ కింద సుమోటోగా తీసుకోవాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈమేరకు సోమవారం సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో కూల్చివేతలపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్బంగా హైడ్రాపై కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వర్చులల్‌గా హాజరైన కమిషనర్ రంగనాథ్‌ను, నేరుగా హాజరైన అమీన్‌పూర్ తహసీల్దార్‌ను ఉద్దేశించి పలుఅంశ ాలను ప్రస్తావించింది. శని, ఆదివారాల్లో కూల్చివేతలు హైకోర్టు తీర్పుకు వ్యతిరేకమని తెలియదా అని రంగనాథ్‌ను ఉద్దేశించి ప్రశ్నించగా ఎమ్మార్వో విజ్ఞప్తి మేరకే చర్యలు తీసుకున్నామని చెప్పడంతో హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎమ్మార్వో చెబితే చార్మినార్, హైకోర్టును కూల్చేస్తారా అని ప్రశ్నించింది. అలాగే గతంలో మీరు కూల్చివేసిన కేసుపై స్టే విధించిన విషయం తెలియదా ? అనిప్రశ్నించింది. చట్టప్ర కారం నడుచుకోకపోతే ఇబ్బందులు పడాల్సి వస్తుందని తహసీల్దారును హెచ్చరించింది. "రాజకీయ నేతలు, ఉన్నతాధికా రులు చెప్పినంత మాత్రాన అక్రమంగా ముందుకు వెళ్ళొద్దు. ఇళ్లు కూల్చే ముందు యజమానికి చివరి అవకాశం ఏమైనా ఇచ్చారా ? ప్రభుత్వ ఆస్తుల రక్షణ పేరుతో అమాయకులను ఇబ్బందులకు గురిచేస్తారా ?" అని అడిగింది. కోర్టు అడిగిన ప్రశ్నలకే సమాధానం ఇవ్వాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు సూచించింది.

**ఒక్కరోజులో హైద్రాబాద్‌ను మార్చాలనుకోవడం సరికాదు ..** "మూసిపై కూడా 20లంచ్ మోషన్ పిటిషన్లు దాఖలయ్యాయి. ఇది అరుదైన కేసుగా భావించే అధికారులను విచారణకు పిలిచాం. జీవో ప్రకారం హైడ్రాకు ఎన్నో విధులు ఉన్నాయి. మిగతా వాటిని పట్టించుకోకుండా కూల్చివేతలపైనే దృష్టిపెట్టారు. ట్రాఫిక్ సమస్యపైనా హైడ్రాకు బాధ్యత ఉంది. కానీ దాని గురించి పట్టించుకోవట్లేదు. మాదాపూర్‌లో ప్రయాణ సమయం ఎంత పడుతుందో తెలుసు కదా ? నిబంధనలు పాటించకుంటే హైడ్రా ఏర్పాటు జీవో 99పై స్టే ఇవ్వాల్సి వస్తుంది. సబ్ రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ చేస్తేనే సామాన్యులు ఇళ్లు నిర్మిస్తున్నారు. స్థానిక సంస్థల అనుమతి ఇస్తేనే నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రభుత్వశాఖల సమన్వయ లోపంతో సామాన్యులు నష్టపోవాల్సి వస్తుంది. ఆదివారం కూల్చివేతలు వద్దని త్రిసభ్య ధర్మాసన తీర్పు ఉంది. అక్రమ నిర్మాణాలు అనిపిస్తే సీజ్ చేయొచ్చు. హైడ్రా ఏర్పాటు అభినందనీయం.. కానీ పనితీరే అభ్యంతరకరం. అమీన్‌పూర్ తహసీల్దార్, హైడ్రా కమిషనర్ తీరు అసంతృప్తి కరం. ఒక్కరోజులో హైదరాబాద్‌ను మార్చాలను కోవడం సరికాదు. ఎఫ్టీఎల్ నిర్ధారించకుండా అక్రమాలు అని ఎలా తెలుస్తారు.? అని హైకోర్టు ప్రశ్నించింది. అనంతరం విచారణ అక్టోబరు 15కు వాయిదా వేసి అప్పటివరకు యథాతథ స్థితిని కొనసాగించాలని హైడ్రాకమిషనర్, అమీన్‌పూర్ తహసీల్దార్‌ను ఆదేశించి కౌంటర్లు దాఖలు చేయాలని చెప్పింది.

## వైద్య, ఆరోగ్యం మరింత పటిష్టం

>>సేవలను సక్రమంగా అమలు చేయడంలో జిల్లా యంత్రాంగం, జిల్లా ప్రజాప్రతినిధుల సహకారం సత్ఫలితాలను అంది స్తోందన్నారు. గతం కంటే ప్రస్తుతం, ప్రభుత్వ వైద్యశాలల్లో వైద్యసదుపాయాలు, వైద్యసేవలు మెరుగ్గా అందుతున్నాయని, గ్రామీణ వైద్యశాలల రూపురేఖలు మారిపోతున్నాయని, వైద్య రంగం పటిష్టతకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు, 104 అంబులెన్స్ ద్వారా రాష్ట్ర ప్రజలకు వైద్య సేవలు విస్తృతంగా, సంతృప్తి స్థాయిలో అందుతున్నాయన్నారు. అన్ని ప్రాంతాల్లో అందరి ఆరోగ్య సమస్యలను పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖను మరింత పటిష్టం చేయడం జరుగుతోందన్నారు. ఆయా ప్రాంతాలలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి అక్కడి వైద్యశాలల్లో వైద్య సదుపాయాలను సమకూర్చడం జరుగుతోం దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతాయ వైద్యసం చాలకులు డాక్టర్ శ్రీనివాసులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి నాగరాజు, రిమ్స్ సూపరిం టెండెంట్ డాక్టర్ రమాదేవి, సూపర్ స్పెషాలిటీ సూపరింటెండెంట్ డాక్టర్ సురేశ్వర్‌రెడ్డి, రిమ్స్ ప్రిన్సిపల్ డాక్టర్ సురేఖ, డిసిహెచ్ఎస్ డాక్టర్ హిమదేవి, సూపర్ స్పెషాలిటీ బ్లాక్ సూపరిం టెండెంట్ డాక్టర్ సురేశ్వర్‌రెడ్డి, కార్డియాలజి విభాగాధిపతి డాక్టర్ రాజశేఖర్, వైద్యులు, మెడికల్ విద్యార్థులు, నర్సింగ్ సిబ్బంది తది తరులు హాజరయ్యారు.

# హైకోర్టును ఆశ్రయించిన ఏఆర్ డెయిరీ

**విజయవాడ,సెప్టెబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూ తయారీ కత్తీ నెయ్యి సరఫరా తిరుమల తిరుపతి దేవస్థానం ఫిర్యాదుతో ఏఆర్ డెయిరీపై పోలీసులు కేసు నమోదు చేసారు. ఈ నేసథ్యంలో ఆ సంస్థ ఎండీ రాజశేఖరన్ హైకోరు ్టలో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలుచేసారు. వివరణ తీసుకోకుండా కేసు పెట్టడం సహజ న్యాయసూత్రాలకు విరుద్దమని పిటిషన్‌లో పేర్కొన్నారు. అరెస్ట్ సహా ఎలాంటి తొందపాటు చర్యలు తీసుకోవద్దని కోరారు.

బెయిల్ మంజూరులో ఎలాంటి షరతులు విధించినా కట్టుబడి ఉంటానని, కేసు దర్యాప్తునకు సహకరిస్తానని పిటిషన్‌లో తెలిపారు. ఈ పిటిషన్ విచారణ మంగళవారం జరిగే అవకాశం ఉంది.

# దసరాకు 6వేల ప్రత్యేక రైళ్లు

>> ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కాగా గత ఏడాది ఇదే పండుగల సీజన్‌లో 4,429 పండుగ ప్రత్యేక రైళ్లను నడిపిన రైల్వే శాఖ ఈ ఏడాది ప్రయాణికుల డిమాండ్ మేరకు ఆరు వేల పండుగ ప్రత్యేక రైళ్లను నడపనుంది.

# 'పద్మభూషణ్' మిథున్‌కు 'ఫాల్కే'

>> నిర్మాతగా సేవలందించారు. డిస్కో డాన్సర్ చిత్రం ద్వారా విశేష ప్రేక్షకాదరణ పొందారు. ఇప్పటికే పలు అవార్డులను కూడా సొంతం చేసుకున్నారు. ఇక సినీ రంగంలో ఆయన సేవలను గుర్తించిన కేంద్రం ఈ ఏడాది జనవరిలో ఆయనకు పద్మభూషణ్ అవార్డును కూడా అందచేసింది. ఇప్పుడు దాదా సాహెబ్‌తో సత్కరించనుంది. సోదరుడి మరణంతో తన ఆలోచనలు మార్చుకుని డిస్కో డాన్సర్‌గా అవ తారమెత్తిన ఆయన బాలీవుడ్‌లో బెంగాల్ టైగర్ అనే కీర్తి గడించాడు. ఏడుపదుల వయసులో నటుడిగా అలరిస్తున్నారు. సినీరంగానికి ఆయన అందించిన సేవలను గుర్తించిన కేంద్రం తాజాగా ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు ప్రకటించింది. బసంతకుమార్ చక్రవర్తి, శాంతి రాణి దంపతులకు 1950 జూన్ 16న మిథున్ చక్రవర్తి జన్మించారు. ఆయన అసలుపేరు గౌరంగా చక్రవర్తి. బిఎస్సీ కెమిస్ట్రీలో డిగ్రీ పూర్తి చేశారు. సమాజంలో పెత్తందారి వ్యవస్థతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూసి ఆయన రగిలిపోయారు. స్వేచ్ఛ అందించేందుకు ఉద్య మబాట పట్టారు. ఉద్యమకారుడిగా ఒక వెలు గువెలిగారు. అదే సమయంలో సోదరుడు మర ణించడంతో ఆయన మనసు చలించిపోయింది. ఏం చేయాలో పాలుపోక ఉద్యమ బాట వీడి, ముంబయి వెళ్లి కొత్త జీవితాన్ని ఆరంభించారు. ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేసి, చివరకు ఒక క్లబ్‌లో డ్యాన్సర్‌గా చేరారు. అక్కడిని వచ్చే సినీ ప్రముఖులు ఆయన డ్యాన్స్ చూసి మెచ్చు కున్నారు. అలాంటి సమయంలో 1976లో బెంగాలీ దర్శకుడు మృణాల్‌సేన్ మృగయాలో నటుడిగా తొలి అవకాశం ఇచ్చారు. ఈ క్రమంలోనే యాక్టింగ్‌లో శిక్షణ తీసుకున్నారు. మృగయాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన మిథున్ తొలి ప్రయత్నంలోనే ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు అందుకున్నాడు. ముంబయి రోజులను గుర్తు చేసుకుంటూ ఆయన గతంలో ఓ ఇంటర్వ్యూలో 'ఫుట్‌పాత్ నుంచి ఈ స్థాయికి వచ్చా. ముంబయి వచ్చినప్పుడు ఎన్నో ఇబ్బం దులు ఎదుర్కొన్నా. పబ్లిక్ పార్కులు, హాస్టల్స్ ఆవరణల్లో పడుకునేవాడిని. కష్టాలు తట్టుకోలేక చనిపోవాలనిపించింది. కాకపోతే ధైర్యంగా నిల బడ్డా. అన్నింటినీ ఎదుర్కొన్నా అని మిథున్ తెలి పారు. 1982లో విడుదలైన షౌకిన్, అశాంతి వంటి చిత్రాలు ఆయనకు స్టార్ స్టేటస్ అందించాయి. అదే ఏడాదిలో విడుదలైన డిస్కో డ్యాన్సర్ ఆయనకు ప్రపంచదేశాల్లో గుర్తింపు తెచ్చిపెట్టింది. ఐయామ్ ఎ డిస్కో డాన్సర్ అంటూ ఆయన స్టెప్పులకు సినీ ప్రియులు ఉర్రూతలూగారు. ఆ తర్వాత ఆయన వెనక్కి తిరిగిచూసుకోలేదు. హీరోగా వరుస సినిమాల్లో యాక్ట్ చేశారు. హీరో అనే మాటకు ఆయన అర్థం మార్చేశారు. బలిష్టమైన శరీరం, బ్రేక్ డ్యాన్సులు ఆశ్చర్యపరిచే ఫైట్లతో ప్రేక్షకులతో ఔరా అనిపించుకున్నారు. అప్పట్లోనే ఆయనకు సిక్స్‌ప్యాక్‌బాడీ ఉండేది. 1989లో ఒకే ఏడాదిలోఅత్యధిక సినిమాలు విడుదలైన హీరోగా లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సొంతం చేసుకున్నారు. బాలీవుడ్‌లో బెంగాల్ టైగర్ అని కీర్తి పొందారు. తర్వాత ఆయన హీరోగానే కాకుండా విలన్, సహాయ నటుడు పాత్రలు పోషించారు. అగ్నిపథ్‌లో సహాయ నటుడిగా నటించిన ఆయనకు ఫిలింఫేర్ అవార్డు దక్కింది. హిందీలోనే కాక, బెంగాలీ, ఒరియా, భోజ్‌పురి చిత్రాల్లో నటించిన మిథున్ మూడుజాతీయ అవార్డులు, నాలుగు ఫిలింఫేర్ అవార్డులు అం దుకున్నారు. దాదాపు 370 చిత్రాల్లో నటించిన ఆయన రోజులు నాలుగు షిఫ్టుల్లో పనిచేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. ఫ్యాన్స్ నా నుంచి డాన్స్‌లు ఫైట్స్ కోరుకునేవారు. నన్ను ఈ స్థాయిలో నిలబెట్టిన అభిమానులకు నా ధన్య వాదాలు అని చెప్పారు. అవకాశాలు రావడం పూర్తిగా ఆగిపోకముందే ఆయనే సినిమాలకు దూరంగా వెళ్లారు.

ఊటిలో ప్రకృతి ఒడిలో ప్రశాంత జీవనం గడిపుతూనే మోనార్క్ గ్రూప్ పేరుతో హోటల్ బిజినెస్‌లోకి అడుగుపెట్టారు. నటుడు, వ్యాపారవేత్త, నిర్మాతగా బిజీగా ఉన్నప్పటికీ ప్రజల కోసం పాటుపడాలని మిథున్ భావించారు. రాజకీయాలు అందుకు ఉపయోగ పడతాయని నమ్మారు. తృణమూల్ కాంగ్రెస్‌లో చేరిన ఆయన 2014లో రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు. 2016లో ఆ పదవికి రాజీనామా చేసి, 2021లో బిజెపిలో చేరారు.


**THE GOVERNMENT OF BODOLAND**
**Results of 30/09/2024**
**M.R.P. ₹.2/-**

FUTURE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 090012
2nd Prize Rs.7000/- 52382
3rd Prize Rs.3500/-
06533 11831 13105 17683 17741
23475 37480 38278 55635 71314
4th Prize Rs.200/-
1647 1779 1850 3078 3436
5568 6389 8325 8919 9514
5th Prize Rs.100/-
3307 3596 3819 4080 4343
5009 6573 7042 8258 9484
6th Prize Rs.50/-
0072 2398 4065 5376 7078 8818
0163 2713 4133 5430 7156 8828
0576 2728 4199 5445 7219 8947
1020 2899 4342 5466 7373 9080
1135 2996 4407 5553 7610 9182
1182 3050 4450 5690 7693 9263
1251 3116 4480 5786 7767 9386
1264 3125 4591 6160 7829 9391
1274 3207 4620 6377 7886 9396
1325 3342 4659 6414 7954 9423
1513 3456 4769 6550 8001 9512
1518 3506 4979 6599 8027 9578
1555 3692 5012 6637 8199 9620
1851 3715 5072 6735 8481 9857
1911 3761 5095 6769 8512 9890
2141 3797 5176 6869 8608
2187 4017 5374 7060 8732

SINGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 050851
2nd Prize Rs.7000/- 29618
3rd Prize Rs.3500/-
20498 26591 34717 46214 53177
72196 72393 73934 76570 79698
4th Prize Rs.200/-
1242 1354 1543 4136 4647
5153 5268 6996 8880 9488
5th Prize Rs.100/-
2780 3303 3818 5182 5393
6286 6477 6665 8672 9422
6th Prize Rs.50/-
0037 1650 4160 6021 7468 9120
0069 1731 4503 6024 7531 9125
0472 1809 4728 6062 7550 9130
0493 1900 5025 6146 7581 9151
0571 1921 5082 6378 7697 9175
0719 2186 5254 6653 7735 9283
1033 2319 5298 6672 7849 9417
1048 2438 5332 6845 7901 9424
1076 2466 5340 6855 7916 9485
1255 2689 5364 6858 7961 9521
1394 3248 5444 7010 8213 9574
1464 3382 5521 7049 8329 9778
1477 3456 5604 7060 8391 9837
1495 3742 5619 7084 8610 9881
1507 3836 5841 7107 8844 9997
1515 3979 5925 7252 8906
1588 4128 5945 7253 9106

KUIL SERIES Dr No:14
1st Prize Rs.100000/- 553138
2nd Prize Rs.7000/- 41128
3rd Prize Rs.3500/-
40815 45977 52260 57020 58149
59210 69410 74840 79666 88663
4th Prize Rs.200/-
1436 2394 2647 3017 4307
8163 9033 9142 9156 9999
5th Prize Rs.100/-
1771 2748 3424 4657 6239
6984 7382 9037 9247 9931
6th Prize Rs.50/-
0048 1673 3085 4734 5965 7891
0244 1679 3155 4941 6074 7910
0255 1713 3381 4979 6149 7937
0274 1817 3440 4997 6178 7964
0361 1922 3552 5071 6206 7974
0394 1933 3569 5125 6308 8010
0408 1966 3608 5208 6414 8087
0541 2144 3648 5317 6610 8098
0599 2208 3860 5488 6688 8310
0939 2250 4117 5524 6695 8401
0944 2255 4293 5553 7283 8671
1098 2361 4298 5641 7506 8799
1432 2533 4374 5654 7612 9112
1575 2841 4462 5809 7655 9700
1581 2877 4564 5841 7671 9827
1589 2948 4624 5855 7836
1627 3006 4645 5857 7882

ROSA SERIES Dr No:14
1st Prize Rs.100000/- 923797
2nd Prize Rs.7000/- 76380
3rd Prize Rs.3500/-
04049 08967 22410 35935 50697
55239 56904 64754 67205 96536
4th Prize Rs.200/-
0396 1626 1860 2243 2663
4705 4826 6710 8991 9285
5th Prize Rs.100/-
1050 1707 2688 3770 4198
4810 6756 8971 9081 9766
6th Prize Rs.50/-
0025 1357 3063 5034 6954 8445
0270 1496 3202 5093 7000 8531
0282 1662 3208 5241 7129 8602
0341 1710 3281 5248 7239 8684
0440 1722 3329 5295 7291 8743
0483 1731 3410 5445 7335 8784
0496 1772 3419 5456 7380 8925
0695 1998 3527 5599 7462 9113
0847 2071 3805 5877 7509 9343
0877 2315 3988 5965 7585 9387
1011 2469 4275 6025 7835 9503
1082 2480 4297 6192 7869 9531
1174 2623 4359 6388 7899 9533
1247 2870 4429 6490 7999 9904
1257 2895 4575 6525 8010 9942
1321 2961 4681 6537 8149
1340 2998 4936 6760 8381

KUMARAN SERIES Dr No:14
1st Prize Rs.100000/- 378512
2nd Prize Rs.7000/- 04256
3rd Prize Rs.3500/-
06281 07620 12209 45105 55741
65812 70915 73300 74222 89821
4th Prize Rs.200/-
0019 0102 1543 2943 3130
5078 5153 5552 8802 9796
5th Prize Rs.100/-
0788 1162 2022 3274 3409
4372 7546 7583 9207 9368
6th Prize Rs.50/-
0046 1420 2845 4195 6006 8089
0117 1422 3118 4246 6131 8235
0236 1424 3203 4379 6274 8347
0406 1438 3239 4492 6368 8401
0415 1533 3414 4544 6388 8459
0479 1610 3450 4796 6766 8471
0537 1636 3479 5042 6778 8550
0663 1954 3667 5268 6890 8771
0785 1972 3728 5305 6963 8871
0828 2016 3770 5309 7045 8914
0862 2137 3828 5587 7209 8994
1000 2321 3882 5648 7233 9197
1193 2439 3937 5700 7513 9277
1210 2504 3944 5759 7644 9733
1271 2551 3998 5818 7675 9938
1322 2564 4020 5843 8027
1354 2732 4029 5957 8066

VISHNU SERIES Dr No:14
1st Prize Rs.100000/- 748505
2nd Prize Rs.7000/- 19696
3rd Prize Rs.3500/-
22282 23041 30724 32078 73385
80110 86886 88391 90445 95245
4th Prize Rs.200/-
0397 1389 2799 3955 4046
4571 4969 7247 7525 9080
5th Prize Rs.100/-
2354 2903 3845 4379 4778
5316 5462 5630 6176 9470
6th Prize Rs.50/-
0074 1606 3200 5359 6987 7999
0185 1698 3214 5360 7006 8158
0340 2054 3319 5379 7043 8285
0352 2194 3378 5610 7292 8407
0479 2232 3571 5641 7293 8456
0639 2255 3740 5705 7370 8527
0668 2334 4259 5730 7557 8629
0722 2337 4488 5817 7586 8704
0729 2371 4495 5973 7675 8937
0842 2479 4551 6297 7678 9228
0949 2516 4741 6364 7700 9241
0994 2692 4756 6413 7798 9271
1336 2699 4894 6661 7802 9555
1379 2741 4967 6671 7822 9591
1472 2800 5102 6754 7888 9760
1507 2957 5176 6832 7956
1573 3040 5226 6841 7981

**THE GOVERNMENT OF BODOLAND**
**Results of 30/09/2024**
**M.R.P. ₹.2/-**

DEAR SERIES Dr No:14
1st Prize Rs.100000/- 511669
2nd Prize Rs.7000/- 46888
3rd Prize Rs.3500/-
18159 23971 31690 36060 42811
44366 52393 81441 94752 99847
4th Prize Rs.200/-
0017 2144 2474 2844 4163
5398 8140 8425 8621 8965
5th Prize Rs.100/-
1151 2425 2512 3034 5932
6414 6930 8629 9050 9428
6th Prize Rs.50/-
0003 2445 3903 5947 7374 8785
0072 2476 4141 6053 7468 9025
0167 2502 4199 6081 7668 9084
0221 2610 4231 6148 7805 9178
0357 2708 4312 6174 7945 9219
0467 2839 4837 6294 7950 9265
0482 2851 4859 6362 8072 9296
0633 2864 4984 6396 8135 9731
0786 2902 5187 6409 8196 9734
1158 2930 5214 6546 8235 9846
1274 2937 5361 6612 8289 9867
1345 2971 5559 6668 8334 9890
1696 3060 5613 6851 8380 9902
2142 3145 5787 6943 8442 9950
2153 3172 5845 7001 8488 9968
2307 3573 5873 7210 8557
2318 3873 5916 7266 8708

THANGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 897516
2nd Prize Rs.7000/- 36999
3rd Prize Rs.3500/-
21928 24759 26326 37316 38920
53040 54265 55916 58120 91378
4th Prize Rs.200/-
1740 2172 2313 2861 3401
3662 5689 7968 8126 9993
5th Prize Rs.100/-
1065 2442 5803 5972 6278
6396 6519 7805 9395 9432
6th Prize Rs.50/-
0218 1631 3106 4889 7051 8862
0226 1978 3110 4946 7078 8925
0269 2000 3172 5068 7117 8990
0324 2106 3239 5085 7130 9021
0337 2239 3304 5138 7146 9066
0342 2247 3484 5483 7159 9268
0378 2262 3715 5617 7238 9369
0525 2270 3768 5697 7613 9371
0606 2324 3796 5946 7789 9424
0897 2484 3929 6085 7916 9433
0908 2512 3943 6202 7943 9541
1159 2701 4282 6363 8215 9788
1311 2749 4557 6402 8234 9828
1390 2823 4684 6563 8269 9848
1434 2847 4780 6767 8387 9980
1439 2895 4836 7001 8580
1565 3034 4871 7047 8644

ABBLE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 739130
2nd Prize Rs.7000/- 03729
3rd Prize Rs.3500/-
06349 15647 24417 25494 39617
49496 52240 61149 75505 91591
4th Prize Rs.200/-
1479 2096 3208 4134 6579
8576 9150 9247 9327 9778
5th Prize Rs.100/-
0483 0868 1908 3017 3600
3712 4965 5126 8946 9139
6th Prize Rs.50/-
0103 1896 3583 4287 5731 7842
0124 1948 3630 4307 6076 7891
0209 1956 3641 4360 6248 7905
0224 1960 3646 4429 6257 8368
0242 2004 3689 4563 6289 8389
0288 2102 3735 4654 6495 8725
0651 2158 3741 4783 6609 8789
0703 2202 3795 4883 6669 9149
0877 2416 3865 4993 6677 9184
0899 2649 3971 5005 6803 9531
1166 2792 3974 5076 6806 9678
1375 2866 3990 5159 6855 9732
1398 2912 4100 5220 6958 9773
1491 3077 4146 5299 7109 9889
1554 3119 4150 5330 7418 9915
1604 3306 4152 5513 7422
1765 3473 4270 5593 7551

NALLANERAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 462157
2nd Prize Rs.7000/- 35646
3rd Prize Rs.3500/-
02482 21001 23523 31477 32091
44200 46231 51707 76619 78179
4th Prize Rs.200/-
2113 2251 2346 3288 4133
4388 5271 7197 9207 9843
5th Prize Rs.100/-
0663 1685 4845 5574 5755
6730 7884 8974 9024 9954
6th Prize Rs.50/-
0052 1654 3424 5822 6637 8112
0063 1686 3461 5846 6718 8202
0393 1802 3568 5882 6762 8301
0401 1973 3579 5933 6765 8673
0410 1990 3661 5944 6790 8844
0461 2174 3715 5975 6828 8943
0727 2231 3875 6001 6855 9026
0737 2313 3984 6005 7020 9029
0915 2332 4109 6009 7178 9070
0935 2420 4151 6054 7348 9177
1041 2435 4160 6059 7360 9462
1068 2461 4307 6137 7430 9525
1109 2499 4698 6176 7684 9723
1218 2544 5132 6369 7697 9933
1233 2632 5380 6581 7945 9984
1289 2929 5630 6593 8000
1474 3198 5769 6607 8090

SWARNALAXMI SERIES Dr No:14
1st Prize Rs.100000/- 262842
2nd Prize Rs.7000/- 84741
3rd Prize Rs.3500/-
16136 27486 38106 38809 49946
51615 62294 73863 84191 95757
4th Prize Rs.200/-
0170 0782 0853 1466 2861
4408 5462 6606 7663 8607
5th Prize Rs.100/-
1504 2726 2848 3234 3576
5918 6182 6451 8876 8879
6th Prize Rs.50/-
0018 2130 3704 4688 6691 8706
0050 2245 3717 4709 6874 8730
0245 2334 3771 4873 7087 8830
0331 2505 3822 4897 7135 8864
0521 2599 3855 4959 7309 8870
0600 2898 3876 5142 7340 8969
0644 2906 3885 5205 7404 9104
0847 2969 3969 5425 7472 9109
1170 3004 4014 5490 7581 9197
1209 3035 4048 5522 7768 9245
1344 3232 4188 5614 7834 9488
1519 3364 4287 6112 7882 9574
1588 3428 4345 6346 8013 9662
1774 3483 4353 6421 8205 9788
1852 3488 4365 6432 8358 9924
1961 3489 4381 6653 8401
2107 3661 4413 6688 8463

LION SERIES Dr No:14
1st Prize Rs.100000/- 859668
2nd Prize Rs.7000/- 15286
3rd Prize Rs.3500/-
15679 26155 26535 37545 48652
61475 72643 83194 83787 94612
4th Prize Rs.200/-
0318 3053 4143 4165 5291
6901 7058 7388 7714 8658
5th Prize Rs.100/-
4898 5545 6009 6560 6729
6906 7154 7642 9839 9938
6th Prize Rs.50/-
0309 2505 3769 5111 6876 8283
0356 2602 3992 5122 6937 8423
0371 2702 4108 5434 6981 8506
0374 2744 4134 5677 7011 8829
0573 2745 4182 5793 7152 8833
0585 2872 4274 5829 7173 8900
0811 2947 4401 6133 7349 8931
0973 2960 4472 6243 7423 9120
0992 2962 4478 6255 7453 9437
1046 3164 4572 6333 7495 9544
1053 3209 4816 6357 7751 9643
1166 3352 4894 6433 7787 9758
1497 3383 4912 6465 8101 9761
1573 3507 4950 6578 8174 9944
1618 3598 5024 6619 8224 9950
1722 3616 5057 6714 8234
1747 3690 5099 6806 8260


## వారం - వర్జ్యం

**తేది : 01-10-2024, మంగళవారం**
**శ్రీ క్రోధి నామ సంవత్సరం,**
**భాద్రపద మాసం, దక్షిణాయనం,**
**వర్షఋతువు, కృష్ణపక్షం,**
**చతుర్దశి, రా.9.40**
**పుబ్బ ఉ.9.15**
**వర్జ్యం సా.5.23-7.12**
**దు.ఉ.8.30-9.18**
**2) రా.10.53-11.41**
**రాహుకాలం - మ.3.00-4.30**

## వార్తాఫలం

**మేషం :** ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. విందు, వినోదాలు, శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. సంతానం నూతన విద్యావకాశాలు పొందుతారు.

**మిథునం:** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ధన,వస్తు లాభాలు.

**కర్కాటకం:** భాగస్వామ్య వ్యాపారాలలో లాభాలు పొందుతారు. పట్టుదలతో ముందుకుసాగుతారు. వాహనసౌఖ్యం.

**సింహం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. నూతన మిత్రులు పరిచయమై సహాయ సహకారాలు అందిస్తారు.

**కన్య :** ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు. రాజకీయ, పారిశ్రామిక కళారంగాలలోని వారికి కొంత అనుకూలం.

**తుల :** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో ప్రోత్సాహకరంగా వుంటుంది. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**వృశ్చికం:** శ్రమ తప్ప ఫలితం అంతగా ఉండదు. కొత్త కార్యక్రమాలు చేపట్టినా ముందుకు సాగవు. స్వల్పధనలాభం.

**ధనుస్సు:** గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు. ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

**మకరం:**కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకొంటారు. ఇంటర్వ్యూలు, పోటీపరీక్షలకు హాజరుతారు.

**కుంభం :** పెట్టుబడులలో తొందరపాటు వద్దు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**మీనం :** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రపంచ సవాళ్లకు తత్వ చింతన దోహదం

## - మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు - ప్రముఖ తత్వవేత్త ఆచార్య కొత్త సచ్చిదానందమూర్తి శత జయంతి వేడుకల్లో ప్రసంగం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త:** నేటి ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సవాళ్ళను భారతీయ తత్వ చింతన పరిష్కరమని భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు చెప్పారు. ప్రముఖ భారతీయ తత్వవేత్త ఆచార్య కొత్త సచ్చిదానంద మూర్తి శతజయంతి సందర్భంగా సోమవారం నాగార్జున విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ సచ్చిదానందమూర్తి సెంటర్ ఫర్ స్టడీస్ ఇన్ ఆఫ్రో-ఏషియన్ ఫిలాసఫీ నిర్వహించిన ప్రత్యేక సదస్సుకు వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కొత్త సచ్చిదానందమూర్తి విగ్రహాన్ని ఆవిష్కరించి పుష్పాంజలి ఘటించారు. ఇప్పటివరకు ముద్రితం కాని ఆచార్య సచ్చిదానందమూర్తి రచనలను "ఆన్ ఎడ్యుకేషన్ అండ్ ది ఫిలాసఫీ ఆఫ్ ఎడ్యుకేషన్" పేరుతో ప్రొఫెసర్ అశోక్ వోహ్రా,కె.రమేష్ సంపాదకత్వంలో తీసుకొచ్చిన పుస్తకాన్ని,ఆయన స్మృతి చిహ్నాలను తీసుకొచ్చిన పోస్టల్ కవర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ ఆధునిక విద్యా వ్యాసంలో తత్వశాస్త్రం ఒక ప్రత్యేక విభాగంగా రూపుదిద్దుకోవడం మనిషి వికాసానికి,సమాజ వికాసానికి ఎంతో మేలుచేసే విషయం.అయితే ఒక ప్రత్యేక విభాగానికే పరిమితం కాకుండా బాల్యదశ నుండే పాఠ్యప్రణాళికలో తత్వవిజ్ఞానాన్ని క్రమబద్ధమైన భాగంగా చేయడంవల్ల దీర్ఘ కాలికంగా మన దేశానికి ఎంతో ప్రయోజనకరం. అని సూచించారు.



విద్యార్థి దశలోనే సరైన, సానుకూల బీజాలు నాటగలిగినప్పుడే మంచి పౌరులు, తద్వారా మంచి సమాజం ఏర్పడుతుందని చెప్పారు. 20వ శతాబ్దంలోజిడ్డు కృష్ణమూర్తి,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ తర్వాత భారతీయ తత్వశాస్త్రాన్ని విశ్వవ్యాప్తంచేసిన గొప్ప జ్ఞాని కొత్త సచ్చిదానందమూర్తి అన్నారు."జ్ఞానసముపార్జనలో దాన్ని పరిమితంతో పంచుకోవడంలో వారు చూపిన తపన నేటి తరానికి స్ఫూర్తి దాయకం" అని వెంకయ్యనాయుడు అన్నారు. ఒకసాధారణ రైతు కుటుంబంలో పుట్టిన సచ్చిదానంద మూర్తి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన స్థాయికి ఎదగడం వెనక ఆయన స్వయంకృషి ఉందన్నారు. సచ్చిదానంద భారతీయ తత్వాన్ని అనుభవం పూని జీర్ణించుకొని ఆచరించి చూపిన ఆధునిక ఋషి అన్నారు."భారతీయ తత్వ దర్శనం లోనే కాకుండా ఇతర దేశాల్లోని తత్వ చింతనలను కూడా పూర్తిగా ఆకళింపు చేసుకున్న గొప్ప జ్ఞాననిధి" అని చెప్పారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో సచ్చిదానందమూర్తి పేరిట ప్రొఫెసర్ సచ్చిదానంద మూర్తి సెంటర్ ఫర్ స్టడీస్ ఇన్ ఆఫ్రో -ఏషియన్ ఫిలాసఫీ పేరుతో తత్వ శాస్త్ర కేంద్రాన్ని ఏర్పాటుచేయడం సంతోషకరమన్నారు.నేటితరం విద్యార్థులు కొత్త సచ్చిదానంద మూర్తిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ కులమతాలతో పాటు యుద్ధాలు లేని సమాజాలు,దేశాలు, ఉన్నప్పుడు మానవాళి సుఖశాంతులతో ఉంటుందన్నారు. ప్రొఫెసర్ సచ్చిదానంద మూర్తి గుంటూరులో ఆంధ్ర యూనివర్సిటీ అనుబంధంగా పీజీ కేంద్రం ఏర్పాటుకు ముఖ్య భూమిక పోషించారని పేర్కొన్నారు. తండ్రి మండలి వెంకటకృష్ణారావు రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు సచ్చిదానంద మూర్తి వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి వీసీగా నియమించారని చెప్పారు. కీలకోపన్యాసం చేసిన ప్రొఫెసర్ అశోక్ వోహ్రా మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలలో పూర్తిస్థాయి ఫిలాసఫీ విభాగాన్ని ఏర్పాటుచేసి విద్యార్థులకు బోధన,పరిశోధన అందుబాటులోనికి తేవాలన్నారు.ఫిలాసఫీ అవసరాన్ని గుర్తించబట్టే నేడు ప్రతిష్టాత్మక విద్యాసంస్థలైన ఐఐటీలు సైతం ఫిలాసఫీ విభాగాలను ఏర్పాటుచేసి అక్కడి విద్యార్థులకు బోధిస్తున్నారని వివరించారు.కొత్త సచ్చిదానంద మూర్తి రచనలు వివిధ భాషల్లోకి అనువదించాలని సూచించారు.సమకాలిక అంశాలను అనుగుణంగా సచ్చిదానంద మూర్తి తత్వశాస్త్రం దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ సదస్సులో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు,రెక్టార్ ప్రొఫెసర్ కె.రత్న షీలా మణి,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం మాట్లాడారు. ఈ సదస్సులో అధికారులు, విద్యావేత్తలు, మేధావులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు



సిఎం చంద్రబాబుకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న మంత్రి ఆనంరామనారాయణరెడ్డి

## దేవీనవరాత్రి ఉత్సవాలకు సిఎంచంద్రబాబుకు ఆహ్వానం


**విజయవాడ,సెప్టెంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** 3 నేడు విజయవాడలో నారా చారి అమ్మవారి ఆశీర్వాదాలు అందించిన వేద పండితులు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లను విజయవాడ కనకదుర్గమ్మ శ్రీశైలం భ్రమరాంబికా దేవి దసరా నవరాత్రి మహోత్సవాలకు ఆహ్వానించిన మంత్రి ఆనం. అమరావతి సచివాలయంలో రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీరామ్ సత్యనారాయణ శ్రీశైలం మరియు విజయవాడ దేవస్థాన ఇఓలు, మరియు వేద పండితులతో కలిసి దసరా ఉత్సవాలకు గౌరవప్రదంగా ఆహ్వానించిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. వేద ఆశీర్వచనాలతో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు మంత్రివర్యులు నారా లోకేష్ లను వేదపండితులు ఆశీర్వదించగా ఘనంగా సత్కరించి శరన్నవరాత్రి ఉత్సవాలకు విచ్చేయాలనిక ఆహ్వాన పత్రికలు మంత్రి ఆనం అందజేశారు.

# తిరుమల సమాచారం

## తిరుమలేశుని బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

### - అక్టోబర్ 3న అంకురార్పణ - 4న ధ్వజారోహణం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** వైకుంఠం నుంచి శ్రీనివాసుడు వేంకటాద్రిపై వెలసిన తొలిరోజుల్లోనే బ్రహ్మదేవుడు లోకకల్యాణం కోసం జరిపించిన ఉత్సవాలకు బ్రహ్మోత్సవాలు అని పేరు వచ్చాయి. ఏడుకొండలదేవుడికి తొమ్మిదిరోజులు భక్తిశ్రద్ధలతో, వైఖానస ఆగమోక్తంగా నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాలకు తొలిఘట్టంగా అక్టోబర్ 3వతేదీ గురువారం రాత్రి అంకురార్పణతో శ్రీకారం చుట్టనున్నారు. అక్టోబర్ 4వతేదీ శుక్రవారం సాయంత్రం ధ్వజారోహణంతో ఉత్సవాలు మొదలవుతాయి. తొలిరోజురాత్రి తొలివాహనంగా పెద్దశేషవాహన సేవతో మొదలై చివరగా అక్టోబర్ 12వతేదీ ఉదయం చక్రస్నానంతో ఉత్సవాలు



ముగుస్తాయి.ఆలయ మాఢవీధుల్లో వాహనసేవలు నిర్వహిస్తుండటంతో దసరా సెలవులు ప్రారంభంతో భారీగా భక్తులు తిరుమలకు చేరుకోనున్నారు. భక్తుల రద్దీకి తగ్గట్లు టిటిడి అధికారులు ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ శ్రీధర్ ఆలయ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించారు. ఆలయ మాఢవీధుల్లో ఉండే భక్తులకు గ్యాలరీలు, తాగునీరు, అన్నప్రసాదాలు, మజ్జిగ,వైద్యసేవలు అన్నీ అందుబాటులో ఉంచేలా ఏర్పాట్లుచేశారు. గురువారం సాయంత్రం శ్రీవారి సేనాధిపతి శ్రీవిశ్వక్సేనులు ఆలయానికి నైరుతుమూలలో వున్న వసంతమండపానికి ఛత్రఛామర మంగళవాయిద్యాలతో వెళతారు. అక్కడ పుణ్యాహవచనం, భూమిపూజ తదితరాలు నిర్వహించి పుట్టమనున్న సేకరించి మృత్సంగ్రహణంచేస్తారు. ప్రదక్షిణగా ఆలయంలోనికి చేరుకుంటారు. నవధాన్యాలతో అంకురార్పణం జరుగుతుంది. వైఖానస ఆగమశాస్త్రంగా గరుడకేతన ప్రతిష్ట, కంకణధారణ, శ్రీదేవిభూదేవి సమేత శ్రీమలయప్పస్వామి సమక్షంలో ఆలయ అర్చకులు, జీయ్యంగార్లు,వేదపండితులు వేదమంత్రోచ్చరణల మధ్య మంగళవాయిద్యాలు మోగుతుండగా బంగారు ధ్వజస్తంభంపై గరుడధ్వజాన్ని ఎగురవేస్తారు. బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు శుక్రవారంరాత్రి తొలివాహనంగా ఏడుతలల శేషునిపై ఉభయనాంచారులతో కలసి విహరిస్తారు.స్వామిని నిత్యం కొలిచి సేవించే వారిలో శేషుడు ఒకడు. స్వామికి క్షీరసాగరంలో ,పరమపదంలో శయనమందిరంగా ,పడకగా, ఆసనంగా ,పాదుకలుగా, వస్త్రంగా ,గొడుగుగా ఆయా అవసరాలకు తగినట్లు రూపాంతరం చెంది కైంకర్యం చేసే మూర్తి. విశేష జ్ఞాన బలముకలిగినవాడు. ఈ శేషవాహనం దాస్యభక్తికి నిదర్శనం.

## బడి ఈడు పిల్లలు చదువుకోవాలి

### - శ్రీవారి సేవలో బాలల హక్కుల కమిషన్

**తిరుమల,సెప్టెంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** బాలలు బడి ఈడు పిల్లలు చదువుకోవాలని, ఎక్కడైనా బాలకార్మికులు ఉంటే వారిని పాఠశాలల్లో చేర్చాలని బాలల హక్కుల కమిషన్ ఛైర్‌పర్సన్ కేసలి అప్పారావు తెలిపారు. కమిషన్ సభ్యులు త్రిపర్ణ ఆదిలక్ష్మి, బి.పద్మావతితో కలసి సోమవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు.

ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి వెళ్ళి స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మొదటిఘాట్‌లో బోల్తాపడిన వాహనం

**తిరుమల, సెప్టెంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవారి దర్శనం ముగించుకుని తిరుగుప్రయాణమైన తమిళనాడువాసుల వాహనం సోమవారం మధ్యాహ్నం మొదటిఘాట్‌లో అదుపుతప్పింది. చిన్నపాటి రెయిలింగ్‌ను ఢీ కొని బోల్తాపడింది. ఈ ప్రమాదంలో తమిళనాడు క్రిష్ణగిరికి చెందిన కల్యాణ్‌సుందరం, మంజుల,ప్రియ భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న టిటిడి భద్రత సిబ్బంది వెంటనే క్షతగాత్రులను రుయాకు తరలించారు.

డ్రైవర్ అజాగ్రత్త వల్లే ప్రమాదం జరిగిందని పోలీసులు ప్రాధమిక నిర్ధారణకు వచ్చారు.

## కీరవాణి ఓం నమో నారాయణాయ ఆడియో.. థాంక్స్ చెప్పిన పవన్

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఓం నమో నారాయణాయ మంత్రాన్ని సాధారణ ప్రజలు సైతం సులువగా పఠించేందుకు వీలుగా ఆడియో రికార్డు రూపొందించిన ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. తిరుమల మహా ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగం భక్తి భావం కలిగిన ప్రతి ఒక్కరికీ తీవ్ర ఆవేదన కలిగించిందన్నారు. ఈ ఆవేదన నుంచే ప్రాయశ్చిత్త దీక్ష ప్రారంభించినట్లు తెలిపారు. దీక్షకు సంఘీభావంగా జనసేన నాయకులు, వీర మహిళలు, జన సైనికులతోపాటు ధార్మిక విశ్వాసాలు కలిగిన వారందరూ ఆలయాల్లో పూజలు, హోమాలు, భజనలు చేస్తున్నారని వివరించారు.దీక్షలు, పూజలు చేసే వారంతా ఓం నమో నారాయణాయ మంత్రం పఠిస్తు న్నారని వారికి ఉపయోగపడేలా కీరవాణి ఆడియో రికార్డు చేశారని కితాబిచ్చారు. ఈ గీతమంతా భక్తి భావంతో సాగిందని ఇందులో భాగస్వాములైన సంగీత కళాకారులు, సాంకేతిక నిపుణులకు పవన్ ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్రంలో చలన చిత్రాభివృద్ధికి ముందుకొచ్చిన తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్

**విజయవాడ ,సెప్టెంబరు30, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో తెలుగు చలనచిత్రాభివృద్ధికి తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు నిర్మాతల మండలి ముందుకోచ్చిందని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ " ఎక్స్" వేదికగాద తెలిపారు. తెలుగు సినీ పరిశ్రమ నుంచి ఒక బృందం త్వరలో అమరావతిని సందర్శించనుంది. చిత్ర పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి కావలసిన సహకారం, ప్రోత్సాహకాలు, అనుమతులు తదితర అంశాలపై ఆ బృందం చర్చించనుంది. ప్రకృతి రమణీయతకు, సుందరమైన ప్రదేశాలకు నెలవైన ఏపీలో తెలుగు చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, రాష్ట్రానికి రావాలని ఇటీవల తాము లేఖపై తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సానుకూలంగా స్పందించిందని పర్యాటక, సినిమాటోగ్రఫి మంత్రి కందుల దుర్గేశ్ వివరించారు.. ఏపీలో తెలుగు సినీ పరిశ్రమ అభివృద్ధికి సంసిద్ధతను వ్యక్తం చేస్తూ మంత్రికి సహకరిస్తామని చలనచిత్ర వాణిజ్యమండలి తెలిపిందన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి ఎపెక్స్ కమిటీ అమరావతికి రానుందన్నారు. ఏపీలో పరిశ్రమ అభివృద్ధికి చర్చించి, ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళదాం. చిత్ర నిర్మాణాలకు ఏకగవాక్ష విధానంలో వివిధ అనుమతులు తదితర అంశాలపై చర్చిద్దాం అని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తమకు గతంలో లేఖ రాసిందన్నారు..ఏపీలో సినిమా రంగ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.ఏపీలో పూర్తిగా నిర్మాణం జరుపుకునే చిత్రాలకు సహకారం అందిస్తామన్నారు.



కందుల దుర్గేష్

## మరోమారు ప్రభుత్వానికి లేఖ రాయాలని అప్సా నిర్ణయం

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** సచివాలయ ఉద్యోగుల సంఘం గుర్తింపు రద్దు వ్యవహారంపై మరోమారు ప్రభుత్వానికి లేఖ రాయాలని అప్సా నిర్ణయించింది. అప్సా జనరల్ బాడీ సమావేశం తర్వాత రద్దు నిర్ణయాన్ని పునఃపరిశీలించాల్సిందిగా కోరాలని నిర్ణయించారు. సచివాలయ ఉద్యోగుల సంఘం గుర్తింపు రద్దుపై ఇటీవల సాధారణ పరిపాలన శాఖ షోకాజ్ నోటీసు జారీ చేసింది. సీఎస్ నుంచి సీఎం వద్దకు చేరిన సచివాలయ ఉద్యోగుల సంఘం గుర్తింపు రద్దు ఫైల్, అప్సా రద్దు అంశంపై రెండు మూడు రోజుల్లో ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సచివాలయ ఉద్యోగుల సంఘం గుర్తింపు రద్దు.

## రాష్ట్ర వ్యాప్తంగా పలువురు పిపిల నియామకాలు రద్దు

### ఆదేశాలు జారీ చేసిన డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 30,ప్రభాతవార్త** రాష్ట్ర వ్యాప్తంగా కేసుల విచారణ నిమిత్తం నియామకమైన పలువురు ఎపిపిల నియామకాలను రద్దు చేస్తూ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ ఆదేశాలు జారీ చేసింది.నార్కొటిక్ డ్రగ్స్ కేసుల విచారణకు గాను ప్రభుత్వం తరపున స్పెషల్ పిపిగా నియమితులైన లక్ష్మీనారాయణ రెడ్డి(అనంతపురం),చేపూరి శ్రీకాంత్(శ్రీకాకుళం), వన్‌జ్రాన గోవిందరావు(విశాఖ),ఎస్.వెంకట కనకరాజు (రాజమండ్రి),నిమ్మల రాము(ఏలూరు) ఎం.రాధాకృష్ణ(మచిలీపట్నం)ఎరికపల్లి దేవదానం క్రిస్టఫర్(విజయవాడ), తన్నేరు సాంబశివ రావు(గుంటూరు), ఎన్. శ్రీనివాసరావు (ఒంగోలు), దాట్ల రమణ(నెల్లూరు), టి.మహేశ్వర రెడ్డి(కర్నూలు), టి. మల్లిఖార్జున(వైఎస్ఆర్ కడప)ల నియామకాలను రద్దు చేస్తూ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఉత్తర్వులు జారీ చేసింది. అంతే కాక డిపాజిటర్స్ చట్టం క్రింద నమోదైన కేసుల విచారణకు గాను ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లుగా నియమితులైన బి.శ్రీనివాస రావు (ఒంగోలు) నియామకాన్ని కూడ రద్దు చేసింది.

## ప్రజా సమస్యలపై డిఆర్ఎంను కలిసిన సిపిఐ నేతలు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** రైలు ప్రయాణికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ప్రతినిధి బృందం డిఆర్ఎం విజయ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దీర్ఘకాలంగా రైల్వేకు సంబంధించిన అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని వాటిని పరిశీలించి పరిష్కరించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరగుడి జగదీష్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం సోమవారం డిఆర్ఎం విజయ్‌కుమార్‌ను కలిసి చర్చించింది. ధర్మవరం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 17216 ధర్మవరంలో సాయంత్రం 5:30 గంటలకు బయల్దేరి మచిలీపట్నంకు మరుసటి రోజు ఉదయం 9:15 గంటలకు చేరుతుంది. గుంటూరు నుంచి విజయవాడ 32 కి.మీ మాత్రమే ఉండగా ఈ రైలు గుంటూరుకు ఉదయం 4:15 గంటల వచ్చి, విజయవాడకు 6:20 గంటలకు చేరుతుందని, ఈ మధ్య ప్రయాణం 2 గంటలు తీసుకుంటుందని వివరించారు. కొండాపురంకు రాత్రి 7:44 గంటలకు వచ్చి 8:55 గంటలకు ఎర్రగుంట్లకు చేరుతుంది. ఈ మధ్య 41 కిలోమీటర్లు ఉండగా ఒక గంటా 10 నిమిషాలు సమయాన్ని తసీఉకుంటుందని తద్వారా 17216 రైలును వృథా సమయాన్ని తగ్గించ వలసిందిగా కోరుతున్నామన్నారు. అలాగే రైలు నెంబర్ 17216 నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్, ప్రస్తుతం ధర్మవరం నుంచి తిరుపతి మీదుగా నర్సాపూర్‌కు ఉన్నది. ఈ రైలు ధర్మవరం నుంచి తిరుపతి వరకు ఖాళీగా వెళ్తున్నందున 17248 నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్ రైలును అనంతపురం నుంచి బయల్దేరే విధంగా చేయడం వల్ల అనంతపురం నుంచి తిరుపతి వరకు ఈ రైలు పూర్తిగా ప్రయాణికులతో నిండిపోతుంది. అనంపతురం, గుంతకల్లు, దర్మవరం రైల్వేస్టేషన్‌లలో వృద్ధులు, పసిపిల్లల తల్లులు ప్రయాణించేందుకు వీలుగా స్టేషన్‌లో బ్యాటరీ వెహికల్స్‌ను ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. అనంతపురం రైల్వే స్టేషన్‌లో ఒక లిఫ్టు మాత్రం 4 నెంబరు ప్లాట్ ఫాంలో ఉన్నది. ఇక తక్కిన ప్లాట్ తక్కిన ప్లాట్ ఫారంలో లిఫ్టులు ఎస్కలేటర్లు లేనందు వల్ల ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున తక్షణమే అన్ని ప్లాట్ ఫారాలలో లిఫ్టులు, ఎస్కలేటర్లు ఏర్పాటు చేయాలని కోరారు. డిఆర్ఎంను కలిసిన వారిలో సిపిఐ ప్రతినధులు గోవిందు, గోపినాథ్, ఎస్ఎండి గౌస్, రామాంజినేయులు, రాహుల్‌రాము, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకంపై వచ్చిన రూ.50 లక్షల ఆదాయం పేద విద్యార్థులకు: మాజీ మంత్రి గల్లా అరుణకుమారి

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** చిన్నతనంలోనే తల్లి మరనించగా తండ్రి పెంపకంలో సమాజాన్ని చదివారు ఆమె. మాజీ మంత్రిగా, అమరరాజ సంస్థల సహ వ్యవ స్థాపకురాలిగా పేరుప్రఖ్యాతులున్నా ఆమె నిత్య సమాజ సేవకురాలు, రాజగోపాల నాయుడు కుమార్తెగా, రామచంద్ర నాయుడు భార్యగా జయదేవ్ రమాదేవిల తల్లిగా మాత్రమే కాక ఓ రచయితగా అవతారమెత్తి తన జీవితాన్ని తానే రాసుకున్నారు. ఆమే చిత్తూరు జిల్లాకు చెందిన గల్లా అరుణకుమారి, ఇటీవల ఆవిష్కరించిన ఆమె స్వీయచరిత్ర పుస్తకం మొదటి ప్రతులు 5000లకు పైగా అమ్ముడయ్యాయి. వచ్చిన నగదును పేద విద్యార్థుల చదువులకు ఉపయోగపడేలా ట్రస్ట్‌కు విరాళంగా అందించనున్నారు. ఈ సందర్భంగా ఆమె ఈనాడుతో మాట్లాడారు. నిజానికి ఈ పుస్తకాన్ని ఉచితంగానే ఇవ్వాలన్న ఆలోచన ఉండేది. కానీ నా స్వీయచరిత్ర రాయడంలో సహకరించిన రచయితల నామిని సుబ్రహ్మణ్యం నాయుడు, సాకం నాగరాజాలు ఉచితంగా ఇవ్వడం వల్ల ఎదురయ్యే పరిస్థితులను వివరించారు. వెయ్యి పేజీలు ఉన్న ఈ పుస్తక ప్రతులను అమ్మిన సొమ్మును సేవా కార్యక్రమాలకు వాడాలని అప్పటికప్పుడే, అనుకున్నా. పుస్తకం వెల రూ.1000గా నిర్ణయించింది. ఆ సందర్భంలోనే తొలి ముద్రణలో 5000 పైగా పుస్తకాలు అమ్ముడుపోయాయి. వచ్చిన డబ్బు రూ.50 లక్షలనే అక్టోబరు 2న శ్రీకృష్ణదేవరాయ ఎడ్యు కేషనల్ ట్రస్ట్‌కు విరాళంగా ఇస్తున్నా. నేను చదువుకునే రోజుల్లో మా ఊళ్లో బాగా చదివే ఓ విద్యార్థి ఉండేవారు.

## దసరా ఉత్సవాలపై మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో సన్నాహాలు

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** దసరా ఉత్సవాల ఏర్పాట్లపై మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్ రావు, సుజనా చౌదరి, కామినేని శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ సమీక్ష, దసరా ఉత్సవాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని నిర్ణయం. గర్భగుడి అలంకరణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్న మంత్రి కొల్లు రవీంద్ర. వీఐపీ ప్రోటోకాల్ కంటే సామాన్య భక్తులకు అదిక ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయం. క్యూ లైన్లలో మంచినీరు, మజ్జిగ అందుబాటులో ఉంచాలని నిర్ణయం . భక్తుల విషయంలో పోలీసులు దురుసుగా ప్రవర్తించకుండా చూసుకోవాలని అదే సమయంలో క్రమశిక్షణతో దర్శనం చేసుకునేలా చూడాలని పోలీస్ సిబ్బందికి సూచన. సర్వదర్శనం క్యూ లైన్లలో వచ్చే భక్తులు ఎక్కడా నిలిచిపోకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

## పివి సునీల్‌కుమార్ సాక్షులను బెదరిస్తున్నారు: రఘురామ

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** కస్టడీలో తనను చిత్రహింసలకు గురిచేసిన కేసులో నిందితుడైన సీఐడీ విభాగం మాజీ అధిపతి పీవీ సునీల్‌కుమార్ సాక్షులను బెదిరిస్తున్నారని ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఆరోపించారు. ఆయన్ను వెంటనే పోలీసుకస్టడీకి తీసుకోవాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆదివారం లేఖ రాశారు. వైకాపా పాలనలో నాపై జరిగిన కస్టోడియల్ టార్చర్ కేసు, దానిలో గుర్తించిన అంశాలపై ఈ నెల 27న ఈనాడులో కథనం ప్రచురితమైంది. ఆ మర్నాటి నుంచి పీవీ సునీల్‌కుమార్ కేసులో కీలక సాక్షులుగా ఉన్న పోలీసులు, వైద్యులను బెదిరిస్తున్నారు. ఆయన్ను వెంటనే అదుపులోకి తీసుకోవాలి అని లేఖలో కోరారు. నా ఫిర్యాదు ఆధారంగా పీవీ సునీల్‌కుమార్ పీఎస్ఆర్ ఆంజనేయులు,నాటి సీఎం జగన్ విజయ్‌పాల్ డాక్టర్ ప్రభావతి, మరికొందరిపై పట్టాభిపురం పోలీసుస్టేషన్‌లో జులై 11న హత్యాయత్నం కేసు నమోదైంది. ఈ కేసులో దర్యాప్తు బృందం ఇప్పటికే ఆధారాలు సేకరించింది. నా నుంచి, పలువురు సాక్షులు నుంచి వాంగ్మూలాలు సేకరించారు. ఈ కేసులో నాలుగో నిందితుడైన విజయ్‌పాల్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఇప్పుడు సునీల్‌కుమార్ సాక్షుల్ని బెదిరిస్తున్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

**SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.**

టు,

**1) ఋణగ్రహీత చిరునామా:** మెస్సర్స్ సాయి బాలాజీ సర్జికల్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : **శ్రీమతి యల్లపు మీనా,** భర్త: భానుచంద్ర రావు, డి.నెం.24బి-1-7/9, స్పైసి డిలైట్ పైకి, పత్తేబాద మెయిన్ రోడ్డు, వినాయక గుడి దగ్గర, ఏలూరు టౌన్, పోలవరం సిటీ, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534002. **శ్రీమతి యల్లపు రమణి,** భర్త : లేటు యల్లపు సత్యనారాయణ (శ్రీ యల్లపు సత్యనారాయణ గారి చట్టరీత్యా వారసురాలు), డి.నెం.24బి-1-7/9, స్పైసి డిలైట్ పైకి, పత్తేబాద మెయిన్ రోడ్డు, వినాయక గుడి దగ్గర, ఏలూరు టౌన్, పోలవరం సిటీ, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534002. **శ్రీ యల్లపు భాను చంద్ర,** తండ్రి : లేటు యల్లపు సత్యనారాయణ (శ్రీ యల్లపు సత్యనారాయణ గారి చట్టరీత్యా వారసుడు), డి.నెం.24బి-1-7/9, స్పైసి డిలైట్ పైకి, పత్తేబాద మెయిన్ రోడ్డు, వినాయక గుడి దగ్గర, ఏలూరు టౌన్, పోలవరం సిటీ, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534002. **శ్రీమతి శంకరన్ దేవి ప్రవల్లిక,** తండ్రి : లేటు యల్లపు సత్యనారాయణ, భర్త : శ్రీ శంకరన్ పద్మరావు, (శ్రీ యల్లపు సత్యనారాయణ గారి చట్టరీత్యా వారసురాలు), డి.నెం.24బి-1-7/9, స్పైసి డిలైట్ పైకి, పత్తేబాద మెయిన్ రోడ్డు, వినాయక గుడి దగ్గర, ఏలూరు టౌన్, పోలవరం సిటీ, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534002.

**సర్ / మేడమ్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది.11-06-2024న** జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.10-06-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.57,92,835.36 పై** (అక్షరాల యాభై ఏడు లక్షల తొంభై రెండు వేల ఎనిమిది వందల ముప్పై ఐదు రూపాయల ముప్పై ఆరు పైసలు మాత్రమే) + **తేది.11.06.2024** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

**2) ఋణగ్రహీత చిరునామా: శ్రీమతి యల్లపు రమణి,** భర్త : లేటు యల్లపు సత్యనారాయణ (శ్రీ యల్లపు సత్యనారాయణ గారి చట్టరీత్యా వారసురాలు), డి.నెం.24బి-1-7/9, స్పైసి డిలైట్ పైకి, పత్తేబాద మెయిన్ రోడ్డు, వినాయక గుడి దగ్గర, ఏలూరు టౌన్, పోలవరం సిటీ, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534002. **శ్రీమతి శంకరన్ దేవి ప్రవల్లిక,** తండ్రి : లేటు యల్లపు సత్యనారాయణ, భర్త : శ్రీ శంకరన్ పద్మరావు, (శ్రీ యల్లపు సత్యనారాయణ గారి చట్టరీత్యా వారసురాలు), డి.నెం.24బి-1-7/9, స్పైసి డిలైట్ పైకి, పత్తేబాద మెయిన్ రోడ్డు, వినాయక గుడి దగ్గర, ఏలూరు టౌన్, పోలవరం సిటీ, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534002. **శ్రీ యల్లపు భాను చంద్ర,** తండ్రి : లేటు యల్లపు సత్యనారాయణ (శ్రీ యల్లపు సత్యనారాయణ గారి చట్టరీత్యా వారసుడు), డి.నెం.24బి-1-7/9, స్పైసి డిలైట్ పైకి, పత్తేబాద మెయిన్ రోడ్డు, వినాయక గుడి దగ్గర, ఏలూరు టౌన్, పోలవరం సిటీ, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534002. **శ్రీమతి యల్లపు మీనా,** భర్త : భానుచంద్ర, డి.నెం.24బి-1-7/9, స్పైసి డిలైట్ పైకి, పత్తేబాద మెయిన్ రోడ్డు, వినాయక గుడి దగ్గర, ఏలూరు టౌన్, పోలవరం సిటీ, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534002.

**సర్ / మేడమ్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది.11-06-2024న** జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.10-06-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.48,03,616.84 పై** (అక్షరాల నలభై ఎనిమిది లక్షల మూడు వేల ఆరు వందల పదహారు రూపాయల ఎనభై నాలుగు పైసలు మాత్రమే) + **తేది.11.06.2024** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

**3) ఋణగ్రహీత చిరునామా: మెస్సర్స్ శ్రీ బాలాజీ సర్జికల్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ యల్లపు భాను చంద్ర,** డి.నెం.24బి-1-7/9, స్పైసి డిలైట్ పైకి, పత్తేబాద మెయిన్ రోడ్డు, వినాయక గుడి దగ్గర, ఏలూరు టౌన్, పోలవరం సిటీ, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534002. **శ్రీమతి యల్లపు రమణి,** భర్త : లేటు యల్లపు సత్యనారాయణ (శ్రీ యల్లపు సత్యనారాయణ గారి చట్టరీత్యా వారసురాలు), డి.నెం.24బి-1-7/9, స్పైసి డిలైట్ పైకి, పత్తేబాద మెయిన్ రోడ్డు, వినాయక గుడి దగ్గర, ఏలూరు టౌన్, పోలవరం సిటీ, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534002. **శ్రీమతి యల్లపు మీనా,** భర్త: వై.భానుచంద్ర, డి.నెం.24బి-1-7/9, స్పైసి డిలైట్ పైకి, పత్తేబాద మెయిన్ రోడ్డు, వినాయక గుడి దగ్గర, ఏలూరు టౌన్, పోలవరం సిటీ, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534002. **శ్రీమతి శంకరన్ దేవి ప్రవల్లిక,** తండ్రి : లేటు యల్లపు సత్యనారాయణ, భర్త : శ్రీ శంకరన్ పద్మరావు, (శ్రీ యల్లపు సత్యనారాయణ గారి చట్టరీత్యా వారసురాలు), డి.నెం.24బి-1-7/9, స్పైసి డిలైట్ పైకి, పత్తేబాద మెయిన్ రోడ్డు, వినాయక గుడి దగ్గర, ఏలూరు టౌన్, పోలవరం సిటీ, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534002.

**సర్ / మేడమ్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది.11-06-2024న** జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.10-06-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.57,69,190.87 పై** (అక్షరాల యాభై ఏడు లక్షల అరవై తొమ్మిది వేల నూట తొంభై రూపాయల ఎనభై ఏడు పైసలు మాత్రమే) + **తేది.11.06.2024** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.24.09.2024న** స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.26-09-2024న (ఆంధ్రజ్యోతి : ఏలూరు జిల్లా ఎడిషన్ (తెలుగు)** మరియు **ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : తాడేపల్లిగూడెం ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.11-06-2024న** డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**పైన తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు/చట్టరీత్యా వారసుల యొక్క ఉమ్మడి ఆస్తి వివరములు**

**పార్ట్-1:** మెస్సర్స్ సాయి బాలాజీ సర్జికల్స్ ద్వారా హైపోథికేషన్‌లో ఉన్న చరాస్తి, హైపోథికేషన్‌లో ఉన్న స్టాక్స్ & రావలసిన బకాయిలు.
**పార్ట్-2: రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.1068/2002, తేది.16.02.2002 మరియు రిజిష్టర్డు పార్టీషన్ డీడ్ నెం.1067/2002, తేది.16.02.2002 ప్రకారం శ్రీ యల్లపు సత్యనారాయణ గారిచే తనఖాపెట్టబడిన స్థిరాస్తి:** పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సబ్ రిజిస్ట్రీ, ఏలూరు మండలం, ఏలూరు టౌన్, WP, పత్తేబాద మున్సిపల్ ఏరియా, గంగ చికెన్ సెంటర్ నుండి అశోక్ నగర్ బ్రిడ్జ్ మెయిన్ రోడ్డు దగ్గర, డోర్ నెం.24బి-1-7/4 వద్ద టి.ఎస్.నెం.91 లోని మొత్తం 227 చ॥గ॥లు (77 చ॥గ॥లు + 150 చ॥గ॥లు) విస్తీర్ణం గల స్థలం అందు ఆర్‌సిసి రూఫ్‌డ్ క్రింది అంతస్తు మరియు మొదటి అంతస్తులతో కూడిన నివాస భవనం యావత్తు ఆస్తి శ్రీ యల్లపు సత్యనారాయణ, తండ్రి : వై. రాఘవరావు గారికి చెందినది.
**ఐటమ్-1: (రిజిష్టర్డు దాక్యుమెంట్ నెం.1067/2002, తేది.16.02.2002 ప్రకారం) 77 చ॥గ॥లకు హద్దులు : తూర్పు** : తోట సత్యనారాయణ గారి గోడ, **దక్షిణం** : యల్లపు పైడిరాజు గారి ఇంటి స్థలం, **పడమర** : పత్తేబాద మెయిన్ రోడ్డు, **ఉత్తరం** : యల్లపు సత్యనారాయణ గారి ఆస్తి.
**ఐటమ్-2: (రిజిష్టర్డు దాక్యుమెంట్ నెం.1068/2002, తేది.16.02.2002 ప్రకారం) 150 చ॥గ॥లకు హద్దులు : తూర్పు** : తోట సత్యనారాయణ గారి గోడ, **దక్షిణం** : యల్లపు సత్యనారాయణ గారి ఆస్తి, **పడమర** : పత్తేబాద మెయిన్ రోడ్డు, **ఉత్తరం** : పిల్లా గోవిందరావు గారి ఆస్తి..

తేది: 30-09-2024, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వార్త

కోపంగా ఉన్నప్పుడు నీవు ఏ పని చేయొద్దు. అప్పుడు అన్నీ పొరపాట్లే చేస్తావు.

-బల్తజాన్

# జ్వరాల వలయంలో ప్రజారోగ్యం


జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే ఆశయం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, దేశ ప్రజలందరికి వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. ఇప్పటికే గత ఎనిమిది దశాబ్దాలుగా ఎన్నో లక్షల కోట్లు ప్రజారోగ్యంపై వెచ్చించినా,వెచ్చిస్తున్నా లక్ష్యానికి కనుచూపుమేరలోకి కూడా చేరుకోవడం లేదు. అధికార లెక్కల ప్రకారమే దేశవ్యాప్తంగా దాదాపు నలభై ఏడు కోట్ల మందికిపైగా మందులు అందుబాటులో లేవు. దేశంలో దిగువ మధ్యతరగతి పెట్టే ఖర్చులో దాదాపు డెబ్బైశాతంపైగా మందుల కొనుగోళ్లకే ఖర్చు చేస్తున్నారు. అది యేడాదియేడాదికి పెరిగి కుటుంబాలపై మోయలేని భారం పడుతున్నది. ఈ మందుల్లో కూడా నాసిరకం, నకిలీవి పెరిగి జనారోగ్యాన్ని పతనం అంచుకు తీసుకుపోతున్నాయి. దేశవ్యాప్తంగా దాదాపు ఇరవైఐదువేలకు పైగా రకాల మందులు నమోదై ఉంటే రెట్టింపు స్థాయిలో అనధికారికంగా నకిలీ, నాసిరకం మందులు చెలామణి అవుతున్నాయి. ప్రజారోగ్యాన్ని గుల్ల చేస్తున్న ఈ నకిలీ మందులను ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రమాణికత దెబ్బతినడం వల్ల చోటుచేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. ఈ నాసిరకం మందులు కొత్తగా ఇప్పటికిప్పుడు పుట్టుకురాకపోయినా, ఎప్పటి నుంచో ఉన్నా ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగిపోయాయి. గతంలో ముంబయిలో నాసిరకం మందులతో డజన్ మందికిపైగా మరణించడంతో ఆనాటి ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వ స్థాయి మొదలు దిగువస్థాయి వరకు ఆరోగ్య ఔషధి విభాగాల్లోని లొసుగులను, వైఫల్యాలను అవినీతిని ఎత్తిచూపుతూ లెంటిన్ ఆనాడే తన నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. కానీ ఆ నివేదికలో చేసిన ప్రతిపాదనలను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదనే చెప్పొచ్చు. ఈ నాసిరకం మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలను అటుంచి వైద్యుడి వైఫల్యమా?ఉపయోగించిన మందులు కారణమా? అర్థం కాక మళ్లీమళ్లీ పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగులపై ప్రయోగాలు చేస్తున్నారు. దానివల్ల ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా కూడా కుప్పకూలిపోతున్నారు. ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కోకొల్లలు. అసలు వైద్య,ఆరోగ్య విషయంలో నిర్దిష్టమైన ప్రణాళిక, ముందుచూపు లేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. గత నెల రోజులుగా తెలుగు రాష్ట్రాలతోసహా దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న విషజ్వరాలు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలను అతలాకుతలం చేస్తున్నాయి. హైదరాబాద్‌తోసహా ఎన్నో నగరాలు జ్వరాల బారినపడిన రోగులతో కిటకిటలాడిపోతున్నాయి. కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు రోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేసుకుంటున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా ఇటీవల డెంగ్యూవ్యాధి ప్రబలిపోతున్నది. భారతదేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా కూడా ఈ వ్యాధి మానవాళిపై పంజా విసురుతున్నది. యేటా దాదాపు నలభై కోట్ల మంది ఈ వ్యాధిబారిన పడుతున్నారని, అందులో నలభైవేల మందికిపైగా అసువులు బాస్తున్నట్లు అంచనా. ఆసియా ఖండంలోనే ఇది అధికంగా విస్తరిస్తున్నది. భారత్‌లో అధికార లెక్కలప్రకారమే ఈ యేడాది దాదాపు రెండులక్షలకుపైగా కేసులు నమోదైనట్లు సమాచారం. రాష్ట్రాలవారీగా చూస్తే కేరళలో అధికకేసులు నమోదుకాగా ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కూడా భారీసంఖ్యలోనే ఈ వ్యాధిబారిన పడుతున్నారు. ముందుగా గుర్తించిన వారు సకాలంలో చికిత్స చేయించుకోగలిగితే బయటపడగలుగుతున్నారు. వ్యాధిముదిరిన తర్వాత ప్లేట్‌లెట్స్ పడిపోయి బలహీనత ఆవరించి ప్రాణాలు పోతున్న సంఘటనలు కూడా తరుచుగా జరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఈ వ్యాధి విస్తరిస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి ఆందోళనకరంగాఉంది. సకాలంలో వ్యాధిని గుర్తించలేకపోతున్నారు. తెలుసుకునే సరికి ప్రాణాలకు ముప్పువస్తున్నది. వైద్యం విషయంలో కూడా స్పష్టత లేదనిచెప్పొచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా డెంగ్యూ వ్యాధికి ఇప్పటివరకు కచ్చితమైన టీకా, ఔషధం లేకవడంతో విస్తరణను అడ్డుకోలేకపోతున్నారు. ఇక ఈ వ్యాధితో పాటు స్వైన్‌ఫ్లూ, చికెన్‌గున్యా లాంటి వ్యాధులు ప్రబలిపోతున్నాయి. అందుకు తగినట్లుగా ఆస్పత్రులు కానీ, సిబ్బంది కానీ లేరనేది నిర్వివాదాంశం. దారిద్ర్యరేఖ దిగువనున్న బడుగువర్గాల కుటుంబాలకు కనీసవైద్యం అందుబాటులో లేదు. దీంతో గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతూ మందులు ఇచ్చేవారు రోజురోజుకు పెరిగిపోతున్నారు. కనీసం మందుల పేర్లు రాయలేనివారు కూడా డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. అలాంటివారు చిన్నచిన్న ఆపరేషన్లకు కూడా వెనుకాడడం లేదు. అర్హతలేని వైద్యులు చేసే ఇలాంటి చికిత్సల్లో కొన్ని సందర్భాల్లో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఈ పరిస్థితులు అంతకంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించే అంశం. ప్రపంచ ఆరోగ్య సంస్థ విడుదల చేసిన నివేదిక ప్రకారం అల్లోపతి వైద్యం చేసేవారిలో యాభై ఏడు శాతానికిపైగా ఎటువంటి విద్యార్హతలులేవనే విషయం వెలుగు చూసింది. అలా వైద్యులుగా చెలామణి అవుతున్నవారిలో పంతొమ్మిది శాతం మందికి మాత్రమే అర్హత ఉన్నట్లు బయటపడింది. అల్లోపతితోపాటు హోమియోపతి, ఆయుర్వేదం, యునాని, సిద్ధ, యోగ విధానాల్లో వైద్యులతో కలిపి భారత్‌లో లక్ష జనాభాకు కేవలం ఎనభైమంది మాత్రమే ఉన్నారు. వారిలో సంబంధిత పట్టా కలిగిన వారు ముప్పైఆరు మంది మాత్రమే. ప్రమాణాల ప్రకారం వైద్యుల రోగుల నిష్పత్తి ప్రతి వెయ్యి మందికి ఒకరు ఉండాలి. రాబోయే రోజుల్లో ప్రజారోగ్యం అత్యంత క్లిష్ట పరిస్థితులు ఎదుర్కోబోతున్నట్లు వైద్య నిపుణులే అభిప్రాయపడుతున్నారు. పాలకులు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు సమాయత్తం కావాలి.

కోరకుండానే పరులను కష్టాల్లో ఆదుకోవడం ఉత్తముల స్వభావం.



సిసి కొబ్డెన్

చెడును విస్మరించి మంచిని సంస్కరించి సంరక్షించుకోవడం యోగ్యత లక్షణం.



వివేకానంద

# ప్రజావాక్కు



### క్లీన్ సిటీగా నగరం

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి అనే భావనతో ఇటీవల తెలంగాణాప్రభుత్వం గోడలమీద రాతలను వాల్ పోస్టర్స్‌ను నిషేధించింది. దీన్ని ఉల్లంఘిస్తే ఫైన్ వేస్తామని తెలిపింది. ఇది ముమ్మాటికీ హర్షణీయం. అలాగే బ్యానర్ ఫ్లెక్సీలపై కూడా చర్యలుతీసుకోవాలి. గత ప్రభుత్వం బ్యానర్ ఫ్లెక్సీలపై నిషేధం విధించింది. కానీ నగరంలో విచ్చలవిడిగా బ్యానర్లు ఫ్లెక్సీలు వెలుస్తున్నాయి. పండుగల నేపథ్యంలో ఈ బ్యానర్లు ఫ్లెక్సీలు వెలుస్తాయి. వీటివల్ల కాలుష్యం పెరుగుతుంది. నగరంలో బహిరంగ మూత్రవిసర్జనను గుట్కా పాన్ సిగరెట్ల నిషేధాలపై కూడా గట్టి చర్యలు తీసుకోవాలి. అవసరమైతే జరిమానాలు విధించాలి. ఇందుకు ప్రజలు సహకరించాలి. రోడ్లపై చెత్తను వేయకూడదు. వీలైతే మొక్కలను నాటాలి.

-శ్రేష్టి శేషగిరి, సికింద్రాబాద్

### సాంకేతిక లోపాలు సరిచేయాలి

ఉపాధ్యాయ సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారో లేదో తెలుసుకోవడానికి రెండేళ్లక్రితం ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ఫేషియల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. వాస్తవానికి బయోమెట్రిక్ విధానంతో పోల్చుకుంటే ఈ విధానమే సౌకర్యంగా ఉంది. అయితే దీనిలో తరుచుగా సాంకేతిక లోపాలు తలెత్తుతున్నాయి. రెండు,మూడు రోజులకొకసారి ఈయాప్‌ను అప్డేట్ చేయాల్సి వస్తోంది. అప్డేట్ చేసినప్పుడల్లా ఏదో ఒక కొత్త అంశాన్ని దీనిలో ప్రవేశపెడుతున్నారు. అప్డేట్ అయిన సమయంలో కొన్ని ఫోన్లలో హాజరు పడటంలేదు. అదే విధంగా ఉదయం సెలవు పెట్టి, మధ్యాహ్నం బడికి వచ్చే వారి వివరాలు కూడా హాజరు కాని జాబితాలో చూపిస్తున్నారు.

-యం.రాంప్రదీప్, తిరువూరు

### సౌకర్యాలు కల్పించాలి

పొట్టకూటికోసం వలసకార్మికులు పడే కష్టాలు వర్ణనాతీతం. రెక్కాడితేకానీ డొక్కాడని ఈ భవన కార్మికులకు ఉపాధి కరువయిందంటేఅతిశయోక్తికాదు. ఏపూటకాపూట శ్రమించి, ఉదరం నింపుకునే వీళ్లకు సౌకర్యాలు చాలా దూరం. అంతేకాకుండా చేసే పనుల్లో దమ్ము, ధూళి కారణంగా శ్వాసకోశ సమస్యలతో అనారోగ్యపాలవుతుంటారు. ఎక్కువ పనిదినాలు, సొంతిళ్లతోపాటు రేషన్ హెల్త్, లేబర్ కార్డులు, షూ, చేతిగ్లౌస్‌లు, మాస్కులు అందించి ఆదుకొని వీరి జీవితాల్లో వెలుగు నింపాలి.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

### దేవాలయాల్లో రాజకీయాలు వద్దు

తిరుమల లడ్డు అంశంపై సవాళ్లు, ప్రతిసవాళ్లు, ప్రమాణాలు కాదు కావలసింది ప్రజలకు నిజం తెలియాలి. అంతేకాని పవిత్రమైన దేవాలయాల్లో వికృత చేష్టలు చేయడం వల్ల అన్యాయం న్యాయమైపోదు. మనపై వచ్చిన నిందలను న్యాయబద్ధంగా,నిజాయితీనినిరూపించుకోవాలి.ఎదురుదాడికి దిగుతూ ఎవరికి ఇష్టమొచ్చినట్లు వారుమాట్లాడటం సమస్యను పక్కదోవ పట్టించడమే అవుతుంది. మానవ తప్పిదాల కోసం పుణ్యక్షేత్రాలను వేదికగా చేసుకొని రాజకీయం చేయడం తగదు. మనలో తప్పు లేనప్పుడు రాజకీయం చేయడం ఎందుకు? వాటిని న్యాయస్థానాలు చూసుకుంటాయి. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి తప్పు చేసినవారిని వదిలిపెట్టడని మనకు చాలాసార్లు రుజువైందని గుర్తుంచుకోవాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### ఉపాధ్యాయ పోస్టులను పెంచాలి

ఉభయ రాష్ట్రాల్లో విశ్వవిద్యాలయాలతోపాటు ప్రైవేటు పిజి కళాశాలల్లో నాన్ ఇంజినీరింగ్ పిజి నిరుద్యోగుల సంఖ్య పెరుగుతూనే ఉంది. వీరిలో బిఇడి అర్హతతో ఉపాధ్యాయులుగా ఉద్యోగంరాని వారికి లెక్చరర్ ఉపాధి ఒక్కటే అవకాశం. సదరు ప్రభుత్వ కళాశాలల్లో జూనియర్, సీనియర్ అధ్యాపకుల నియామకాల్లో పోస్టుల సంఖ్య పెంచితే, వారి అర్హత పరీక్ష ద్వారా కొంత ఉపాధి దొరుకుతుంది. స్కాలర్‌గా అవకాశం తక్కువగా ఉంది. ప్రైవేట్ కళాశాలల్లో చాలా తక్కువ వేతనానికి వీరు పనిచేయడం తప్పడం లేదు.

-బొల్లోజు మేఘనాథమ్, విశాఖపట్నం

### ఏమో గుర్రం ఎగరావచ్చు!

హైడ్రా హైదరాబాద్‌లో సంచలనం సృష్టించినా పేదోడికి అన్యాయం జరుగుతుందని పెద్దఎత్తున ఉద్యమాల తుఫాన్ వచ్చేలా ఉంది. ఇదే అదను చూసుకొని ప్రతిపక్షాలు పేదోళ్లతో ఆలయి బలయి చేసుకొని సందర్భాన్ని వజ్రాయుధంగా మలచుకొని కాంగ్రెస్‌ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరిచేసే అవకాశాలులేకపోలేదు. బఫర్ జోన్‌లో ఎఫ్‌టిఎల్ బడా బాబులకు అనుమతి ఇచ్చిన ఉన్నతాధికారులపై ఉక్కుపాదం మోపి కఠినచర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ భూములు కబ్జాలు చేసి అమ్మిన వారి నుండి భవనాలు కట్టిన వారినుండి ముక్కుపిండి వసూలు చేసి నిరాశ్రయులైనవారికినష్టపరిహారం ఇప్పించాలి. నిలువడానికి నీడకల్పించాలి. ఆక్రమించుకున్నపెద్దదొరల భవనాలుముందు కూల్చాలి.

-పూసాల సత్యనారాయణ, హైదరాబాద్

# మేలైన తెలంగాణకు 'గ్యారంటీ'ల దారి!

**ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పదవిలోకి వచ్చినప్పుడు మంచి వాతావరణాన్ని, తన ప్రవర్తనతోబాటు చొచ్చుకొనిపోయే గుణంతో ఏర్పరుచుకున్నారు! ఇంటాబయటా రాజకీయ శత్రువులేగాదు,మిత్రుల ముసుగులో వున్న శత్రువులు గూడా అదను చూసి దెబ్బతీసే ప్రయత్నం చేస్తారు.! కాంగ్రెసులో ఆ సంస్కృతి ఈ నాటిదికాదు. మహామహులే తలవంచుకోక తప్పలేదు. అందుకనే పోరాటంతోబాటు రాజకీయం తెలిసిన నాయకుడిగా రేవంత్‌రెడ్డి ప్రతి విషయంలోనూ ముందుచూపుతో ఆచితూచి అడుగేయాలి! అవసరమనుకున్న చోట గూడా మాట మీరగూడదు. ఓపికగా వుండటం నాయకుడికి చిరాకు కలిగిస్తుందేమో కాని, ఎదిరించే వారికి యిబ్బందిగా మారుతుంది. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ఈ విధంగా వుండగలరు అని ఎవరూ ఊహించలేదు! మూణ్ణాల ముచ్చటకాదు. కొన్నేళ్ల ముచ్చటయిన నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు ఆశిస్తున్నారు.**



రావులపాటి సీతారాంరావు

ఈ సంవత్సరం డిసెంబర్ నెల వచ్చేసరికి తెలంగాణలో కాంగ్రెసు ప్రభుత్వం - రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఏర్పడి ఏడాది కాలం నిండుతుంది. ఈ సంవత్సరంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం జయాపజయాలు సమీక్షించుకోవాల్సిన అవసరం ప్రజలకూ, పార్టీలకూ ముఖ్యంగా ప్రభుత్వంలోని వారికి, ప్రతిపక్షాలకు ఏర్పడటంలో విస్మయం చెందాల్సిన అవసరం లేదు! కాంగ్రెసు పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో నెగ్గి, భారతీయ రాష్ట్రసమితి (బిఆర్ఎస్)ని తొలగించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది! తొమ్మిది సంవత్సరాలకు మించిన పదవీకాలం బిఆర్ఎస్ పార్టీకి ముగిసినట్లయింది. తెలంగాణ ఏర్పాటు తమ పార్టీ వలనే జరిగిందని కెసిఆర్ చెప్పుకోవటంలో ఎవరూ తప్పుబట్టలేని రోజులవి! నిర్విరామకృషితో ఎత్తుకుపైయెత్తులు వేస్తూ ఎవరూ ఊహించని రీతిలో కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సమితి జెండాని ఏ పార్టీ అందుకోలేని రీతిలో పైపైన ఎగరేయటం వల్లనే తెలంగాణ రాష్ట్ర పుట్టుక ఏర్పడిందని సామాన్యుడు గూడా నమ్మాడు! తిరుగులేని నాయకుడిగా తెలంగాణ జాతిపితగా కెసిఆర్‌ను కీర్తించే రోజులొచ్చినవని చాలామంది అనుకున్నారు గూడా! కాని రాజకీయాలూ,రోజులూ అనుకున్న రీతిలో నడవకపోవటం, సర్వసాధారణంగా ఏర్పడే అనుభవాలు రాజకీయ నాయకులు గుర్తించకపోవటంవల్లనే వారు ఊహించని విధంగా మార్పులు సంభవిస్తాయి! అలాంటిమార్పే రేవంత్‌రెడ్డి ప్రభుత్వ ఏర్పాటు. కనుమరుగైన మాట తెలంగాణా ఇచ్చింది సోనియా గాంధీ అన్నది తెరముందుకు కాంగ్రెసు పార్టీ దిగ్విజయంగా తీసుకొని వచ్చి, ఎన్నికలలో తమ జెండాను విజయవంతంగా రెపరెపలాడించటంతో కాంగ్రెసు మరొక్కసారి ప్రభుత్వంలోకి దూసుకొనిరావటం చాలామంది ఊహించని విషయమే! అసెంబ్లీ ఎన్నికలప్పుడు కాంగ్రెసు పార్టీ గ్యారంటీ అన్నపదాన్ని అద్భుతంగా వినియోగించుకొని తాముయిచ్చే ఎలక్షన్ వాగ్దానాలను'గ్యారంటీ'ల రూపంలో కూర్చి ప్రజలలోకి వదలటంతో ఆ బాణం పనిచేసి విజయాన్ని కాంగ్రెసుకు వరంగా మార్చింది. బిఆర్ఎస్ పార్టీ సామాన్యజనానికి క్రమేపీ పాలనలో అందుబాటులో లేకపోవటం శాపంగామారింది. అభివృద్ధి పథకాలుకొన్ని మొదటి అయిదు సంవత్సరాల పాలనలో కనపడటంతో, మరోమారు ప్రజలు బిఆర్ఎస్‌కు పట్టం కట్టారు. కాని వారి ఆశలు అడియాసలవుతున్నాయన్న భావన క్రమేపీ పెరగటంతో అధికారం ఆ పార్టీ నుంచి దూరమయింది. ప్రజాపాలన అందిస్తామన్న కాంగ్రెసు వాగ్దానాన్ని తెలంగాణ ప్రజలు నమ్మారు. ప్రగతిభవన్ పేరు జ్యోతీరావుపూలే ప్రజాభవన్‌గా మార్చటం, అంతకుమునుపు అందని సౌధంగా భావించిన ఆ భవనం ప్రజలకు తమ కష్టాలు ప్రభుత్వపరంగా చెప్పుకోనేందుకు అందుబాటులోకి రావటం, రేవంత్‌ప్రభుత్వం ఏర్పడిన మొదటి కొన్ని రోజులలోనే సంభవించటంతో ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసం ఇనుమడించింది. ఎన్నికలవాగ్దానాలు ఫలిస్తాయి అని,ప్రజల ఇక్కట్లు, కోరికలు ఈప్రభుత్వం తీరుస్తుందన్న నమ్మకం ఈమార్పుతో ప్రజలకు బలంగా ఏర్పడింది. అందుకనే ఈ ప్రభుత్వాన్ని అందరూ తెగ పొగిడారు. మొదట్లో కల్పించిన విశ్వాసం అలాంటిది! హైద్రాబాద్‌లో ఆగస్టు 9నాడు (ఈ సంవత్సరం) సిటిజన్స్ గ్రూప్స్ జరిపిన సమావేశంలో తెలంగాణ ప్రజలఫిర్యాదులను ఏ విధంగా ప్రభుత్వం పరిష్కరిస్తున్నది, ఎలాంటి లోపాలున్నాయి అన్న విషయాలను చర్చించినట్లు మీడియాలో కథనాలు,వ్యాసాలు వచ్చాయి!ప్రజాపాలన వేదిక అనుకున్న విజయాన్ని సాధించ




లేకపోవటం గురించి తెలంగాణ ముఖ్యమంత్రిని తర్వాత కలిసి ఆయన దృష్టికి తీసుకొనిరావటంతో ఈ విషయంలో చూపించిన శ్రద్ధ, ఏవిధంగా తన ఆఫీసులోని ప్రత్యేక టీమ్ విషయంలో పద్ధతిప్రకారం ఫిర్యాదులను మానిటర్‌చేయటంతో పాటు 'టైమ్‌బౌండ్' యాక్షన్ ప్లాన్‌రిపోర్టులతోముందుకు సాగుతుందని, సమస్యల పరిష్కారానికి తోడ్పడగలదని ఆయన చెప్పటంతో సంతృప్తి చెందినట్లు వార్తలు వచ్చాయి! వార్తా ప్రసారాలు బాగా అభివృద్ధిచెందిన ఈ ఆధునిక యుగంలో ప్రజలకు అన్నివిషయాలు -అంటే కొన్ని నిజాలూ, కొన్ని అసత్యాలూ, కొన్ని కావాలని కల్పించిన వార్తలు త్వరితగతిన తెలుస్తున్నాయి! అందుకనే ప్రజాభిప్రాయాలు మన్నించే ప్రభుత్వాలూ, పాలకులూ, ప్రజలు ఏసమస్యలతో బాధపడుతున్నారు,ఎందుకు ప్రభుత్వాలుపరిష్కరించలేకుండా వున్నాయి అన్నఅంశాలలో సాధ్యమైనంత తొందరగా సమాచారాన్ని అందుబాటులో వున్న అనేకమాధ్యమాల ద్వారా ప్రజలకు అందించినప్పుడు నిజానిజాలు తెలుసుకోగలుగుతారు.సందేహాలను నివృత్తి చేసుకుంటారు.రుణమాఫీలాంటి గ్యారంటీలలో పొందుపర్చి ఎన్నికలలో లబ్ధిపొందిన ప్రభుత్వం, లబ్ధిదారులకు,ఆశిస్తున్న వారికి కచ్చితమైన సమాచారాన్ని జిల్లాలవారీగా అవసరమైతే గ్రామాలవారీగా తెలియపరిస్తే, ప్రభుత్వ సాధకబాధకాలు గూడా అర్థంచేసుకోగలరు! మంచి జరుగుతున్నప్పుడు అనవసర అపోహలను సాధ్యమైనంత దూరంగానే వుంచుతారు. రాజకీయాలను తేలిగ్గా అర్థంచేసుకొనే శక్తిని మనదేశంలో ప్రజాస్వామ్యం సామాన్యలకు గూడా ప్రసాదించింది! ఇంతకుమునుపు తెలుగు రాష్ట్రాలలోనే కాదు ఇతర రాష్ట్రాలలో గూడా పాలకులు ప్రజలను, వారి బాగోగులను, దూరం చేసుకోవటం చేత ఎన్నికలలో మూల్యంచెల్లించారు.తెలంగాణలో హైడ్రా కార్యక్రమాలు గాలి దుమారాన్ని రేపుతున్నాయి. ఇప్పటికే రాజకీయాలు హైడ్రాను చుట్టుముట్టుతున్నాయి. నిజానికి హైడ్రా పేరులోనే (హైద్రాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్,ఎసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) ఆ సంస్థ నిర్వహించే విధులను పొందుపర్చారు.అక్రమ కట్టడాల తొలగింపులు, జలపరీవాహక ప్రాంతాలను ఆక్రమించుకొని బఫర్ జోన్‌లలోగూడా పుట్టగొడుగుల్లా వెలిసిన అక్రమ కట్టడాలు జనాలకు అందాల్సిన జలాల కోసం,పర్యావరణకు సంబంధించిన అడ్డాలను తొలగించటాన్ని ఎవరూ కాదనరు! కానీ ఈ కార్యక్రమాలు చేపట్టి,అలాంటి వాటిని ఆమోదించి, అనుమతులు ఇచ్చిన ప్రభుత్వాధికారులపై చర్యలుతీసుకుంటున్న దాఖలాలు స్పష్టంగా ప్రజలకు తెలియాలి! బీదలు ఏర్పరుచుకున్న చిన్నచిన్న కట్టడాలను తొలిగించే అవసరం ఏర్పడినప్పుడు వారికి ప్రభుత్వం గృహవసతులు కల్పించక తప్పదు. ఏ విధానమైనా లిటిగేషనుతో కోర్టు పరిధిలోకి వచ్చినప్పుడు ఆలస్యం అనివార్యమవుతుంది.చివరకు మధ్యలోనే చర్యలు ఆపేయాల్సిన పరిస్థితులు గూడా ఎదురు కావచ్చు! ప్రణాళికాబద్ధంగా, ముందుచూపుతో ప్రభుత్వాలు చేసే మంచి పనులు,రాజకీయంగా అడ్డగించినా, ప్రజలకు లాభాలు చేకూరినప్పుడు అలాంటి ప్రయత్నాలు కొన్నాళ్లే సాగుతాయి! ప్రజలు ప్రభావితం కాకుండా చూసే బాధ్యత గూడా ప్రభుత్వానిదే! ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డిపదవిలోకి వచ్చినప్పుడు మంచి వాతావరణాన్ని, తన ప్రవర్తనతోబాటు చొచ్చుకొనిపోయే గుణంతో ఏర్పరుచుకున్నారు! ఇంటాబయటా రాజకీయ శత్రువులేగాదు,మిత్రుల ముసుగులో వున్న శత్రువులు గూడా అదనుచూసి దెబ్బతీసే ప్రయత్నంచేస్తారు. కాంగ్రెసులో ఆ సంస్కృతి ఈ నాటిదికాదు. మహామహులే తలవంచుకోక తప్పలేదు.అందుకనే పోరాటంతోబాటు రాజకీయం తెలిసిన నాయకుడిగా రేవంత్‌రెడ్డి ప్రతి విషయంలోనూ ముందుచూపుతో ఆచితూచి అడుగేయాలి! అవసరమనుకున్న చోట గూడా మాట మీరగూడదు. ఓపికగా వుండటం నాయకుడికి చిరాకు కలిగిస్తుందేమో కాని, ఎదిరించే వారికి యిబ్బందిగా మారుతుంది. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ఈ విధంగా వుండగలరని ఎవరూ ఊహించలేదు! మూణ్ణాల ముచ్చటకాదు. కొన్నేళ్ల ముచ్చటయిన నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు ఆశిస్తున్నారు.అది సాధ్యపడే లక్ష్యంగా ముఖ్యమంత్రి నిరూపించుకోగలిగితే తెలంగాణకు ఉజ్వలభవిష్యత్తు ఇచ్చిన నాయకుడిగా ప్రజల జ్ఞాపకాల్లో వుండిపోతారు! ●

# వృద్ధులను జాతి సంపదగా గుర్తించాలి

రామ కిష్టయ్య సంగన భట్ల

బాల్య, కౌమార్య, యవ్వన, వృద్ధాప్యాలు జీవితంలో ఏ ప్రాణికయినా తప్పనిసరిగా సంభవించే జీవనరేఖలు.'ఎండుటాకును చూసి పచ్చటాకు నవ్వింది' అని తెలుగులో ఒక సామెత ఉంది. పండిపోయి చెట్టునుంచి రాలే ఎండుటాకును చూసి చెట్టు రెమ్మలకు వేలాడేపచ్చటాకు నవ్విందట. అది గమనించిన ఎండుటాకు పిచ్చిమొహమా రేపు నీకు కూడా నా గతే కదా! అని పకపకమంటూ ఆ ఎండుటాకు రాలిపోయిందట. మనిషి జీవిత చక్రంలో వచ్చే మార్పులు బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం. అయితే మనిషిగా పుట్టిన ప్రతి వ్యక్తీ తుదిశ్వాస ఉన్నంతవరకు, ప్రతి దశలోనూఎంతో ఆనందంగా జీవించాలని కోరుకుంటాడు. వృద్ధాప్యం లేదా ముసలితనం మానవ జన్మలో చివరిదశ. దీనిని నిర్వచించడానికి వయోపరిమితి లేనప్పటికి,మనిషి శరీరం రోగనిరోధక శక్తిని క్రమక్రమంగా కోల్పోయి చివరకు మరణించే స్థితికి చేరే దశను వృద్ధాప్యంగా చెప్పవచ్చు. యవ్వన దశలోవారు సమాజానికి అవసరమైన సమస్త ఉత్పత్తి కార్యకలాపాలలో పాల్గొని రేపటితరాల ఉజ్వల భవిష్యత్తుకు తమవంతు కృషి చేసి ఉంటారు. పనులు మాని, లక్ష్యాలు పూర్తిచేసుకుని ఉత్పత్తికి దూరమై విశ్రాంతితీసుకుంటూ జీవన చరమదశను ముగిద్దామని దీర్ఘసెలవులో ఉన్న జాతి నిర్మాతలే వృద్ధులు. అందుకే వారికి ఓ రోజును కేటాయించి సమాజానికి వారు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రపంచవ్యాప్తంగా యేటా అక్టోబరు 1న అంతర్జాతీయ వృద్ధాప్య దినాన్ని జరుపుకుంటున్నారు.1990లో ఐక్యరాజ్య సమితి సాధారణ సభ ప్రతియేటా అక్టోబరు 1ని అంతర్జాతీయ వృద్ధాప్య దినంగా జరుపుకోవాలని నిర్ణయించింది. దీనినే అంతర్జాతీయ వయోవృద్ధుల దినంగా కూడా పిలుస్తున్నారు. ఐక్యరాజ్యసమితి అంచనా ప్రకారం ప్రపంచంలో ప్రతి పది మందిలో ఒకరు ఇప్పుడు 60యేళ్ల వయసును కలిగి ఉన్నారు. 2050నాటికి ప్రపంచంలోని ప్రతి అయిదుమందిలో ఒకరు 60యేళ్ల ఆపైబడి వయసు కలిగి ఉంటారట. 2150వ సంవత్సరానికి ప్రపంచంలో ప్రతి ముగ్గురు వ్యక్తుల్లో ఒకరు ముదుసలిగా ఉంటారట. సీనియర్ సిటిజన్లుగా పేరుపడిన ఈ వయోవృద్ధుల అవసరాలు తీర్చే కృషిలో వ్యక్తులూ, సమాజమూ పునరంకితం అయ్యేందుకుగాను ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలూ అంతర్జాతీయ వృద్ధాప్య దినాన్ని జరుపుతున్నాయి. తన కుమారులను, కుమార్తెలను, మనుమళ్లకు,ముని మనుమలకు సలహాలు ఇచ్చే వయస్సుకూడా ఇదే. దీనికి అనుగుణంగా కేంద్రప్రభుత్వం కూడా వృద్ధుల సంక్షేమానికి కొన్ని జాతీయ ప్రణాళికలను,కొన్ని మార్గదర్శకాలనుప్రకటించింది. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా గత 2007లో వృద్ధుల కోసంపోషణ,సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చింది. అయితే ఈ చట్టాలు పూర్తిగా అమలుకు నోచుకోవడం లేదన్నది తెలిసిన సత్యమే. వృద్ధుల సమస్యల పరిష్కారానికి సమాజంలో ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలి. వేధింపులు, ఆరోగ్య సమస్యల నుంచి వృద్ధులను దూరంగా ఉంచేలా కుటుంబ సభ్యులంతా చొరవ చూపాలి. జీవితంలో వృద్ధాప్యం అనేది చివరి దశకావడంతో వారిలో శారీరక మార్పులను ఆపడం ఎవరితరం కాదు. వృద్ధాప్యం అన్నది శరీరానికే కానీ మనసుకు కాదని ప్రతి వారూ తెలుసుకోవాలి. ప్రస్తుతం అరవయ్యేళ్ల వయసు దాటిన వారు దేశంలో 15 కోట్లమేర ఉంటారని అంచనా.వీరిలో సుమారుకోటిన్నర మందికిపైగా ఒంటరి జీవితం సాగిస్తున్నారు. ఆధునిక వైద్య సదుపాయాలు, ఔషధాలు అందుబాటులోకి రావడంతో ఆయుర్దాయం పెరుగుతోంది. దీంతో వృద్ధుల సంఖ్య అదే స్థాయిలో అధికమవుతోంది. ప్రపంచంలో ఎక్కువ మంది వృద్ధులున్న దేశంగా చైనా మొదటిస్థానంలో ఉంది. ఇక్కడ 60 యేళ్లకుపైబడినవారు 16.7కోట్ల మంది, 80 యేళ్లకు పైబడిన వారు పదిలక్షల మందిఉన్నారు. 80 యేళ్లకుపైబడిన వారి 'సూపర్ సీనియర్ సిటిజన్స్' అంటారు. జపాన్‌లో నూటికి 30శాతంమంది 60యేళ్లు పైబడినవారు ఉన్నారు. 2050 నాటికి 64దేశాలు 30 శాతం వృద్ధులతో నిండిపోతాయట. అంటే వృద్ధుళ జనాభా 120 కోట్లకు చేరుతుంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 80 శాతం వృద్ధులుంటారని ఐక్యరాజ్యసమితి చెబుతోంది. 2050 నాటికి మనదేశంలో వృద్ధుల జనాభా 30కోట్లపైనే ఉండే అవకాశముంది. మన దేశంలో ప్రతి ఐదుగురు వృద్ధుల్లో ఒకరు ఒంటరిగా జీవిస్తున్నారు. ముగ్గురిలో ఒకరు వేధింపులకు గురి అవుతున్నారు. 'హెల్పేజ్ ఇండియా' అధ్యయనం నిగ్గుతేల్చిన విషయమిది. వృద్ధుల సంరక్షణ వారి పిల్లల కనీస బాధ్యత.వృద్ధాప్యంలో ఆరోగ్య సమస్యలేకాదు, ఆర్థిక,సామాజిక సమస్యలు వారిని చుట్టుముడుతాయి. 60యేళ్లు పైబడిన అనుభవజ్ఞుల శక్తిని, అనుభవసారాన్ని ఉపయోగం చేసుకుంటే తప్పకుండా ఏ దేశమైనా పురోగమిస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు. ●

# మానవతా వాదమే జాషువా తత్వం



డాక్టర్ కత్తి పద్మారావు

మహాకవి గుర్రం జాషువా1895లో జన్మించారు. ఇది 129వ జయంతి. ఆయన పుట్టి ఇప్పటికి129 ఏళ్ళు అవుతున్నా, ప్రజలు ఆయన్ని వేనోళ్ళ కొనియాడుతున్నారు. కారణం ఆయన మహాకవి. నిజానికి 1960-70 దశకాల్లో కవితాపరంగా మహాకవి గుర్రం జాషువాకుమంచి ప్రశస్తివుండేది. జాషువా పద్యాలకు ప్రజల్లోకి చొచ్చుకుపోయే గుణముండేది. జాషువా కిముందు చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రులు తమ అవధానాల ద్వారా ప్రజల్లోకి పద్యాన్ని తీసుకు వెళ్లారు. పద్యాన్ని ఆశువుగా చెప్పటం అలవాటు చేశారు. పద్యం వీధుల్లోకి వచ్చింది.మహాకవి జాషువా తండ్రివీరయ్య యాదవుడు. ఆయన ఆ రోజుల్లో క్రైస్తవమతంతీసుకొన్నాడు. క్రైస్తవ మిషన్‌స్కూల్లోనే చదివాడు. ఆ సందర్భంలో మాదిగ కులానికి చెందిన లింగమాంబను వివాహం చేసుకొన్నాడు. ఈ కులాంతర వివాహాన్ని యాద వులు అంగీకరించలేదు. ఆయన బైబిల్ ట్రైనింగ్ పూర్తిచేసి వినుకొండలో పాస్టర్‌గా చేరాడు. మహాకవి జాషువాకి క్రైస్తవనామం పెట్టడమే గాక, జాషువా తమ్ముడికి కూడా ఇశ్రాయేలు అనే పేరు పెట్టారు. తండ్రి 'వీరయ్య' వేదవు నిగా గొల్లసుద్దులను అభ్యసించిన గాన గంధర్వుడు. డా. బి.ఆర్.అంబేద్కర్ 1891లో పుట్టగా జాషువా 1895లో పుట్టాడు. వర్ణాంతుడైన మహాకవి జాషువాకు కుల జాడ్యం లేదు. ఆయన కుల నిర్మూలనావాది. ఈయనకు మత ఛాందసత్వం కూడాలేదు. ఆయన మానవతావాది. ఇకపోతే, భారతదేశమంతటా వ్యాపించి వున్న కొద్ది కులాల్లో యాదవకులం ఒకటి. వేర్వేరు రాష్ట్రాల్లో ఈ కులానికివేర్వేరు పేర్లున్నాయి. ప్రాచీనకాలంలో భారతదేశమంతటా వీరి ముఖ్యవృత్తి గో పాలన. ఈ వృత్తినిబట్టి వారికి "గోలా" అనే పేరు వచ్చింది. ఉత్తర భారతదేశంలో ఇప్పటికీ వీరినిగోలా అనే పేరుతోనే పిలుస్తున్నారు. ఈగోలా పదమే తెలుగులో "గొల్ల" అయింది. ఆంధ్రదేశంలోని అన్ని నగ రాల్లోనూ, పట్టణాల్లోనూ గ్రామాల్లోనూ కొద్దో గొప్పో యాదవులున్నారు. వీరు లేని ఊరు లేదంటే అతిశయోక్తి కాదేమో. ఆంధ్రదేశంలో యాదవులను "గొల్లలు" అని పిలుస్తున్నారు. ఈ పదం "గో పాల" శబ్దం నుంచి వచ్చింది. గోపాల, గోల,గొల్ల అయింది. కళింగాంధ్రలో వీరిని"కోనారి" అని గూడా పిలుస్తున్నారు. ఆంధ్రదేశంలోని యాదవులకు ప్రత్యేకమయిన చరిత్ర, సంస్కరణలున్నాయి. వీరిలో అనేక శాఖలు వాటికి ప్రత్యేకమైన చరిత్ర, సంస్కృతులున్నాయి. ప్రత్యేకమైన ఇంటి పేర్లు, గోత్రాలు, వృత్తులు కులదేవతలు, ఆ కులదేవతలకు ప్రత్యేకమైన ఆరాధ్య పద్ధతులు, జాతరలు, ఉత్సవాలు, కొలువులు మొదలైనవి ఉన్నాయి. ప్రత్యేకంగా యాదవులకున్నంత కుల విజ్ఞానం మరే కులానికీ లేదు. యాదవులది భారతదేశంలోనే గొప్పజాతి. జానపద కళలను పోషించడంలో ఆరితేరినవారు. గంగిరెద్దు ఆటను నడపడంలో వారు దిట్టలు. యాదవుల సంస్కృతి, మాదిగల జీవన సంస్కృతి రెండూ జాషువాలో ప్రతిఫలించినాయి. తండ్రి వీరయ్య ప్రభావం, తల్లి లింగమాంబ ప్రభావంతో రూపుదిద్దుకున్న 'గొప్ప శిల్పమే' గుర్రం జాషువా. నిజానికి యాదవుల వేషభాషలు తెలుగు సంస్కృతికి పెట్టని కోటలు. ఒకసారి వేషభాషణలు చూద్దాం. యాదవులు ధరించేదుస్తుల్లో, అలంకరించుకునే తీరులో విశిష్టత ఉంటుంది. అడవుల్లో గొర్రెలు, మేకలు, పశువులను మేపుకుంటూ చెట్లల్లో పుట్టల్లో తిరిగే యాదవులు సంచారజీవులు. ఒంటినిండా బట్ట కట్టుకొని జీవాలను మేపడం సాధ్యపడదని అనుభవ సారం. చేతిలో దుడ్డుకర్ర, గొడ్డలి,బొడ్లో చెకుముకిరాయి, నడుముకు కీలుకత్తి, తిత్తిలో నీళ్ల,భుజాన గొంగడి గొల్లలకు రాత్రింబవళ్లూ వెన్నంటి ఉండేనేస్తాలు.రోజువారీ జీవనానికి ఇవి యాదవులకు స్వయంసమృద్ధినిచ్చే వాస్తవాలు. చేతులకు దండకడియాలు, పొంచి, ముంజేతికడియం, కొనుకపోగు, నెత్తికి రుమాలు, వెండి టాకులు, బుర్రమీసాలు, కాళ్లకు కిర్రుచెప్పులు ఇది యాదవ పురుషుల వేషం. స్త్రీలు కొన్ని ప్రాంతాల్లో కుడిపైట వేయడం, గోచిపెట్టుకోవడం రివాజు. కాళ్లకు పట్టాగొలుసులు, కడియాలు,చెవులకు, నడుముకు బంగారునగలతో అలంకరించుకుంటారు.యాదవుల్లోని ఒక శాఖసదనపు గొల్ల స్త్రీలు రవికలు ధరించరు. కొంగు కప్పుకుంటారు. ఇది ఆదివాసీ గిరిజన సంస్కృతికి నిదర్శనం.నిజానికి భారతదేశవ్యాప్తంగా ఎక్కువ పరిపాలన చేస్తున్నారంటే వారు శ్రమజీవులు. దళితులు శ్రమజీవులే. ఆ శ్రమజీవులచైతన్యధారల నుండి ఉద్భవించిన వాడే మహాకవి జాషువా. మహాకవి జాషువా పుట్టింది వినుకొండ దగ్గరలోని చాట్రగడ్డపాడు. చాట్రగడ్డపాడు అడవి, కొండ,నది వున్న ప్రాకృతిక ప్రదేశం, అక్కడ ప్రకృతి సౌందర్యాలు వెల్లివిరుస్తుంటాయి. ప్రకృతి కవికి జీవన సౌందర్యాన్ని అందిస్తుంది. మహాకవి జాషువాలో ప్రకృతి సౌందర్యాలు, ప్రకృతి విన్యాసం, ప్రకృతి అంతరంగం, ప్రభాసిస్తుంటాయి.జాషువా కవిత్వం మొత్తం కూడా నదీ, కొండ, అడవితో విలసిల్లుతూ వుంటుంది. ఆయన ప్రకృతిలో పుట్టి,ప్రకృతిని కృతిగా మరల్చిన గొప్పమహాశిల్పి. ఆయన గొప్ప చిత్రకారుడు,ఆయన ధీరోదాత్తుడు,ధీరశాంతుడు కూడా. ఆయన ధీరలలితుడు కూడా. అందుకనే ఆయన కవిత్వంలో ఒక మహోజ్వల జీవన సౌందర్యం వెల్లివిరుస్తుంటుంది. జాషువా కవిత్వంలో మూలాలు గట్టిగాఉన్నాయి. ఎందుకంటే తల్లిదండ్రులు, కథ,ఊరు నేపథ్యం, సామాజిక స్థితులు చారిత్రాత్మకమైనవి. అందులో నుంచే కవి వచ్చాడు కాబట్టి, కవి విశ్వజనీనమైన కవిత్వం రాయగలిగాడు. కవి వర్ణాంతరుడు. అందువల్లే కులనిర్మూలన చెప్పగలిగాడు. కవి మతాంతరుడు. అందుకే మతాధిపత్యాన్ని నిరసించాడు. కవిసత్యవాక్య పరిపాలకుడు. అందుకే తన కవిత్వంలో సత్యం తొణికిసలాడింది. అందుకనే జాషువా కవి జన్మించిన 128 సంవత్సరాలు దాటుతున్నా ఆయన మన ముందు నవయుగ చక్రవర్తిగా నిలబడి ఉన్నారు. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com



# మహారాష్ట్ర 'రాజ్యమాత'గా గోమాత

**ముంబయి,సెప్టెంబరు 30:** మహారాష్ట్ర ప్రభుత్వం ఆవును తమ రాష్ట్ర సంపదగా గుర్తించింది. "రాజ్యమాత గోమాత'గా ప్రకటిస్తూ నోటిఫికేషన్ జారీచేసింది. వేదాలు, పురాణాల్లో కూడా గోమాత ప్రాశస్త్యాన్ని గుర్తించారని, అందుకే గోమాతను రాజ్యమాతగా పరిగణిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసింది. ఆయుర్వేదం, పంచగవ్య చికిత్సల్లో కూడా ఆవు పాలను వినియోగిస్తారని సేంద్రీయ వ్యవసాయంలో గోమూత్రం, ఆవుపేడను నుసైతం వినియోగిస్తారని, బహుళప్రయోజనకారి అయిన గోమాతను విస్మరించడం భావ్యం కాదని మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం చేసిన తీర్మానాన్ని రాష్ట్ర వ్యవసాయం, పాడి పశుసంవర్ధకశాఖ, మత్స్యశాఖ సర్క్యులర్‌ను జారీచేసింది.

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు త్వరలో రాబోతున్న తరుణంలో గోమాతను దైవమాతగా భావిస్తూ ఆధ్యాత్మిక భావనలు, శాస్త్రీయ, చరిత్రాత్మక ప్రాధాన్యతను అందరికీ తెలియజేయాలని నిర్ణయించినట్లు పశుసంవర్ధకశాఖ వెల్లడించింది. శతాబ్దాలుగా గోమాత భారత సంస్కృతి సాంప్రదాయాల్లో భాగం అయిందని అందువల్లనే గోమాతను రాజ్యమాతగా పరిగణించినట్లు తెలిపింది. సేంద్రీయ వ్యవసాయంలో గోమూత్రం, గోవు పేడలను వినియోగించడం ద్వారా పౌష్టికాహార ఉత్పత్తులను సాధించుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నందుననే ఆవును రాజమాతగా గుర్తించినట్లు మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

# సుప్రీం జోక్యంతో దళిత యువకుడికి ఐఐటి సీటు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** ప్రతిష్టాత్మకమైన ఐఐటి ధన్‌భాద్‌లో ఫీజు చెల్లించలేని పరిస్థితుల్లో న్యాయం కోరిన విద్యార్థికి సుప్రీంకోర్టు భరోసా ఇచ్చింది. ఒక ప్రతిభ ఉన్న దళిత బాలుడు ఇలా ఆతడు తన చదువు కాలాన్ని వృధా కానీయడం ఉపేక్షించదగినది కాదని, వెంటనే ఆతడికి అడ్మిషన్ ఇవ్వాలని సుప్రీం చీఫ్‌జస్టిస్ డివైచంద్ర చూడ్ ఐఐటి ధన్‌బాద్‌కు ఆదేశాలు జారీచేసారు. ఆతడు చెల్లించాల్సిన ఫీజు కోసం విద్యార్థి తండ్రి ఎస్సీ ఎస్టీ కమిషన్, జార్ఖండ్; మద్రాస్ న్యాయసేవా అథారిటీ, చివరకు హైకోర్టులను ఆశ్రయించినా ఫలితం దక్కలేదని, చివరకు సర్వోన్నత న్యాయస్థానానికి వచ్చాడంటే చదువుపట్ల ఆతనికి ఉన్న ఆపేక్ష, శ్రద్ధ, అకుంఠిత పట్టుదల అర్థం అవుతోందని సుప్రీం చీఫ్‌జస్టిస్ వ్యాఖ్యలుచేసారు. ఇలాంటి ప్రతిభ కలిగిన విద్యారులను ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ఫీజు చెల్లించేందుకు నాలుగు రోజులే గడువు ఉంది. ఆతని తండ్రి ఉత్తరప్రదేశ్‌కు చెందిన వాడు కావడం సాధ్యమైన అన్ని చోట్లా ఫీజు సొమ్ములకోసం తిరగడం కనిపించింది. మూడునెలల తర్వాత ఫీజు గడువు ముగిసపోయింది. దీనితో ఎస్సీ ఎస్టీ కమిషన్‌ను ఆశ్రయించాడు. ఆ తర్వాత జార్ఖండ్, మద్రాస్ హైకోర్టులను ఆశ్రయించినా న్యాయం జరగలేదు. చివరకు సుప్రీంకోర్టు తలుపులు తట్టాడు. ఇలాంటి యువ ప్రతిభావంతుడు వృధాగా పోనీయమని న్యాయపరంగా అన్ని సంస్థలను ఆశ్రయించాడు. పిల్లర్‌నుంచి పైవరకూ అన్ని చోట్లా తిరిగాడని, ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని, వెంటనే ఆతడికి సీటు ఇవ్వాలని ఐఐటి ధన్‌భాద్‌కు సుప్రీం చీఫ్‌జస్టిస్ ఆదేశాలు జారీ చేసారు.

# భారతీయులకు అందుబాటులో మరో 2.5లక్షల వీసా అపాయింట్‌మెంట్లు




**వాషింగ్టన్, సెప్టెంబరు 30:** అమెరికా వెళ్లాలని అనుకునే భారతీయుకు అగ్రరాజ్యం మరో అవకాశం కల్పించింది. అదనంగా 2.5 లక్షల వీసా అపాయింట్‌మెంట్లను అందుబాటులో ఉంచుతున్నట్లు ప్రకటించింది. పర్యాటకులు, నైపుణ్యం కలిగిన కార్మికులతోపాటు విద్యార్థులకు ఇవి దోహదం చేస్తాయని తెలిపింది. ఈ మేరకు భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం సోషల్ మీడియా వేదికగా ప్రకటన విడుదల చేసింది. తాజాగా విడుదల చేసిన స్లాట్‌ల వల్ల వేలాది మంది భారతీయ దరఖాస్తుదారులు సకాలంలో ఇంటర్వ్యూలు పొందడానికి దోహదం చేస్తాయని అమెరికా రాయబార కార్యాలయం పేర్కొంది. అంతేకాకుండా అమెరికా-భారత్ సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో కీలకమైన ప్రయాణాన్ని సులభతరం చేస్తుందని అభిప్రాయపడింది. వరుసగా రెండో యేడాది కూడా పది లక్షలకుపైగా నాన్ ఇమ్మిగ్రెంట్ వీసా అపాయింట్‌మెంట్లను చేపట్టినట్లు యుఎస్ ఎంబసీ పేర్కొంది. ప్రస్తుతం కుటుంబీలు, బిజినెట్, పర్యాటకులపై దృష్టి సారించింది. మరోవైపు గతేడాది మాదిరిగానే ఈసారి కూడా భారీ సంఖ్యలో విద్యార్థి వీసాలు జారీ చేసినట్లు అమెరికా రాయబార కార్యాలయం వెల్లడించింది. విద్యార్థి వీసాలు భారీగా జారీ చేయడం వరుసగా నాలుగోసారి కావడం గమనార్హం. అయితే, ఇప్పటివరకు ఎన్ని జారీ చేసిందనే విషయమై స్పష్టత ఇవ్వలేదు. 2023లో మాత్రం 1.4 లక్షల మంది భారతీయ విద్యార్థులకు అమెరికా వీసాలు ఇచ్చింది.

# ఇక ఇజ్రాయెల్‌పై సుదీర్ఘయుద్ధమే!

## హెజ్బుల్లా డిప్యూటీ చీఫ్ కమాండెంట్



**బీరూట్, సెప్టెంబరు 30:** ఇజ్రాయెల్ హెజ్బుల్లా మధ్యవైరం మరింత తీవ్రతరం అవుతోంది. భీకర దాడులతో హెజ్‌బొల్లాకు చెందిన కీలక నేతలను ఇజ్రాయిల్ హతమార్చడంతో ఉద్రిక్తతలు మరింతగాపెరిగాయి. నస్రల్లా మరణం తర్వాత హెజ్‌బొల్లా డిప్యూటి సెక్రటరీ జనరల్ తాత్కాలిక నాయకుడిగా నైమ్ కసేమ్ ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలోనే ఆయన తొలిసారి ప్రసంగించారు. ఇజ్రాయెల్‌పై పోరాటం కొనసాగుతుందని ప్రతిజ్ఞ చేసారు. భూతలదాడులుప్రారంభించాను కుంటే మేం కూడా సిద్ధమేనని, హెజ్బుఒల్లాలోని కీలక మిలిటరీక మాండర్లను లక్ష్యంగాచేసుకుని దాడులు చేసారు కానీ ఆ దాడులు మా సైనిక సామర్థ్యాలను ప్రభావితంచేయలేకపోయాయని, వారిస్థానంలో కొత్తవారిని భర్తీచేసామని, మాప్రాంతాలను రక్షించుకునేందుకు ఇజ్రాయిల్‌పై పోరాటంకొనసాగిస్తామని సంస్థ సుదీర్ఘయుద్ధానికి సిద్ధం అయిందని నైమ్ కసేమ్ చెప్పారు. హెజ్‌బొల్లా లక్ష్యంగా ఇజ్రాయెల్ భీకర దాడులతో విరుచుకుపడుతోంది. అధిపతి హసన్ నస్రల్లాప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. తర్వాత మరో కీలకనేతను కూడా ఐడిఎఫ్ దళాలు హతమార్చాయి. దీనితో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. దాడులుప్రారంభం అయిన తర్వాత నస్రల్లాతోనే సహా ఆరుగురు కీలక కమాండర్లు మరణించారు. లెబనాన్‌లో వేయికిపైగా మృతిచెందినట్లు తెలుస్తోంది. కాగా మరణించిన నస్రల్లా మృతదేహం స్వాధీనంచేసుకున్నట్లు ప్రకటించింది. ఆయన ఒంటిపై ఎలాంటి గాయాలు కనిపించలేదు. బాంబుల వర్షం కురిసిన సమయంలో షాక్‌కి గురై ఆయన ప్రాణాలు కోల్పోయి ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే హెజ్‌బొల్లానుంచి స్పష్టత రాలేదు. ఇజ్రాయెల్ దాడులకారణంగా పదిలక్షలమంది తమ నివాసాలను వీడివెళ్లిపోయారని లెబనాన్ ప్రకటించింది.

# ఇజ్రాయెల్ కాల్పుల్లో సిరియా అధ్యక్షుడి సోదరుడు మృతి



**డమాస్కస్, సెప్టెంబరు 30:** సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ సోదరుడు మహేర్ అల్ అసద్ ఇజ్రాయిలీ దళాలు కాల్చిచంపినట్లు ప్రక టించింది. ఇజ్రాయిలీ సైనిక అధికారులు ప్రకటించినా సిరియావైపునుంచి మాత్రం మహేర్ అల్ అసద్ హత్యను ధృవీకరిస్తూ అధికారిక ప్రక టనలు రాలేదు. ఇప్పటికే సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ బావమరిది డమాస్కస్‌లో జరిగిన బాంబు పేలుడులో మరణించారు. జనరల్ అస్సెఫ్ షాకత్ అసద్ అక్క బుష్రాను వివాహమాడారు. కేబినెట్‌లో డిప్యూటి రక్షణ మంత్రిగా కొనసాగుతున్నారు అసద్ అంతర్గత సర్కిల్‌లో ఆస్సెఫ్‌కు అత్యంత ప్రాధాన్యం ఉం టుంది. అలాగే రక్షణమంత్రి దావుద్ రజీహ ను కూడా ఇజ్రాయిల్ దాడుల్లోనే చనిపోయారు. అం తర్గత వ్యవహారాల మంత్రి మహ్మద్ షార్‌కు తీవ్ర గాయాలయ్యాయి.

# 'ఒకదేశం ఒకే ఎన్నిక'కు కేంద్రం కసరత్తు



**మొత్తం 18 సవరణలకు కోవింద్ కమిటీ సిఫారసులు**

**పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టాలని నిర్ణయం**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** ఒకదేశం ఒకే ఎన్నిక అమలుచేసేందుకుగాను కేంద్రం వచ్చే శీతాకాల సమావేశాల్లో మూడు బిల్లులను ప్రవేశ పెడుతోంది. వీటిలో రెండు బిల్లులు రాజ్యాంగ సవరణకు ఉద్దేశించినవి. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు దశలవారీగా ఎన్నికల నిర్వహణస్థానంలో ఏకకాలంలో అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు తర్వాత స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు నిర్ణయించారు. ఈమేరకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తన నివేదికను అందచేసిన సంగతి తెలిసిందే. కోవింద్ కమిటీ ఇప్పటికే ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు సూచించింది. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు మొదటి విడత ఆ తర్వాత 100 రోజుల్లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని తీర్మానించింది. ఇందుకోసం రాజ్యాంగానికి 15 సవరణలు చేయాల్సి ఉంటుందని ప్రతిపాదించింది. ఈ 15 సవరణలను రెండు రాజ్యాంగసవరణ బిల్లులు ఆమోదింపచేయాల్సి ఉంటుందని కూడా వెల్లడించింది. దీనితో ప్రభుత్వం కోవింద్‌కమిటీ సిఫారసులను 2029 నుంచి అమలుకు తీసుకురావాలని నిర్ణ యించింది. దేశంలోని 17 రాష్ట్రాలు అసెంబ్లీల కాల పరిమితి మూడు ఏళ్లకంటే తక్కువ కాలమే ఉంది. మొత్తం మూడు అధికరణాలకు సవరణలు చేయడంతోపాటు మొత్తం 12 కొత్త ఉప క్లాజ్‌లను చేర్చాల్సి ఉంటుందని కూడా కోవింద్ కమిటీ సూచించింది. ఈ మూడు చట్టాలు కూడా అసెంబ్లీలు ఉన్న కేంద్రపాలితప్రాంతాలకు సంబంధించినవి. దీనితో కొత్తగా చేర్చాల్సిన ఉప క్లాజ్‌లు సవరణలతోపాటు 18కి పెరిగాయి. అయితే వీటిని చట్టసభల్లో ఆమోదించేందుకు మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం అవుతుంది. ఇందుకు ప్రభుత్వానికి 362 మంది సభ్యుల మద్దతు అవసరం అవుతున్నది. ఎన్డీయేకు 292 మంది సభ్యులు మాత్రమే ఉన్నారు. ఎక్కువ విపక్ష పార్టీలు, తటస్థంగా ఉన్న పార్టీలు కూడా ఈ ఏకకాలం ఎన్నికలను వ్యతిరేకిస్తున్నాయి. మిత్రపక్షంగా ఉంటూ వచ్చిన బిజెడి కూడా ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించింది. ఇపుడు రాజ్యాంగంలోని 82ఎ అధికరణానికి ఉపక్లాజ్(1) చేర్చడం అంటే నియమిత తేదీని చేర్చాల్సి ఉంటుంది. అలాగే ఉప క్లాస్(2)ను 32ఎ అధికరణానికి చేర్చి లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు నియమనిబంధనలను తెలియజేస్తుంది. 83వ అధికరణం(2)కు కొత్తగా రెండు ఉపక్లాజ్‌లు (3)(4)లను చేర్చాలి. లోక్‌సభ కాల పరమితి, రద్దుకు సంబంధించి వీటిని చేర్చాల్సి ఉంటుంది. ఏకకాలం ఎన్నికలు అన్న పదం చేర్చేందుకుగాను 327వ అధికరణాన్ని సవరించాల్సి ఉంటుంది. అలాగే ఉభయ సభల్లో ఆమోదం పొందిన తర్వాత దేశంలో కనీసం 50శాతం రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించి కేంద్రానికి తిప్పిపంపాల్సి ఉంటుంది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కూడా 50 శాతం రాష్ట్రాల అసెంబ్లీల ఆమోదం పొందాల్సి ఉంటుంది.

ఇక రెండో రాజ్యాంగ సవరణ బిల్లులో ఓటర్ల జాబితాల తయారీ ఎన్నికల సంఘంతో సంప్రదింపులు, రాష్ట్రాల ఎన్నికల కమిషన్లతో సంప్రదింపులకు సంబంధించి చేయాల్సి ఉంటుంది. మున్సిపాలిటీలు, పంచా యతీలకు సంబంధించి ఏకకాలంలో ఎన్నికలు నిర్వహణకు సంబంధించిన సవరణలో 324(ఎ) అధికరణానికి సవరణలుచేపట్టాల్సి ఉంది. ఇక మూడో బిల్లుఉ మూడు చట్టాల్లోని ఉన్న నిబం దనలను సవరించడానికి సంబంధించింది. అసెంబ్లీలతో కూడిన కేంద్రపాలిత ప్రాంతాల్లో వీటిని అమలుచేయాలి. పుదుచ్చేరి, జమ్ము కాశ్మీర్, ఢిల్లీ రాష్ట్రాల అసెంబ్లీల నియమని బంధనలు మార్చాల్సి ఉంటుంది. ఇందుకోసం జాతీయ రాజధాని ప్రాదేశికప్రాంతం ఢిల్లీచట్టం 1991ని కూడా సవరించాలి. అలాగే కేంద్రపా లిత ప్రాంతాల చట్టం 1963ఎ, జమ్ముకాశ్మీర్ పునర్ వ్యవస్థీకరణ చట్టం 2019ని కూడా సవరించాల్సి ఉంటుంది.

# టెహ్రాన్‌లో పర్యటించనున్న రష్యా ప్రధాని



**మాస్కో, సెప్టెంబరు 30:** హెజ్‌బొల్లా గ్రూప్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులతో పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. ఇరాన్ మద్దతున్న ఆ గ్రూప్ చీఫ్ హసన్ నస్రల్లాను మట్టుబెట్టిన సంగతి విదితమే. ఈ దాడులు కొనసాగుతున్న వేళ.. రష్యా కీలక ప్రకటన చేసింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో తమ ప్రధాని మిఖాయిల్ మిషుస్తిన్ పర్యటించనున్నారని తెలిపింది. ఆ దేశ అధ్యక్షుడితో సమావేశం కానున్నారని వెల్లడించింది. ప్రస్తుత ఉద్రిక్తతల వేళ.. ఇప్పటికే ఇరాన్, లెబనాన్ విదేశాంగ మంత్రులతో రష్యా విదేశాంగ మంత్రి చర్చలు జరిపారు. నస్రల్లా మరణాన్ని మరో రాజకీయ హత్యగా అభివర్ణించింది. లెబనాన్‌పై దాడులు ఆపాలని సూచించింది. ఇటు ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం చేస్తుంటే అటు ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య తీవ్ర ఉద్రికత్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ తరుణంలో రష్యా, ఇరాన్ తమ మైత్రిని పెంపొందించుకుంటున్నాయి. 'ఏ సంక్షోభానికైనా యుద్ధం సమాధానం కాదని మేము విశ్వసిస్తాం. యుద్ధంలో అన్నీ కోల్పోవాల్సి వస్తుంది. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించి అగ్రరాజ్యం మాపై ఆంక్షలు విధించి వాణిజ్యపరమైన అవకాశాలు మూసేసింది. కష్టకాలంలో సాయం చేసేవారిని టెహ్రాన్ ఎప్పటికీ మరచిపోదు. మేము వ్యాపార సంబంధాలు పెంపొందిం చుకుంటున్నాం. అందులో భాగంగానే రష్యాతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తాం. ఇరాన్‌లో అన్ని వ్యాపారాలను ఎందుకు మూసివేశారో యూరోపియన్లు సమాధానం చెప్పాలి. ఇరాన్ ఏమైనా ఒప్పందాలను ఉల్లంఘించిందా?' అని ఇరాన్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ జావేద్ జరీఫ్ ప్రశ్నించారు. ఇదిలా ఉంటే.. హెజ్‌బొల్లా అం తమే లక్ష్యంగా ముందుకు సాగుతోన్న ఇజ్రా యెల్.. తాజాగా లెబనాన్ రాజధాని బీరుట్ నగరంలో ఓ నివాస భవనంపై వైమానిక దాడులతో విరుచుకు పడింది. ఈ నగరంలోని నివాస సముదాయాలపై ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సు దాడులు చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. హెజబొల్లా ఉగ్రవాదులు నివాస సముదాయాలోలన తమ ఆయుధాలు, క్షిపణులను దాచి పెట్టారని, వాటిని నిర్వీర్యం ఇప్పటికే ఐడిఎఫ్ ప్రకటించింది. పౌరులు ఆ ఇళ్లను ఖాళీ చేసి వెళ్లిపోవాలని హెచ్చరించిన సంగతి విదితమే.

# రెజ్లర్లను కలవడానికి ప్రధానికి 5 నిమిషాలు దొరకలేదా?

## మోడీపై ప్రియాంక విమర్శలు



**చండీగఢ్, సెప్టెంబర్ 30:** అసెంబ్లీ ఎన్నికలకు మరికొన్ని రోజులే మిగిలి ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయా పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. అధికార పీఠాన్ని సొంతం చేసుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే అంబాలలో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ వాద్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మోడీ సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. మనదేశ స్టార్ రెజ్లర్లు అసలు ఏం చేశారు? న్యాయం కోసం రోడ్డుపై నిరసనలు తెలిపారు. అయినా, రెజ్లర్లను కలవడానికి ప్రధాని నరేంద్ర మోడీకి 5 నిమిషాల సమయం కూడా దొరకలేదు. ఇంతవరకు ఆయన ఒక్కసారి కూడా వారితో సమావేశం కాలేదు. రెజ్లర్లను బిజెపి ప్రభుత్వం రోడ్డున పడేసింది. ఒలింపిక్స్‌లో ఏం జరిగిందో ప్రజలంతా చూశారు. ఆత్మగౌరవం కోసం మీరంతా పోరాడుతున్నారు. ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా పోరాడుతూనే ఉన్నారు. ఇంతవరకు మీ కోసం మోడీ సర్కార్ ఏమీ చేయలేదు. హర్యానా ప్రజలు ఆత్మ గౌరవంతో జీవించాలంటే బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన అవసరం ఉంది అంటూ ప్రియాంకగాంధీ విరుచుకుపడ్డారు. భారత రాజ్యాంగ మార్పు గురించి కొందరు నాయకులు మాట్లాడుతున్నారని, అలాంటి ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని హర్యానా ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. కాగా హర్యానాలో అక్టోబర్ 5న అసెంబ్లీ ఎన్నికలుజరగనుండగా ఫలితాలు 8న విడుదల కానున్నాయి. ఈ ఎన్నికల్లో అధికారాన్ని చేజిక్కించుకునేందుకు కాంగ్రెస్, బిజెపి తో సహా ఇతర పార్టీలు తీవ్రంగా యత్నిస్తున్నాయి. ఈ క్రమంలోనే రెజ్లర్ల సమస్యను ప్రియాంక ప్రస్తావిస్తూ ప్రధాని మోడీపై విమర్శలు కురిపించారు. ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్‌గాంధీ ఎన్డియే ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల తరువాత హర్యానా లో మార్పు వస్తుంది. కానీ కేంద్రంలో మా ప్రభు త్వం ఏర్పాటయ్యాక పేదల జేబుల్లోకి ఎంత డబ్బు వెళుతోంది. వారి జేబుల నుంచి ఎంత బయటకు వస్తుందన్నది తెలుసుకుంటా. ఈ విషయాన్ని మాత్రం అంత సులభంగా వదిలిపెట్టను. ప్రస్తుతం హర్యానాలో పోటీకి దిగిన చిన్న పార్టీలు బిజెపి చెందినవే. వారి రిమోట్ కంట్రోల్ కాషాయ పార్టీ చేతిలో ఉంది. ప్రధానంగా కాంగ్రెస్, బిజెపి మధ్యే పోరు కొనసాగుతోంది అంటూ విమర్శలు చేశారు.

# కర్ణాటక ముఖ్యమంత్రిపై ఇడి కేసు నమోదు

## మనీలాండరింగ్ అభియోగాలతో ఇసిఐఆర్ దాఖలు



**బెంగళూరు, సెప్టెంబరు 30:** కర్ణాటక ముఖ్య మంత్రి సిద్ధరామయ్యపై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మనీలాండరింగ్ అభియోగాలతో కేసులు నమోదు చేసారు. ముడా భూకుంభకోణంలో పెద్దఎత్తున సొమ్ము చేతులు మారిందని చెపుతూ ఈడీ అధికారులు లోకాయుక్త నమోదుచేసిన ఎఫ్‌ఐఆర్ ఆధారంగా కేసులునమోదుచేసారు. ఈడీ అధికారులు లోకాయుక్త నివేదిక ఆధారంగానే ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్‌ఫర్మేషన్ రిపోర్టు నమోదుచేసారు. సిద్ధరామయ్య, ఆయన భార్య బిఎం పార్వతి, బావమరిది మల్లిఖార్జున స్వామి, భూమిని విక్రయించిన దేవరాజులపై కేసులు నమోదయిన సంగతి తెలిసిందే. ఇపుడు ఈడీ అధికారులు కూడా వీరందరిని విచారించనున్నారు. దేవరాజునుంచి భూమిని కొనుగోలుచేసి సిద్దరామయ్య భార్యకు బహుమతిగా ఇచ్చినట్లు రికార్డుల్లో చూపించడాన్ని లోకాయుక్త, ఇతర దర్యాప్తు సంస్థలు తప్పుపట్టాయి. బెంగళూరులోని ఒక ప్రత్యేక కోర్టు గతవారమే లోకాయుక్త పోలీసులు కేసులునమోదుచేయాలని ఆదేశించడంతో ముడా కుంభకోణానికి ప్రాధాన్యం పెరిగింది. గవర్నర్ తావర్‌చంద్ గెహ్లోత్ సీఎం సిద్దరామయ్యను ప్రాసిక్యూషన్‌చేసేందుకు అనుమతి మంజూరుచేయడం ఆపై హైకోర్టు సమర్థించిన నేపథ్యంలో ఈ ముడా భూకుంభకోణం మరింతగా తెరపైకి వచ్చింది. 14 భూమి ప్లాట్లను అక్రమంగా, చట్టవ్యతిరేకంగా కేటాయింపులు జరిపారని తేల్చారు. తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆయనపై మనీలాండరింగ్ అభియోగాలు నమోదుచేసారు. ఎఫ్‌ఐఆర్‌నమోదయిందంటే ఈడీ అధికారులకు నిందితుడుగా చేర్చినవారిని ప్రశ్నించడం ఆపై వారి ఆస్తులు జప్తుచేసే అధికారాలు కూడాఉన్నాయి. అంతేకాకుండా విచారణలో నిందితులుగా భావిస్తున్నవారిని అరెస్టుచేసే అధికారాలు కూడా ఉన్నాయి. 76 ఏళ్ల సిద్ధరామయ్య ముడా వ్యవహారంతో తనపై కక్షతీర్చుకునే కుట్రలు జరుగుతున్నాయని తానేమి భయపడనని రాజకీయంగా నమోదయిన కేసు అని కొట్టిపారేసారు. కోర్టు తనపై దర్యాప్తుచేయాలని ఆదేశించినా తాను మాత్రం రాజీనామా చేయబోనని వెల్లడించారు.

# స్పీడు తగ్గించమన్నాడని కానిస్టేబుల్‌ను ఈడ్చుకెళ్లిన కారు!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** దేశరాజధాని ఢిల్లీ రహదారులపై మరో దారుణం జరిగింది. ఒక కారు అతివేగంగాపోలీస్ కానిస్టేబుల్‌ను ఢీకొట్టి ఆపై ఈడ్చుకుంటూ వెళ్లింది. తలకు తీవ్ర గాయాలయిన ఆతడు ఆసు పత్రికి తీసుకెళ్లేలోపే మరణించాడు. వేగం తగ్గించమని ఆకారు డ్రైవర్‌కు చెప్పడమే ఆ పోలీస్ తప్పిదం అయింది. ఒళ్లు గగు ర్పొ డిచే ఈ ఘోరం సీసీటివి కెమేరాలో రికార్డు అయింది. సందీప్‌అనే 30 ఏళ్ల కానిస్టే బుల్ మఫ్టీలో నాంగ్లోయి ప్రాంతంలో మోటా రుసైకిల్‌పై గస్తీ నిర్వహిస్తుండగా వెనకనుంచి వ్యాగన్ ఆర్ కారు అతివేగంగా వస్తుండడాన్ని గమనించాడు. నెమ్మదిగా వెళ్లమని సైగచేసి ముందుకు కదిలాడు. కానీ ఆ కారుడ్రైవర్ మరింత వేగంగా పోనిచ్చి మోటారుసైకిల్‌పై ఉన్న సందీప్‌ను ఢీకొట్టి ఈడ్చుకెళ్లాడు. దానితో ఆతడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఆసుపత్రికి తీసుకెళ్లేలోపలే ఆతడు ప్రాణాలు కోల్పోయాడు. ఆకారులోని ఇద్దరు వ్యక్తులు కారును వదిలేసి పరారయ్యారు. హత్యకేసు నమోదుచేసిన పోలీసులు నిందితులకోసం గాలిస్తున్నారు. నిందితులిద్దరిలో ఒకరు అక్రమ మద్యం వ్యాపారం చేస్తుంటాడని సమాచారం. కాగా ఢిల్లీలో రోడ్డుప్రమాదాలపై వాగ్వాదాలు హింసాత్మక ఘటనలకు దారితీస్తున్నాయి. గతనెల ఫరీదాబాద్‌లో తమ కారును తగిలాడనే కోపంతో ఆటోడ్రైవర్‌ను కొందరు వ్యక్తులు కొట్టి చంపారు. జులైలో ఇలాగే రోడ్డుపై గొడవతో ఒక వ్యక్తి మోటారుసైకిల్‌పై ఇద్దరుపిల్లలతోకలిసి వెళుతున్న దంపతులపై కాల్పులుజరిపాడు. బుల్లెట్ తగిలి 30 ఏళ్ల మహిళ చనిపోయింది.



# 29 యేళ్లుగా పరారీలో ఉన్న 65 యేళ్ల మహిళ అరెస్టు

**ముజఫరానగర్(యుపి), సెప్టెంబరు 30:** వరకట్న వేధింపుల కేసుకు సంబంధించి 29 ఏళ్లుగా పరారీలో ఉన్న 65 ఏళ్ల మహిళను యూపి పోలీసులు అరెస్టుచేసారు. ఆదివారం ఆమె నివసిస్తున్న బరౌత్ పట్టణంలోని ఆమె నివాసంనుంచే ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఆమె పేరు వారిసా అని పోలీసులు తెలిపారు. గడచిన 29 ఏళ్లుగా పొరుగుననే ఉన్న భాగ్‌పట్ జిల్లాలో పోలీసులకు దొరక్కుండా తిరుగుతున్నట్లు తేలింది. రహీసు భార్య వారిసా 1995లో దాఖలయిన కేసుకు సంబంధించి నిందితురాలిగా ఉన్నారు. 498(ఎ) వరకత్న వేధింపులు, 323(ఉద్దేశ్యపూర్వకంగా అవమానించడం), సెక్షన్ 504 (అశాంతిని రెచ్చగొట్టేందుకు ఉద్దేశ్యపూర్వకంగానే అవమానించడం వంటి ఐపిసి సెక్షన్లకింద కేసునమోదుచేసారు. వరకట్న నిషేధ చట్టం సెక్షన్ మూడు, నాలుగు కింద కూడా ఆమెపై కేసులునమోదుచేసారు. ఆమె భర్తపై చేసిన ఫిర్యాదు ఆధారంగా అభియోగాలునమోదయ్యాయి. ఆతని సోదరుడు, ఇతర అత్తింటివారు తమ కోడలిపై వరకట్న వేధింపులు జరుగుతున్నాయని ఫిర్యాదులుచేసారు. వారిసా తప్పించుకుని తిరుగుతుండటంతో ఆమెకు సంబంధించిన సమాచారం తెలియజేసినవారికి పదివేల రూపాయలు నగదు బహుమతి కూడా అందచేస్తామని ఎస్పీ ప్రజాపత్ తెలిపారు. గాలింపులో భాగంగా ఆమె బరౌత్‌లో నివసిస్తున్నట్లు గుర్తించి ఆమెను వెంటనే అదుపులోకి తీసుకున్నారు.

# త్రిపురలో తల్లిని సజీవదహనం చేసిన దుర్మార్గులు

**అగర్తలా, సెప్టెంబరు 30:** కనిపెంచి పెద్దచేసిన మాతృమూర్తిని సజీవదహనంచేసిన ప్రబుద్ధుల వైనం వెలుగులోకి వచ్చింది. ఒక తల్లి ఇద్దరు కుమారులు ఆమెను చెట్టుకు కట్టేసి నిప్పంటించి సజీవదహనంచేసారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆ ఇద్దరు వ్యక్తులను అరెస్టుచేసారు. త్రిపురలోని చంపక్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈసంఘటన జరిగింది. ఖమర్‌బారిలోనివసించే ఇద్దరు వ్యక్తులు శనివారం రాత్రి 62 ఏళ్ల వృద్ధురాలైన తల్లిని చెట్టుకు కట్టేసారు. ఆమెకు నిప్పంటించడంతో సజీవంగా కాలి మరణించింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరి సజీవదహనం అయిన తల్లి మృతదేహాన్ని పోస్టుమార్టంకోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ దారుణానికి పాల్పడిన ఆమె ఇద్దరు కుమారులను అరెస్టు చేసారు. మరోవైపు ఏడాదిన్నర కిందటభర్తను కోల్పోయిన ఆ మహిళ తన ఇద్దరుకుమారులతో కలిసి జీవిస్తున్నదని పోలీసులు తెలిపారు. ఆమె మరో కుమారుడు అగర్తలాలో ఉంటున్నట్లు చెప్పారు. వృద్ధురాలి దారుణహత్యకు కుటుంబ కలహాలు కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ సంఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# 'యా..యా.. ఏమిటి? ఇదేమీ కాఫీ షాప్ కాదు

**న్యాయవాదిపై చీఫ్‌జస్టిస్ ఆగ్రహం**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** సుప్రీంకోర్టులో ఒక న్యాయవాది వాదనలతీరుపై చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ ఆగ్రహం వ్యక్తంచేసారు. ఒక కేసు విచారణలో సిజెఐ న్యాయవాదికి చురకలు వేసారు. సదరు న్యాయవాది వాదనలు వినిపించేక్రమంలో పదేపదే యా యా అని పలకడంపై సిజెఐ విస్మయం వ్యక్తం చేసారు. యా యా అనే పదం గౌరవప్రదమైన పదం కాదంటూ సీరియస్ అయ్యారు. మీరు కాఫీషాప్‌లో లేరు. కోర్టు రూమ్‌లో ఉన్నారు. పదాలను జాగ్రత్తగా వాడండి 'యా' అనే పదం అంటే నాకు, మా న్యాయమూర్తుల బెంచ్‌కు అలర్జీ. అలాంటి పదాలు వాడేందుకు మిమ్మల్ని మేం అనుమతించం' అంటూ సిజెఐ చంద్రచూడ్ లాయర్‌కు చీవాట్లుపెట్టారు. ఈ న్యాయవాది 2018లో సుప్రీం కోర్టులో దాఖలైని ఒక రివ్యూ పిటిషన్‌పై వాదనలు వినిపించడం ప్రారంభించారు. ఆ పిటిషన్ రాజ్యాంగంలోని 32వ అధికరణంతో ముడిపడి ఉంది. భారత పౌరుల ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగినపుడు వారికి రాజ్యాంగపరిహారపు హక్కును కల్పించడమే ఆర్టికల్ 32 ప్రత్యేకత. ఈ పిటిషన్‌లోప్రతివాదిగా సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గగోయ్‌పేరును కూడా పిటిషనర్ చేర్చారు. దీనిపై చీఫ్‌జస్టిస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తిస్థాయి వ్యక్తిపేరును పిటిషన్‌లో ఎలా చేరుస్తారని ప్రశ్నించారు. ఆపేరును తొలగించాలని కోర్టు రిజిస్ట్రీని చీఫ్‌జస్టిస్ ఆదేశించారు. ఈక్రమంలో మరోసారి లాయర్ స్పందిస్తూ గతంలో ఇదే పిటిషన్‌ను నాటిస ఇజెఐ జస్టిస్ రంజన గగోయ్ డిస్మిస్ చేసారని, తదుపరి సిజెఐ ఠాకూర్ ధర్మాసనం ఎదుట రివ్యూ పిటిషన్ వేసామని, దాన్ని కూడా డిస్మిస్‌చేసారని ఇపుడు వేసిన పిటిషన్‌లో అందుకే గొగోయ్‌ను ప్రతివాదిగా చేర్చామని చెప్పారు. దాంతో చీఫ్ జస్టిస్ ఈపిటిషన్‌తో రంజన్‌గగోయ్‌కు సంబంధంలేదని ఆయన పేరు తొలగించాలని ఆదేశించారు.

# జిల్లాలో అర్డిఓలుగా పనిచేసి బదిలీపై వెళుతున్న

## ఎన్ఎస్ కె ఖాజావలి, వై. భవానీశంకరి లకు ఆత్మీయ వీడ్కోలు ...

### - జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.

**ఏలూరు, ప్రభాతవార్త :** నిబద్ధత, జవాబుదారీ తనంతో పనిచేస్తే ప్రతి ఉద్యోగికి మంచి గుర్తింపు వస్తుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. ఏలూరు, నూజివీడు డివిజన్ల ఆర్డిఓలుగా విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న ఎన్ఎస్ కె ఖాజావలి, వై. భవానీశంకరి లను సోమవారం కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సభలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్డిఓలు తమ విధి నిర్వహణలో తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. అత్యంత సమర్ధవంతంగా ఎన్నికల నిర్వహణ, ఓర్పు, సహనం, పాజిటివ్ ధృక్పదంతో పనిచేశారని, అలాగే జిల్లాలో ఇటీవల భారీ వర్షాలు, వరదల సమయంలో పునరావాస కార్యక్రమాల అమలులో విజయవాడ వరద బాధితులకు ఆహార ఏర్పాట్లలో ఇరువురు అధికారులు అంకిత భావం,సానుకూల దృక్పథంతో చిత్తశుద్ధితో పనిచేసి సమర్ధవంతమైన పనితీరు కనబరిచి జిల్లా యంత్రాంగానికి మంచి పేరు తీసుకువచ్చారని కలెక్టర్ వారిని అభినందించారు. మంచి అధికారులుగా ప్రజల నుంచి మెప్పు పొంది, ఐ ఎ ఎస్ అధికారులుగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ కె ఖాజావలి, వై. భవానీశంకరి లు తమ విధి నిర్వహణలో చూపిన ప్రతిభ, సమర్ధతలను అభినందించారు. అనంతరం ఎన్ఎస్ కె ఖాజావలి, వై. భవానీశంకరి లను జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్ దుశ్శాలువా, పుష్పగుచ్ఛాలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ కె ఖాజావలి, వై. భవానీశంకరి లు మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో పనిచేయడం మా అదృష్టంగా భావిస్తున్నామని, కలెక్టర్లు,



జాయింట్ కలెక్టర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు తమ విధి నిర్వహణలో ప్రోత్సాహాన్ని అందించారని వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్ఓ డి. పుష్పమణి, ఆర్డిఓ లు అచ్యుత అంబరీష్, కె. అద్దయ్య,వివిధ శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# ఈ పంట నమోదును పరిశీలించిన కలెక్టర్

## - పంట నమోదు తోనే సర్కారు సాయం

**ఉండి: ప్రభాతవార్త :** ఖరీఫ్ ఈ-పంట నమోదును క్షేత్రస్థాయి తనిఖీలతో తప్పులు సరిదిద్దే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు .సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఉండి మండలం పాందువ్వ, ఉప్పులూరు, మహాదేవపట్నంలలో ఈ-పంట నమోదు చేసిన సాగుదారుల వరి పంటలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి సంబంధిత యాప్ నందు నమోదు చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఖరీఫ్ సాగుకు సంబంధించి ఈ-పంట నమోదును రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయడం జరిగిందన్నారు. రైతులు సాగు చేస్తున్న పంట వివరాల నమోదుతోనే పంటసాయం, పంటల భీమా, తదితర ప్రభుత్వ పథకాలు





అందజేయడానికి వీలవుతుందని, ఇందుకు ఇ-పంట నమోదు తప్పనిసరి అన్నారు. రైతులు ఏ పంటను సాగు చేస్తే అదే పంటను నమోదు చేశారా లేదా అని క్షేత్రస్థాయిలో నేడు పరిశీలించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఇప్పటికే ఈ-పంట నమోదు అయిన సాగుదారులు పాందువ్వ లో దవిలి నాగరాజు, ఉప్పులూరులో నిమ్మల చెన్నకేశవరావు, ఓదూరి శ్రీనివాసరావు, మహదేవపట్నం వేగేశ్న సీతారామరాజు, చింతా లక్ష్మీనారాయణ వరి పంట పొలాలను జియో ఫెన్సింగ్ తో క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ సూపర్ చెక్ చేయడం జరిగింది. ఈ-పంట వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వివరాలతో సరిపోల్చి సంబంధిత యాప్ నందు పొలం వద్ద నుండే యాప్ నందు అప్లోడ్ చేసి పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ ఏడి కె.ఏ.ఎస్.ఎస్ శ్రీనివాసరావు, ఏవో సంధ్య, విలేజి అగ్రికల్చర్ అసిస్టెంట్లు, వీఆర్వో, కౌలు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు పునరావృతం కారాదు..

- అర్జీలకు నాణ్యమైన స్పష్టమైన పరిష్కారం చూపాలి
- పరిష్కార తీరు అర్థవంతంగా వుండాలి..
- జిల్లాకలెక్టర్ కె. వెట్రిసెల్వి



**ఏలూరు,సెప్టెంబర్ 30: ప్రభాతవార్త :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ 'పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్' లో వచ్చిన అర్జీలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్ఓ డి. పుష్పమణి, ఆర్డిఓ ఎన్ఎస్ కె ఖాజావలి, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భాస్కరరావు, యం.ముక్కంటిలతో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యమైన పరిష్కారంచూపాలన్నారు. అర్జీదారుల నుంచి స్వీకరించే వినతులపై తక్షణ పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరు కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి అర్జీదారు సంతృప్తిచెందేలా పరిష్కారం ఉండాలని అసంతృప్తితో అర్జీలు రీ ఓపెన్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.



**దివ్యాంగుల వద్దకే కలెక్టర్**

పీజీఆర్ఎస్ వేదిక వద్దకు వెళ్లలేని వృద్ధులు, దివ్యాంగులను కిందనే ప్రత్యేకంగా వీల్ చైర్ లో కూర్చోబెట్టి వారి వద్దకే కలెక్టర్ వచ్చి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులకు సిఫార్సు చేశారు. దివ్యాంగులమని నిరుత్సాహపడకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ప్రత్యేక సహాయ, గుర్తింపును, చేయూతను అందిస్తోందన్నారు.

**అందిన అర్జీలలో కొన్ని...**

తంగెళ్లమూడికి చెందిన చొదిమెళ్ల బాలకృష్ణ తమ ఇంటిస్థలం ఆక్రమణకు గురౌతుందని ఆ స్థలానికి సరిహద్దులు నిర్ణయించి ఆక్రమణను తొలగించాలని కోరుతూ అర్జీ అందజేశారు. పెదపాడు మండలం కలపర్రు గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ ఫిషర్ మేనే సొసైటీని రద్దుపరచి రెవిన్యూ అధికారి వారిచే దర్యాప్తు చేయించి చెరువును కాపాడవల్సిందిగా అర్జీని అందజేశారు. వంగూరు గ్రామానికి చెందిన చలసాని వెంకట సంపత్ కుమార్ తమ కుమారునికి తాతగారు వీలునామ వ్రాసివున్న దానిప్రకారం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఆన్ లైన్ చేయించవల్సిందిగా అర్జీ అందజేశారు. చింతలపూడి మండలం తీగలవంచ కు చెందిన వెంకటేశ్వరరావు తమ భూమిని ఆన్ లైన్ మరియు అడంగల్ నందు నమోదు చేయాలని అర్జీ అందజేశారు. అదే విధంగా హౌసింగ్, ఫీజు రియింబర్స్ మెంట్, పోలీస్ కేసులు, భూమి తగాదాలు, తదితర సమస్యల పై అర్జీలు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ ఏవో నాంచారయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నార

# ఊరు వాడ దసరా శోభ

## - దసరా సెలవులు ఇవ్వడంతో రైళ్లు బస్సులు రద్దీ
## - గ్రామ గ్రామాల్లో అమ్మవారి జాతరలు

**తణుకు (ప్రభాత వార్త) :** చెడుపై మంచి విజయానికి సూచికగా చేసుకునే పండుగ, భారతదేశంతో పాటు, నేపాల్, శ్రీలంక వంటి ఇతర దేశాల్లో సైతం చేసుకునే పండుగ విజయదశమి. మూడో తేదీన ప్రారంభమై పన్నెండున ముగిసే ఈ
దసరా వచ్చిందంటే అమ్మవారి ఆలయాల్లో ఘనంగా తొమ్మిది రోజులు పాటు ఉత్సవాలు జరుగుతూ ఉంటాయి. తొమ్మిది రోజులు పాటు జరిగే ఈ దేవి శరన్నవరాత్రుల కార్యక్రమంలో పశ్చిమ గోదావరి జిల్లాలో పలు దుర్గమ్మ దేవస్థానాలతో పాటు గత కొద్ది సంవత్సరాలుగా వినాయక చవితి మాదిరిగా అమ్మవారి విగ్రహాలను తమ వీధుల్లో నిలబెట్టుకుని దసరా ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ తరహా ఉత్సవాలకు మాత్రం భక్తుల తాకిడి విపరీతంగా ఉంటుంది. అంతేకాకుండా
దసరా వచ్చిందంటే వాహన పూజలు చేస్తూ ఉంటారు వాహనదారులు.

ఆంధ్ర ప్రదేశ్ లోని పశ్చిమ గోదావరి జిల్లా తణుకు రూరల్ పాలంగి గ్రామంలోనూ, పెంటపాడు మండలం ప్రత్తిపాడు, భీమవరం మావుళ్ళమ్మ గుడీ, నిడదవోలు నంగాలమ్మ గుడి, జంగారెడ్డిగూడెం అమ్మవారు గుడి, వీరవాసరంలోనూ దసరా సమయంలో ఏనుగు ఉత్సవాలు జపడం అలవాటు. కొన్ని చోట్ల దసరా మొదటి రోజున ఏనుగుగుడిలో భేతాళుడిని నిలబెడతారు. తొమ్మిది రోజులు భేతాళుడు అమ్మవారి పూజలు నిర్వహిస్తారు. మొదటి రోజునుండి వెదురు కర్రలు, గడ్డి, కొబ్బరిపీచుతో చేసిన ఏనుగును అంబారీతో తయారుచేస్తారు. అలాగే చిన్న ఏనుగును తయారు చేసి అలంకరించి చివరి రోజున ఊరేగింపుగా తీసుకు వెళతారు. ఈ ఊరేగింపులో పిల్లలను ఏనుగు కింద నుండి



దాటిస్తారు. ఈ ఆలయాల్లో దసరా సెలబ్రేషన్స్ అద్భుతంగా ఉంటాయి. పలు అమ్మవారి గుళ్ళలో ప్రతి దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో సరస్వతి అవతారంలో అమ్మవారు దర్శనమిస్తున్నప్పుడు ఆరోజు సామూహిక అక్షరాభ్యాసాల కార్యక్రమం జరుగుతుంది. ఈ తొమ్మిది రోజులు పాటు దసరా శరన్నవరాత్రుల్లో దుర్గ అమ్మవారు వివిధ అవతారాల్లో భక్తులకి దర్శనమిస్తూ ఉంటారు. వారి కోర్కెలు నెరవేరడంతో అమ్మవారికి ఘటాల రూపంలో మొక్కులు స్థానికులు సమర్పిస్తూ ఉంటారు.

దసరా రోజు వేటలతో, ఘటాలతో ఉత్సవం చూసేందుకు కన్నుల పండువగా ఉంటుంది. శ్రీకాకుళం జిల్లా పాలకొండలో ఉన్న కోట దుర్గ అమ్మవారి దసరా మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ ఉంటారు. దసరా తొమ్మిది రోజులు పాటు అమ్మవారిని వివిధ అవతారాల్లో దర్శనమిస్తూ ఉంటారు. ఈ దసరా ముందు అమ్మవారిని నిజరూప దర్శనం ఇస్తుంది. ఈ అమ్మవారి నిజరూప దర్శనం కోసం శ్రీకాకుళం జిల్లాలో ఉన్న వివిధ ప్రాంతాల నుంచి అశేష జనవాహిని తరలి వస్తారు. ఈ శరన్నవరాత్రుల్లో అమ్మవారిని దర్శించుకోవడంతోపాటు కోరికలు తీరిన భక్తులు అమ్మవారికి ఘటాల రూపంలో మొక్కులను తీర్చుకుంటారు.

# మహిళా ప్రాంగణంలో శిక్షణా తరగతులు ప్రారంభం


జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : తడికలపూడిలో గల నందమూరి తారక రామారావు నైపుణ్యాభివృద్ధి మరియు మహిళా సాధికారత కేంద్రం (మహిళా ప్రాంగణం)లో 30 రోజులు మగ్గం వర్కు మరియు బ్యూటిషియన్ కోర్సులకు ఈ నెల 23 వ తేదీ నుంచి శిక్షణ ప్రారంభించడమైందని ఎన్.టి.ఆర్. సియస్.డి అండ్ ఈ డబ్ల్యూ జిల్లా మేనేజర్ బి. రెబెక సామ్యూల్ సోమవారం మీడియాకు తెలిపారు. మొదటి బ్యాచ్‌గా రెండు శిక్షణలకు 30 మంది చొప్పున ఉచితంగా శిక్షణ ఇవ్వటం జరుగుతుందని, శిక్షణ అనంతరం వారికి సర్టిఫికెట్లు కూడా ఇస్తామని తెలిపారు. బ్యూటీషియన్ కోర్సులలో చేరుటకు అక్టోబరు 3ద తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ధరఖాస్తులను మహిళా



ప్రాంగణంలో సమర్పించాలని కోరారు.

# కొత్త టెక్నాలజీస్ తోనే ఉద్యోగ అవకాశాలు!

భీమవరం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త కొత్త టెక్నాలజీస్ ని అధ్యయనం చేస్తేనే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు లభ్యమవుతాయని ప్రముఖ సాఫ్ట్వేర్ సంస్థ నిపుణులు ఆదిత్య సుందర్ విద్యార్థులకు సూచించారు. భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో 10 రోజులపాటు అమెజాన్ వెబ్ సర్వీసెస్( ఏ డబ్ల్యూ ఎస్) క్లౌడ్, దేవాప్స్ టెక్నాలజీల పైన విద్యార్థులకు అందించే శిక్షణను సోమవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీ కృష్ణంరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి సి ఎస్ ఈ హెడ్ డాక్టర్ వి చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హాజరైన సాఫ్ట్వేర్ నిపుణులు ఆదిత్య సుందర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు నూతన టెక్నాలజీస్ , అందుబాటులోకి వస్తున్న ఇన్నోవేషన్స్ కూడా అధ్యయనం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని నొక్కి చెప్పారు. అలా అధ్యయనం చేసిన వారికి మాత్రమే ఉద్యోగ అవకాశాలు





లభ్యమవుతున్నాయని విద్యార్థులు దీనిని గమనించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి వివిధ సాఫ్ట్వేర్ సంస్థలకు చెందిన నిపుణులు జై. పవన్ కళ్యాణ్ తో పాటు పలువురు నిపుణులు హాజరవుతున్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ శివశంకర్, వి. ప్రియదర్శిని, ఎల్ వి శ్రీనివాస్, సిహెచ్ వినోద్ వర్మ, సిఎస్సి అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# అండర్ 17 టెన్నిస్ లో తిమ్మాపురం

## హై స్కూల్ విద్యార్థునుల హవా



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మండలం లోని తిమ్మాపురం హై స్కూల్ విద్యార్థిని లు ఇటీవల గణపవరం బాలుర హై స్కూల్ నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అఫ్ (యస్ జి ఫ్)నిర్వహించిన సాఫ్ట్ టెన్నిస్ అండర్ 17 బాలికల విభాగం లో స్టేట్ మీట్ సెలక్షన్స్ లో తిమ్మాపురం జిల్లా పరిషత్ పాఠశాల కు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థినులు పొనుకు మాటి దివ్య, శ్రీగిరి రాధిక లు స్థానం సంపాదించారు.వీరు నవంబర్ నెల కడప లో జరిగే రాష్ట్రస్థాయి విభాగం లో పోటీపడతారు అని ప్రధానోపాధ్యాయులు కె సూర్యనారాయణ తెలియజేశారు. అలాగే పాఠశాల విద్యార్థులకు చక్కని శిక్షణ ఇచ్చినటువంటి పీడీ గుడి సత్యనారాయణ ని అభినందనందిచారు.అలాగే చక్కని ప్రతిభ కనబరిచిన విద్యార్థినిల కు ఉపాధ్యాయ సిబ్బంది ఇతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# ప్రజా సమస్యల పరిష్కరించటానికి మీ ముందు కాపలాదారుడిగా ఉంటా

## ఎమ్మెల్యే సొంగ రోషన్‌కుమార్

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : సమస్య తెలియగానే వెంటనే రంగంలోకి చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్‌కుమార్ దిగారు. ప్రజలే దేవుళ్ళుగా భావించే ఎమ్మెల్యే కామవరపుకోట మండలంలోని తడికలపూడి పోలీస్‌స్టేషన్ సందర్శించారు. అధికారుల అలసత్వం వహిస్తే సహించేను అంతేగాని సాకులు వద్దు అధికారులు హెచ్చరించారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాలని పోలీసు సిబ్బందికి, అధికారులకు సూచించారు. ఆయన అర్ధరాత్రి నుండి ఉదయం వరకు ప్రభుత్వ అధికారులు చేస్తున్న పరిపాలనపై డేగ కన్నుతో నిశితంగా గమనిస్తూ, సుడిగాలి పర్యటనలు చేస్తూ, ప్రజలకు మేలు జరగాలనే ఉద్దేశ్యంతో పరిపాలనతో వేగం పెంచారు. ఆయన లక్ష్యం ఆశయం ఒక్కటే ప్రజలు అందరూ ఆనందంగా, సంతోషంగా ఉండాలనే లక్ష్యంతో నిర్విరామంగా పని చేస్తున్నారు. ఆదివారం



అర్ధరాత్రి ధర్మాజీగూడెం ఆసుపత్రిని సందర్శించి, ఉదయం అవగానే తడికలపూడి పోలీసుస్టేషన్‌లో ప్రజా సమస్యలను పరిష్కరించమని అధికారులకు ఆదేశాలిస్తున్నారు. ఇదంతా ప్రజలు కోసమే కూటమి ప్రభుత్వం చేస్తున్న పరిపాలనా అని చెప్పకనే చెప్పవచ్చు.



నరసాపురం ఆర్డీవో దాసిరాజును కలిసి అభినందనలు అందజేసిన మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య. ఆరై నానాజీ.
ప్రభాతవార్త నర్సాపురం

# ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా దీపారాధన

పెనుమంట్ర–పెనుమంట్ర : పెనుమంట్ర మండలం నెలమూరు గ్రామంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం కల్తీ నెయ్యి కలిసి అపవిత్రం అయినందుకు పవన్ కళ్యాణ్ 11 రోజులు పాటు చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతు తెలుపుతూ జనసేన మండల అధ్యక్షులు కోయ వెంకట్ కార్తీక్ ఆధ్వర్యంలో రామాలయంలో దీపారాధన కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా స్వామివారిని క్షమించమని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.



# మచ్చలేని మనిషిగా పదవి విరమణ చేయటం అదృష్టం

చాట్రాయి,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త : పంచాయతీరాజ్ శాఖలో 35 సంవత్సరాలు పాటు వివిధ హెూదాలో పనిచేసి మచ్చ లేకుండా పదవి విరమణ పొందటం అదృష్టమని మండల పరిషత్ అధ్యక్షురాలు లంకా నిర్మల అన్నారు. చాట్రాయి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేస్తూ కె. దుర్గాప్రసాద్ పదవి విరమణ చేస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆమె మాట్లాడుతూ ప్రజా సేవే లక్ష్యంగా దుర్గాప్రసాద్ పనిచేశారని చెప్పారు. ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మందపాటి బసవారెడ్డి మాట్లాడుతూ ఎక్కడ పనిచేసిన మాట పడకపోవటం వల్లే నేడు మంచి సత్కారం జరుగుతోందని కొని ఆడారు. కుటుంబ సంక్షేమంతో పాటు ప్రజా సమస్యలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని అందువల్లే ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారని అన్నారు. కార్యాలయంలో అడుగు పెట్టిన దగ్గర నుంచి ప్రజలకుఉత్తమ సేవలు అందించటమే లక్ష్యంగా పనిచేశారని చెప్పారు. ఉద్యోగంలో ఉన్నతాధికారుల నుండి, నాయకుల నుండి ఎన్ని ఒత్తిడిలు ఉన్న ప్రజలపై విసుగు పడకుండ పని చేయడం వల్లే అందరూ ఆయన్ని మెచ్చుకుంటున్నారు అని చెప్పారు. ఉద్యోగం లో ప్రజల మన్ననలు పొందాలంటే ఇంట్లో



ఇల్లాలి సహకారం కూడా అవసరమని అవి ఆయనకి మెండుగా ఉండటం వల్లే కీర్తి ప్రతిష్టలు సంపాదించారని చెప్పారు. ఆయన పదవీ విరమణ తర్వాత సుఖ సంతోషాలతో జీవనం సాగించాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. అదేవిధంగా స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన ఈఓఆర్డి పొట్లూరి మురళీకృష్ణ ను ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఎన్నికల సందర్భంగా చాట్రాయి ఎండిఓ గా విజయవంతంగా బాధ్యతలు నిర్వహించిన మంగ కుమారిని కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు చింతకుంట్ల వెంకటేశ్వరరావు, చల్లగుల్ల జగన్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ దీక్షకు మద్దతుగా జనసేన దీపారాధన



పోడూరు, సెప్టెంబర్30,ప్రభాత వార్త : మండలం వల్లూరు లో గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ వనువులమ్మ అమ్మవారి సన్నిధిలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, కొణిదల పవన్ కళ్యాణ్ చేస్తున్న పాశ్చాత్య దీక్ష కు మద్దత్తుగా ఆచంట నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసైనికులు సమక్షంలో సోమవారం దీపారాధన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆపార్టీ ఉమ్మడి పగో జిల్లా సెక్రెటరీ చిట్టూరి శ్రీనివాస్ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం లో లడ్డు తయారీ లో జరిగిన కల్తీ విధానాలపై జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గత పదిరోజులు గా పాశ్చాత్య దీక్ష చేస్తున్నారని అన్నారు. పవన్ కళ్యాణ్ కు మద్దత్తుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని దేవాలయాల్లలోనూ దీపారాధన చెయ్యాలని పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా ఈ రోజు డిపారాధన చేయడం జరిగిందని తెలిపారు. పవన్ కళ్యాణ్ అన్ని మతాల సంస్కృతీని గౌరవించే గొప్ప మనస్తత్వం కలిగిన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ ఆచంట వైస్ ఎంపీపీ తాళం శ్రీనివాసరావు, వల్లూరు గ్రామ అధ్యక్షులు కడిమి ఉమామహేశ్వరస్వామి, ఆచంట నియోజకవర్గం జనసేన నాయుకులు మండెల శ్రీనివాస్, తోట ఆదినారాయణ, వల్లూరు జనసేనపార్టీ ఉపాధ్యక్షులు యే డిద తేజా విగ్నేష్, పెచ్చేట్టి శ్రీనివాస్, మొదలగువారు పాల్గొన్నారు.

# నేటి తో ముగియనున్న ఈ కే వై సి నమోదు కార్యక్రమం.

అత్తిలి – సెప్టెంబర్ 30 ( ప్రభాత వార్త ):సార్వా ఇ పంట నమోదు కు సంబంధించి ఈ కె వై సి ప్రక్రియ మంగళవారం తో ముగుస్తుందని అత్తిలి మండల వ్యవసాయాధికారిటి .కే . రాజేష్ తెలిపారు. . ఇంకా ఈ కె వై సి చేయించుకోవాల్సిన వారు రైతు భరోసా కేంద్ర ఇంఛార్జి వద్ద ఈ కె వై సి నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ క్రా ప్ నందు ఈ కె వై సి చేయించుకున్న రైతులకు మాత్రమే ధాన్యం అమ్ముటకు, పంట నష్ట పరిహారం,సున్నా వడ్డీ, పంటల భీమా వర్తిస్తాయని తెలిపారు.

## విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక, వైజ్ఞానిక విషయాలను తెలియజెప్పాలి.

## జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి వెల్లడి.

ఉండి. సెప్టెంబర్ 30.ప్రభాతవార్త :విద్యార్థులకు విద్యుత్ తో పాటు సామాజిక వైజ్ఞానిక విషయాలను తెలియజెప్పాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. మండల పరిధిలోని మహదేవపట్నంలోని ఉప్పరగూడెం ఎంపీపీ స్కూల్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంలో క్లాస్ రూమ్ లు, వంటశాల, పరిసరాలను జిల్లా కలెక్టరు పరిశీలించారు. వంట పదార్థాల స్టాకు, రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి వంట పదార్థాలను రుచి చూశారు. భోజనం సమయానికి పెడుతున్నారా, ఆహార పదార్థాలు రుచిగా ఉంటున్నాయా అని కలెక్టరు ఆరాతీశారు. బాగుంటున్నాయని విద్యార్థులు బదులు ఇవ్వడం జరిగింది. క్లాస్ రూమ్ కి వెళ్ళి ఉపాధ్యాయులు పాఠాలు ఎలా చెబుతున్నారు, అర్థం అవుతుందా అని అడిగి, కొన్ని ప్రశ్నలు వేసి జిల్లా కలెక్టరు సమాధానం రాబట్టారు. బాగా చదువుకుని ఉన్నత విద్యను అభ్యసించి ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. పాఠశాలలో ఏటువంటి ఇబ్బందులు ఉన్నను తక్షణం ఉన్నతాధికారులకు తెలియజేయాలని, అప్పుడే సమస్యను పరిష్కారం చేయుటకు అవకాశం కలుగుతుందన్నారు. పాఠశాల గార్డెన్ నిర్వహణ, మధ్యాహ్నం భోజనం పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం అంగనవాడి కేంద్రాన్ని పరిశీలించారు. ఎంతమంది చిన్నారులు వస్తున్నారు. వారికి ఆహారం మెనూ ప్రకారం



అందజేస్తున్నారా అని ప్రశ్నించారు. చిన్నారులకు కొన్ని వస్తువులు చూపించి వాటి పేర్లను చెప్పించడం జరిగింది. చిన్నారులకు అవగాహన కలిగేలా ఓర్పుగా ప్రతి విషయాన్ని వివరించాలని సూచించారు. అనంతరం ఆ గ్రామ ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్తను పంచాయతీ బండి వచ్చినప్పుడు అప్పగించాలని ఎక్కడపడితే అక్కడ చెత్త వేయవద్దని సూచించారు. పాఠశాల తనిఖీ సందర్భంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కలిదిండి రవికుమార్ వర్మ, ఉపాధ్యాయురాలు బొక్కా సుమలత, స్థానిక నాయకులు సీతారామరాజు, వీఆర్వో చిన్నారావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ నందన్, పంచాయతీ సెక్రటరీ, తదితరులు ఉన్నారు.

## మీకోసం అర్జీలను భాధ్యతతో పారష్కరించాలి :జె.సి. రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :మీకోసం ద్వారా వచ్చే అర్జీలను అత్యంత బాధ్యతతో పరిశీలించి అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా జాయింట్ కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం మీకోసం సమావేశ మందిరంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ జె.ఉదయ భాస్కరరావు, డ్వామా పిడి డా.కె.సి.హెచ్. అప్పారావు అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టరు మాట్లాడుతూ మీకోసం ఫిర్యాదులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. పి జి ఆర్ ఎస్ లో అందిన ఫిర్యాదులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అధికారులు ఆదేశించారు. అర్జీదారుడు అందించిన ఫిర్యాదును సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. మండల స్థాయి అధికారులు ఇచ్చిన రిపోర్టును బట్టి అర్జీదారుడు నిరుత్సాహపడకుండా చూడాలని జిల్లా అధికారులకు సూచించారు. సమస్య ఎంతటి జటిలమైనది అయినా అర్జిదారుని పిలిపించుకుని మాటలాడి ఎందుకు సమస్యను



పరిష్కరించలేకపోతున్నది అర్థమయ్యేలా వివరిస్తే సమస్య పరిష్కారం అయ్యేది, అవనిది అతనికి ఒక అవగాహన కలుగుతుందని అన్నారు. సమస్యల పరిష్కారమునకు అధికారులు ప్రతిరోజు సమయం ప్రతి అధికారి వారి పరిధిలోని ఎలాంటి అర్జీలు పెండింగ్లో ఉన్నాయో చూచుకోవాలని చెప్పారు. నిర్ణీత గడువు లోపుగా తప్పక పరిష్కారం చూపలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈరోజు జిల్లా నలుమూలల నుండి 164 ఫిర్యాదులను అర్జీదారుల నుండి స్వీకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జె. ఉదయ భాస్కరరావు, డ్వామా పిడి డా.కె.సి హెచ్ అప్పారావు, వయో వృద్ధుల అప్పిలేట్ ట్రిబ్యునల్ మేళం దుర్గా ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొరుటూరులో భూ వివాదం


జీలుగుమిల్లి–ప్రభాతవార్త : మండలంలోని కొరుటూరులో సోమవారం భూవివాదం చోటుచేసుకుంది. వివరాలు ప్రకారం పోలవరం నిర్వసిత గ్రామమైన కొరుటూరు గ్రామస్తులకు ప్రభుత్వం సర్వే నెం 221,222,223,224,225 వగైరాలో 280 ఎకరాలు ప్రభుత్వం భూమికి భూమి పంపిణీ చేసింది. అయితే ఈ భూమిపై తమకే హక్కులు ఉన్నాయని, ఈ భూమిని తామే సాగు చేస్తున్నామని, హైకోర్టు ఆర్డర్ కూడా ఉందంటే స్థానిక గిరిజనులు నిర్వాసితులకు ఇచ్చిన భూమిలోకి వచ్చి పామాయిల్ మొక్కలను పీకి వేసి, డ్రిప్పు పైపులను నరికి వేశారు. ఈ సంఘటనపై సోమవారం స్థానిక తాసిల్దార్ సందీప్ గౌడ్ ఇరువర్గాలతో చర్చలు జరిపారు. స్థానిక గిరిజనులకు ఉన్నా హక్కు పత్రాలు ఏమైనా ఉంటే తీసుకొని మంగళవారం కార్యాలయానికి రావాలని సూచించారు. ఇందుకు అంగీకరించిన స్థానిక గిరిజనులు వెనుతిరిగి వెళ్ళిపోయారు. పంట పాడు చేస్తారని వచ్చిన గిరిజనుల వెను తిరగడంతో ప్రభుత్వ యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది.



# పెన్షన్ పంపిణి లో పాల్గొననున్న ఎమ్మెల్యే.


అత్తిలి – సెప్టెంబర్ 30 ( ప్రభాత వార్త ):తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మంగళవారం నియోజకవర్గం లో పెన్షన్ పంపిణీ కార్యక్రమాలలో పాల్గొంటారని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వారు తెలిపారు. ఇరగవరం మండలం గోటేరు గ్రామం లో ,7.00 గంటలకు అత్తిలి మండలం కే. ఎస్. గట్టు గ్రామంలో 7.45 గంటల కు పెన్షన్ ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

## సీనియర్ పాత్రికేయులు మోతిలాల్ మృతి



పోడూరు–ప్రభాతవార్త : అడ్వకేట్, సీనియర్ పాత్రికేయులు, నేలపాటి మోతిలాల్ (53) రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. మోతిలాల్ హఠాన్మరణం చెందారన్న వార్త తెలియగానే పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మోతిలాల్ మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు. పాత్రికేయుడుగా, అడ్వకేట్ గా ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయము అని అన్నారు. మోతిలాల్ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పాలకులు రూరల్ ట్రాన్స్-కో ఏ ఈగా శ్రీనివాసరావు నియామకం



పోడూరు (పాలకొల్లు )–ప్రభాతవార్త : పాలకొల్లు రూరల్ విద్యుత్ శాఖ రూరల్ అసిస్టెంట్ ఇంజనీర్ గా శ్రీలంక శ్రీనివాసరావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. వీరికి విద్యుత్ శాఖ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## ఏలూరు ఆర్డీవో గా బాధ్యతలు చేపట్టిన యం. అచ్యుత అంబరీష్....



ఏలూరు, సెప్టెంబరు, 30: ప్రభాతవార్త :ఏలూరు డివిజన్ ఆర్డిఓగా నియమితులైన యం. అచ్యుత అంబరీష్ సోమవారం ఏలూరు ఆర్డిఓగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వారిని మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏలూరు డివిజన్ ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన యం. అచ్యుత అంబరీష్ కు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆర్డీవో అచ్యుత అంబరీష్ జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్ఓ డి. పుష్పమణి వారిని కలిసి పూల మొక్కలను అందజేశారు.

## ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలసిన మున్సిపల్ కమీషనర్ పావని



జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త :చింతలపూడి నగర పంచాయతీ మున్సిపల్ కమీషనర్ డి.పావని సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆరోగ్యం కోసం స్వచ్ఛత పాటించాలని చీపుర పట్టించిన భీమవరం సెయింట్ మేరీస్ హాస్పటల్



భీమవరం సెప్టెంబర్ 30 ప్రభాత వార్త : మన పరిశుభ్రత స్వచ్ఛమైన ఆరోగ్యానికీ బాసటగా నిలుస్తుందని, నీరు గాలి పరిసరాల పరిశుభ్రత సంపూర్ణ ఆరోగ్యానికి హేతువులని, కాలుష్య రహిత సమాజం మనందరి చేతుల్లోనే ఉందని భీమవరం సెయింట్ మేరీస్ హాస్పటల్ మెడికల్ ఆఫీసర్ డా సిహెచ్ తేజ వర్ధన్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, సెయింట్ మేరీస్ హాస్పటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఆసుపత్రి ఆవరణలో చీపుర పట్టుకుని శుభ్రం చేశారు. తేజ వర్ధన్ మాట్లాడుతూ ఆసుపత్రి ప్రాంగణాన్ని ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీ ఆరోగ్యం కోసం స్వచ్ఛత పాటించాలని అన్నారు. ఆసుపత్రి వైద్యులు డా కే సింధు, డా గ్రాజియాలోబో, డా సిమిలి సీసీ, డా పద్మ మాట్లాడుతూ మన ఆరోగ్య భద్రత పరిశుభ్రత లోనే ఉందని , స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలతోపాటు మేము భాగస్వాములు కావడం ఆనందంగా ఉందని అన్నారు.

# ఉపాధ్యాయునిగా పదవీ విరమణ



నిడమర్రుప్రభాతవార్త : నిడమర్రు మండలం బాబాయి పాలెం మండల ప్రజా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పదవీ విరమణగత 35 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తినే దైవంగా భావించి విధినిర్వహణ లో అంకిత భావంతో పనిచేసి ప్రధానోపాధ్యాయులుగా సోమవారం ఉద్యోగవిరమణ చేయుచున్న బావాయిపాలెం ప్రధానోపాధ్యాయులు. కె.హరనాధ్ ని సన్మాని చడంఏపీ టి ఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్ కె రంగవల్ల నిమ్మల జయ ప్రకాష్ నారాయణ నిడమర్రు మండలం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఐ ఎస్ వి వి ప్రసాద్ ఎన్ . కొండయ్య ఏపీ టి ఫ్ బాధ్యులు కృష్ణకుమార్ ఎం . వెంకటరత్నం . రాము కె . రామకృష్ణ మదా వెంకటరత్న ఇతర సభ్యులు పాల్గొనడం జరిగినది

# జాబ్‌మేళాలో 38మంది ఎంపిక

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సిడాప్, జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఎన్.ఎ.సి. జంగారెడ్డిగూడెం నందు సోమవారం నిర్వహించిన జాబ్‌మేళలో 38 మంది అభ్యర్థులు వివిధ కొలువులకు ఎంపికయ్యారని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఎ.కృష్ణారెడ్డి తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఎన్.ఎస్.ఎస్. (అరబిందో ఫార్మా) అపోలో ఫార్మాసిస్, ఎయిర్టెల్ పేమెంటు బ్యాంకుల కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి కె. ప్రవీణ్, ఎన్.ఎ.సి ఎ.డి. ఎం. వసంతరావు, వై.పీ. ప్రవీణ్, కో ఆర్డినేటర్ నాగరాజు, రామకృష్ణ, సత్యనారాయణ పాల్గొన్నారు.



# పారిజాతగిరిలో ఘనంగా ముగిసిన పవిత్రోత్సవాలు

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న పవిత్రోత్సవ కార్యక్రమాలు సోమవారం జరిగిన పూర్ణాహుతి, శాంతి కల్యాణ మహెూత్సవంతో ఘనంగా ముగిశాయి. ఆలయంలో విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనం అనంతరం యాగశాలలో హెూమ కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం ఆలయంలోని దేవతామూర్తుల కుపవిత్ర అవరోహణ గావించి పవిత్రములతో ఆలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసునికి శాంతి కల్యాణ మహెూత్సవాన్ని ఆలయ ప్రధాన నల్లూరు రవికుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో యజ్ఞ బ్రహ్మ పానంగిపల్లి సత్య పవన్ కుమార్ ఆచార్యులు, శ్రీ వైఖానసాగమయుక్తంగా వైభవంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని నిర్వహించిన ఋత్వికులను ఆలయ అధికారులు ఘనంగా సన్మానించారు. వైదిక కార్యక్రమాలను అర్చకులు ఋషికేష్, కుమారాచార్యులు, రాఘవాచార్యులు నిర్వహించారు. కార్యక్రమ ఏర్పాట్లను కార్యనిర్వహణ అధికారి మాణికల రాంబాబు పర్యవేక్షించారు.

# పింఛన్ల పంపిణీ సజావుగా జరగాలి: కలెక్టర్ నాగరాణి



భీమవరం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :అక్టోబరు ఒకటవ తేదీన పింఛన్ల పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగేందుకు అవసరమైన చర్యలు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. అక్టోబర్ మొదటి తేదీన పింఛన్లను సజావుగా పంపిణీ చేసేందుకు వారి పరిధిలోని లబ్ధిదారుల జాబితా ప్రకారం రూట్ మ్యాప్ ను రూపొందించుకొని ప్రణాళికబద్ధంగా పంపిణీ చేపట్టాలన్నారు. ఎలాంటి గందరగోళానికి గురికాకుండా ఉండేందుకు పంపిణీకి ముందు రోజే బ్యాంకుల నుంచి నగదును విత్ డ్రా చేసుకుని సిద్ధంగా ఉంచామన్నారు. బయట ప్రాంతాలలో ఉంటున్న లబ్ధిదారులకు ముందుగానే ఫోన్ ద్వారా సిబ్బంది సమాచారాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ఉదయం నాలుగు గంటల నుంచే పింఛన్ల పంపిణీ చేపట్టి ఉదయం 10 గంటల్లోపు పూర్తి చేయాలని, సిబ్బందిని అప్రమత్తం చేసేందుకు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు వారి పరిధిలో కంట్రోల్ రూమ్ లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు.

# సేవాభావంతో ఉండాలి

## – ఆర్డీవో రాజు





ప్రభాతవార్త నరసాపురం: ప్రతి ఒక్కరూ సేవాభావంతో ఉండాలని నరసాపురం ఆర్డీవో డి రాజు అన్నారు. సోమవారం నరసాపురం మండలం రుస్తుంబాద గ్రామంలోని లెప్రసి కాలనీలో పేదలకు నర్సాపురం రెవెన్యూ డివిజనల్ అధికారిగా బాధ్యతలు తీసుకున్న రాజు పుట్టిన రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి స్వయంగా వడ్డించారు. బర్త్ డే కేకుని కట్ చేసి అందరికీ పంచారు. తనతో పాటు తన కుటుంబ సభ్యుల పుట్టినరోజు వేడుకలను ఈ కాలనీ వాసుల సమక్షంలో జరుపుకోవడం, వివిధ రూపాల్లో వారికి సేవలు అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గతంలో శిథిలావస్థకు చేరిన ఈ కాలనీ అభివృద్ధికి తనవంతు కృషి చేశానని అన్నారు. అదేవిదంగా వారి జీవన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని 35 కేజీల బియ్యం రేషన్ కార్డులను గతంలో మంజూరు చేశామని, వీరి సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇచ్చేవాడినని రాజు అన్నారు. భవిష్యత్తులో కూడా మరింత సేవలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు భావన నూకరాజు, ఆదరణ ట్రస్ట్ చైర్మన్ కృష్ణ భగవాన్, సీనియర్ జర్నలిస్టులు వార్త గోపి, దాసరి శ్రీను, మైలబత్తుల విజయ్ కుమార్, , మైలబత్తుల ప్రభాకర్, నల్లి ప్రసాద్, ఆరోగ్య వర్షిణి సంస్థ నాగిడి రాంబాబు, రావూరి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# వడలిలో.., స్వచ్ఛతా – హీ–సేవ ర్యాలీ




పోడూరు,(పెనుగొండ)సెప్టెంబర్ 30,ప్రభాతవార్త: పెనుగొండ మండలం వడలి గ్రామపంచాయతీ పరిధిలో స్వచ్ఛతా-హి-సేవ-2024 సర్పంచ్ కానాని విజయలక్ష్మి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధం, తడి చెత్త – పొడి చెత్త సేకరణ, వేరు చేయుట, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన ర్యాలీ జరిగింది. అనంతరం జాంపేట రామాలయం వద్ద, పిట్టల వేమవరం రోడ్డు రామాలయం వద్ద మానవహారం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి పి ఏ. రామకృష్ణ స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యవర్గ సభ్యులు మేక శివయ్య , చలుమూరి పార్వతి, గ్రామ టిడిపి అధ్యక్షులు ఉప్పలపాటి చంటి, గ్రామ మాజీ సర్పంచ్ అంగర వరప్రసాద్, కూటమి నాయకులు, పంచాయితీ సిబ్బంది సచివాలయం సిబ్బంది ఆరోగ్య సిబ్బంది, డ్వాక్రా సిబ్బంది, డ్వాక్రా మహిళలు, ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# గర్భిణీలు బాలింతలతో సదస్సు



అత్తిలి – సెప్టెంబర్ 30 ( ప్రభాత వార్త ):అత్తిలి సెక్టార్ పరిధిలో అత్తిలి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పోషణ్ మహ లో భాగంగా గర్భవతులు, బాలింతలకు తణుకు సి.డి.పి.ఓ ప్రమోదిని కుమారి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు.అంగన్వాడి కేంద్రాల నుండి పౌష్టికాహారాన్ని గర్భిణీలు, బాలింతలు క్రమం తప్పకుండా తీసుకోవాలని, తల్లి బిడ్డ రక్తహీనత లేకుండా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దారు దశిక వంశీ తెలిపారు .మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలను క్రమంగా తప్పకుండ అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని సిడిపిఓ ప్రమోదిని కుమారి తెలిపారు. అంగన్వాడి భవనాల మంజూరు ,వాటి సమస్యల పై ఎప్పటికప్పుడు తమకు తెలియజేయాలని టిడిపి మండల అధ్యక్షులు ఆనాల ఆదినారాయణ రావు,పట్టణ టిడిపి అధ్యక్షులు పూతినిడి శ్రీనివాసరావు కోరారు. .20 మంది గర్భిణీలకు సీమంతల నిమిత్తం చీరలు ,జాకెట్లు, పండ్లు ,పువ్వులు అత్తిలి మండల జనసేన పార్టీ అధ్యక్షులు దాసం ప్రసాద్ అందజేశారు. అనంతరం నాయకులచే సీమంతం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంటా విజేత, బిజెపి నాయకులు అయినంపూడి శ్రీదేవి,జనసేన నాయకులు దిరిసాల వెంకట్ , అత్తిలి సెక్టార్ సూపర్వైజర్ కె కుమారి ,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రభాతవార్తకు విలేకరులు కావలెను**

తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో విలేకరులుగా పని చేయుటకు ఈదిగువ సెంటర్లలో అనుభవం ఆసక్తి ఉన్నవారు ప్రభాతవార్త విలేకరిగా పనిచేయుటకు కావలెను. ఏలూరు, తాడేపల్లిగూడెం, ఆచంట , పెనుగొండ, పెదవేగి, భీమడోలు, గణపవరం , ఆకివీడు,పోలవరం, చింతలపూడి, లింగపాలెం, మొగల్తూరు, బుట్టాయిగూడెం , దెందులూరు, పెంటపాడు, కామవరపు కోట మండలాలుకు పట్టణాలకు. ఖాళీగా ఉన్న సెంటర్లలో పనిచేయుటకు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కాంటాక్ట్ నెంబర్: 9440374577

1-10-TERA PAGE 8:1-10-TERA PAGE 8.qxd 9/30/2024 8:40 PM Page 1



# ప్రేక్షకుల్ని ఆకట్టుకునే మూవీ 'కలి'

యంగ్ హీరోలు ప్రిన్స్, నరేష్ అగస్త్య నటిస్తున్న సినిమా కలి. ఈచిత్రాన్ని ప్రముఖ కథా రచయిత కె.రాఘవేంద్ర రెడ్డి సమర్పణలో రుద్ర క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. శివ శేషు దర్శకత్వం వహిస్తున్నారు. లీలా గౌతమ్ వర్మనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్ కథతో తెరకెక్కిన ఈ సినిమా అక్టోబర్ 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈనేపథ్యంలో చిత్ర విశేషాలను తన ఇంటర్వ్యూలో తెలిపారు దర్శకుడు శివ శేషు. చిన్నప్పటి నుంచి సాహిత్య చదవడం, రచనలు చేయడం అలవాటు. స్క్రిప్ట్ బాగా రాస్తాను. దర్శకుడు కావాలన్నది నా కోరిక. కొంతకాలం బిజినెస్ చేశాను. కానీ తిరిగి నేను ఇష్టపడే చిత్ర పరిశ్రమకే వచ్చాను అన్నారు. లాక్ డౌన్ టైమ్‌లో కలి పేరుతో స్క్రిప్ట్ రెడీ చేశాను. ప్రిన్స్‌కు చెబితే చాలా బాగుంది చేద్దామని అన్నారు. రుద్ర క్రియేషన్స్ బ్యానర్‌పై గౌతమ్ వర్మ ప్రొడ్యూస్ చేసేందుకు ముందుకొచ్చారు. అలా మా కలి మూవీ మొదలైంది. అయితే ప్రారంభంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నాం. జగపతి బాబుని ఓ క్యారెక్టర్‌కు అనుకున్నాం. అయితే మూవీ ప్రొడక్షన్‌కు జగపతి బాబు కాస్టింగ్ సెట్ కాలేదు. దాంతో నరేష్ అగస్త్యకు ఈ కాన్సెప్ట్ చెప్పాను ఆయనకు బాగా నచ్చి మూవీలో నటించారు. కలి కథ సిద్ధమయ్యాక యేడాదిన్నర ప్రీ ప్రొడక్షన్, కాస్టింగ్‌కు టైమ్ పట్టింది.



ఈ సినిమా ఒక లొకేషన్‌లో జరుగుతుంది. ఫిలింసిటీలో సెట్ వేశాం. మా సినిమా పనిచేసిన కాస్ట్ అండ్ క్రూ టీమ్ అంతా యంగ్ బ్యాచ్. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు ఆత్మహత్యలు పరిష్కారం కాదు అనే అంశాన్ని మా మూవీలో చెబుతున్నాం. ఓ సర్వే ప్రకారం ప్రపంచం లో 70శాతం మంది ఏదో ఒక సందర్భంలో ఆత్మహత్య ఆలోచన చేస్తున్నారు. కలి చిత్రంలో ప్రిన్స్ చేసిన శివరామ్ క్యారెక్టర్ చాలా మంచి వ్యక్తం. అతని మంచితనం వల్ల ఎన్నో ఇబ్బం దులు ఎదుర్కొంటాడు. మెత్తగా ఉండే వాడిని సొసైటీ ఆడుకుంటుంది. అలా అతి మంచితనంతో ఉన్న శివరామ్ సమస్యల వల్ల ఆత్మహత్య చేసుకోవాలని అనుకుంటాడు. ఆ సమయంలో అతని ఇంటికి ఓ అపరిచిత వ్యక్తి వస్తాడు. ఈ క్యారెక్టర్ నరేష్ అగస్త్య చేశాడు. అతను వచ్చాక శివరామ్ లైఫ్‌లో జరిగిన ఘటనలు ఏంటి అనేది ఈ చిత్ర కథాంశం.

# 80% రికవరీ సాధించిన 'దేవర'

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటించిన చిత్రం దేవర. కొరటాల శివ దర్శకత్వం వహించారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె నిర్మించిన ఈ మూవీ సెప్టెంబర్ 27న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ అయింది. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటించిన ఈ చిత్రంలో బాలీవుడ్ వెర్సటైల్ స్టార్ సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడి పాత్రలో నటించారు. భారీ అంచనాలతో విడుదలైన దేవర చిత్రం బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్‌చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా భారీఎత్తున విడుదలైన ఈచిత్రం తొలి రోజున రూ.172 కోట్ల వసూళ్లను సాధించింది. అదే స్పీడుని కొనసాగిస్తోంది. ఈ వారాంతం ముగిసే వరకు అంటే ముడు రోజుల్లోనే రూ.304 కోట్లు గ్రాస్‌కలెక్షన్స్‌ను సాధించడం విశేషం. ఇప్పటి వరకు వచ్చిన కలెక్షన్స్ చూస్తుంటే 80శాతం రికవరీఅయ్యింది. తెలుగు రాష్ట్రాల్లో దేవర మూవీ బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాల్లో రూ.87.69 షేర్ కలెక్షన్స్ సాధించింది. అలాగే హిందీలోనూ చక్కటి వసూళ్లు వస్తున్నాయి. నార్త్ బెల్ట్‌లో దేవర సినిమా కలెక్షన్స్ నెమ్మదిగా పెరుగుతూ వస్తున్నాయి. హ్యూజ్ ఎక్స్‌పెక్టేషన్స్‌తో ప్రారంభమైన ఈ సినిమా అదే జోరుని కొనసాగిస్తోంది. నాలుగో రోజు కూడా థియేటర్స్ అన్నీ హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో కొన సాగుతుండడం విశేషం. దేవర సినిమాకు ప్రేక్షకుల నుంచి ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వస్తోంది. సోషల్ మీడియాలో సినిమాను అద్భుతమని ప్రశంసిస్తూ రివ్యూస్ పోస్ట్ చేస్తున్నారు ఆడియన్స్. సముద్ర తీర నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాలో మేజర్ అంశాలతో పాటు భయం లేని వారియర్స్ చుట్టూ చెప్పిన కథ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఎన్టీఆర్ హీరోగా నటించిన ఈ చిత్రంలో జాన్వీ కపూర్, సైఫ్ అలీఖాన్‌లతో పాటు ప్రకాష్ రాజ్, శ్రీకాంత్, షైన్ టామ్ చాకో, అజయ్, గెటప్ శీను తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా, ఆర్. రత్నవేలు సినిమాటోగ్రాఫర్‌గా, సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైనర్‌గా, అనిరుద్ సంగీత దర్శకుడిగా వర్క్ చేశారు. దేవర సినిమా తెలుగుతో పాటు తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లోనూ రిలీజ్ అయ్యింది.



# సాయి దుర్గ తేజ్ రూ.5లక్షల విరాళం

మరోసారి తన మంచి మనసు చాటుకున్నారు సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్. చిన్నారి గుండెలకు తన వంతు భరోసా కల్పించారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ఫ్యూర్ లిటిల్ హార్ట్స్ ఫౌండేషన్ హైదరాబాద్ బంజారాహిల్స్ రెయిన్ బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు సాయి దుర్గ తేజ్. చిన్నారుల్లో హృదయ సంబంధ సమస్యలకు చికిత్స అందించేందుకు ఫ్యూర్ లిటిల్ హార్ట్స్ ఫౌండేషన్ చేస్తున్న ప్రయత్నాన్ని సాయి దుర్గ తేజ్ అభినందించారు. ఈ సంస్థకు తన వంతుగా 5 లక్షల రూపాయల విరాళాన్ని అందించారు. మనమంతా కలిసి పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్తును సృష్టిద్దామంటూ పిలుపునిచ్చారు సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్. ఆయన మంచి మనసును రెయిన్‌బో చిల్డ్రన్ హాస్పిటల్ వైద్యులు, ఫ్యూర్ లిటిల్ హార్ట్స్ ఫౌండేషన్ నిర్వాహకులు ప్రశంసించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే సాయి దుర్గతేజ్, ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు, వరదలతో ఇబ్బందిపడిన తెలుగు ప్రజలను ఆదుకునేందుకు తన వంతుగా 20 లక్షల రూపాయల విరాళాన్ని అందించారు. అలాగే విజయవాడలో పర్యటించి అమ్మ అనాథాశ్రమానికి 2 లక్ష రూపాయలు, ఇతర సేవా సంస్థలకు 3 లక్షల రూపాయలు విరాళం అందచేశారు. తనకు వీలైనంత సేవా కార్యక్రమాలు చేస్తూ అవసరంలో ఉన్న వారికి అండగా నిలబడుతూ రియల్ హీరో అనిపించుకున్నారు సాయి దుర్గ తేజ్.



# 'తండేల్' వెయ్యి మంది ఆర్టిస్టులతో సాంగ్ షూట్

యువ సామ్రాట్ నాగ చైతన్య మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ తండేల్. చందూ మొండేటి దర్శకత్వంలో అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాస్ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా డి.మత్స్యలేశం గ్రామంలో జరిగిన నిజ జీవిత సంఘటనల ఆధారంగా రూపొందిస్తున్నారు. నిజమైన సంఘటనలే అయినప్పటికీ, ఇద్దరు ప్రేమికుల మధ్య వారి జీవితాల్లో జరిగిన ఎమోషన్స్, ఇన్సిడెన్స్ చాలా గ్రిప్పింగ్‌గా ఫిక్షనల్ స్టోరీ కంటే థ్రిల్లింగ్‌గా ఉండబోతున్నాయి. శైవ క్షేత్రం దక్షిణ కాశీగా పేరు గాంచిన పురాతన శివాలయం శ్రీకాకుళంలోని శ్రీ ముఖలింగం. ఇక్కడ మహాశివరాత్రి ఉత్సవాల్లో అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. దీని స్ఫూర్తితో, టీమ్ సినిమా కోసం అద్భుతమైన, మునుపెన్నడూ చూడని శివరాత్రి పాటను చిత్రీకరించింది. మ్యాసీవ్ సెట్స్, హై ప్రొడక్షన్ వాల్యూస్‌లో అద్భుతమైన శివరాత్రిని గ్రాండ్‌గా స్కేల్‌లో షూట్ చేశారు. దేవి శ్రీ ప్రసద్ ఒక టైమ్‌లెస్ క్లాసిక్ సాంగ్‌ని కంపోజ్ చేశారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేసిన ఈ సాంగ్‌లో నాగ చైతన్య,సాయి పల్లవి, వేలాది మంది డ్యాన్సర్‌లతో కలిసి అద్భుతంగా అలరించారు. ఈ శివరాత్రి పాట ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్‌లతో నాగ చైతన్య కెరీర్‌లో స్పెషల్ సాంగ్స్‌లో ఒకటిగా ఉండబోతోంది. ఈ అద్భుతమైన శివరాత్రి పాటను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సాంగ్ షూట్ నుంచి రెండు పోస్టర్లను మేకర్స్ విడుదల చేశారు. నాగ చైతన్య, సాయి పల్లవి ఇద్దరూ డ్యాన్సర్లతో పాటు డ్యాన్స్ చేస్తూ సంప్రదాయ దుస్తులలో కనిపించారు. పోస్టర్లు హై ప్రొడక్షన్ వాల్యూస్, గ్రాండ్ స్కేల్‌ని ప్రజెంట్ చేశాయి. ఈ చిత్రానికి నేషనల్ అవార్డ్ విన్నింగ్ కంపోజర్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. పామ్‌దత్ సినిమాటోగ్రాఫర్, నేషనల్ అవార్డ్ విన్నర్ నవీన్ నూలి ఎడిటర్. శ్రీ నాగేంద్ర తంగాల ఆర్ట్ డిపార్ట్‌మెంట్‌ని నిర్వహిస్తున్నారు. తండేల్ మూవీ పాన్ ఇండియాలో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.



# 'మా' సభ్యులందరికీ ఫ్రీ హెల్త్ చెకప్ క్యాంప్..

మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ సభ్యులందరికీ కూడా ఫ్రీ మాస్టర్ హెల్త్ చెకప్ క్యాంప్‌ను నిర్వహించారు. మా ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ విష్ణు మంచు, వైస్ ప్రెసిడెంట్ మాదాల రవి ఈ హెల్త్ క్యాంప్‌ను జివికె హెల్త్ హబ్ ద్వారా ఏర్పాటు చేశారు. ఈ ఫ్రీ హెల్త్ చెకప్‌లో 'మా' సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం మీడియాతో విష్ణు మంచు మాట్లాడుతూ, డా.శాస్త్రికి, జివికె హెల్త్ హబ్‌కు థాంక్స్. మా సభ్యులందరికీ ఫ్రీ హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. ఉదయం 7 గంటల నుంచి హెల్త్ క్యాంప్ ప్రారంభమైంది. వేల ఖర్చుతో కూడుకున్న ఈ హెల్త్ చెకప్‌ను ఫ్రీగా అందిస్తున్నందుకు థాంక్స్. ఇది ఇకపై ఇలా కొనసాగాలని కోరుకుంటున్నాను అని అన్నారు. మాదాల రవి మాట్లాడుతూ జివికె హెల్త్ హబ్‌తో కలిసి మాస్టర్ చెకప్‌ను గ్రాండ్‌గా నిర్వహిస్తున్నాం. మా అధ్యక్షుడు విష్ణు మంచు మాసభ్యుల ఆరోగ్యానికి ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తుంటారు. ఇది మాఆధ్వర్యంలో నాలుగో హెల్త్ క్యాంప్. మా సభ్యుల ఆరోగ్యం, సంక్షేమం కోసం హెల్త్ కార్డులను జారీ చేశాం. వాటిని అందరూ వినియోగించుకోవాలి.



దేశంలో అత్యవసర సేవల విషయంలో జివికె సంస్థ చేస్తున్న కృషి అందరికీ తెలిసిందే. మా సభ్యుల కోసం ఇలా హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేసేందుకు సాయం చేసిన జివికెకి థాంక్స్ అని అన్నారు. శివ బాలాజీ మాట్లాడుతూ, మా ఆధ్వర్యంలో ఇది నాలుగో ఫ్రీ హెల్త్ క్యాంప్. జివికె హెల్త్ హబ్ ద్వారా ఇది చాలా సక్సెస్ ఫుల్‌గా జరిగింది. అందరికీ థాంక్స్ అని అన్నారు. డా.శాస్త్రి మాట్లాడుతూ, వరల్డ్ హార్ట్ డే. హార్ట్ ఎటాక్‌లు రాకుండా నిరోధించాలి. డైట్, హెల్త్ పట్ల అందరూ అవగాహనతో ఉండాలి. ఒత్తిడిని తగ్గించుకోవాలి. ఆర్టిస్టులకి ఎక్కువగా స్ట్రెస్ ఉంటుంది. అందుకే వీరి కోసం స్పెషల్‌గా మాస్టర్ చెకప్ చేస్తున్నాం. తగినంత నిద్ర, స్పిరిట్యువల్ హెల్త్ కూడా చూసుకోవాలని అన్నారు.



సమంత నయా లుక్

# 'శ్వాగ్' ట్రైలర్ రిలీజ్

కంటెంట్ కింగ్ శ్రీవిష్ణు, ట్యాలెంటెడ్ డైరెక్టర్ హసిత్ గోలి రాజ రాజ చోర' బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత యూనిక్ ఎంటర్‌టైనర్ శ్వాగ్‌తో అలరించడానికి రెడీ అయ్యారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మరో 4 రోజుల్లో సినిమా విడుదలకు సిద్ధమవుతుండగా, మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. 1551 నుంచి మగవాడి ప్రయాణం అంటూ ట్రైలర్ ప్రారంభమవుతుంది. స్వాగనిక రాజవంశంలో ప్రతి రాజు మగ వారసుడిని కలిగి ఉండాలని కోరుకుంటాడు. అయితే 1970ల నుంచి ఈ వంశానికి చెందిన యయాతి సాదాసీదా జీవితాన్ని గడుపుతాడు. అతనికి కుమార్తెలు మాత్రమే ఉంటారు. మరొక యుగానికి చెందిన భవభూతి, సింగ తన వారసుడిని తెలుసుకుంటాడు. రాజవంశం నిధిని అప్పగించడం అతని బాధ్యత. అయితే వింజమర రాణి దీన్ని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తుంది. విభిన్న టైమ్‌లైన్‌లలో సెట్ చేయబడిన కథ, జెండర్ గేమ్స్‌ని ట్రైలర్ చాలా ఆసక్తికరంగా ప్రజెంట్ చేసింది. దర్శకుడు హసిత్ గోలి ఈ ట్రైలర్ ద్వారా ప్లాట్‌ను క్లారిటీ, ఇన్‌సైట్‌తో అందించారు. శ్రీ విష్ణు 4 డిఫరెంట్ గెటప్‌లలో అద్భుతమైన నటన కనబరిచారు. భిన్నమైన బాడీ లాంగ్వేజ్, డిక్షన్, గెటప్‌లతో అరించారు. భవభూతి పాత్ర ఎక్స్ ట్రార్డినరీగా ఉంది. రీతూ వర్మకు ఇంపార్టెంట్ క్యారెక్టర్లో న అద్భుతమైన నటనతో ఆకట్టుకుంది. మీరా జాస్మిన్ తన రీఎంట్రీలో చేస్తున్న చిత్రంలో చాలా కీలక పాత్రను పోషించింది. దక్ష నగర్కర్, శరణ్య ప్రదీప్, సునీల్ తమ పాత్రలతో ఆకట్టుకున్నారు. ఎంటర్‌టైన్‌మెంట్, యాక్షన్, ఫన్ అన్నీ ఎలిమెంట్స్ అద్భుతంగా ఉన్నాయి. వేదరామన్, శంకరన్ బ్రిలియంట్ సినిమాటోగ్రఫీ, వివేక్ సాగర్ ఎక్స్‌లెంట్ స్కోర్‌తో ట్రైలర్‌ని మరింతగా ఎలివేట్ చేశారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ప్రొడక్షన్ వాల్యూస్ ఉన్నంతగా ఉన్నాయి. జిఎం శేఖర్ ఆర్ట్ డైరెక్టర్ కాగా, నందు మాస్టర్ స్టంట్ డైరెక్టర్. అక్టోబర్ 4న విడుదల కాన్ను ఈ సినిమా, ఎంటర్‌టైన్‌మెంట్ అల్టిమేట్ డోస్ ట్రైలర్‌తో అంచనాలని మరింతగా పెంచింది. నటీనటులు: శ్రీవిష్ణు, రీతూవర్మ, మీరా జాస్మిన్, రక్ష నాగర్కర్, శరణ్య ప్రదీప్,సునీల్, రవిబాబు, గెటప్ శ్రీను, గోప రాజు రమణ.



# 'రహస్యం ఇదం జగత్' టీజర్!

కొత్తదనంతో కూడిన చిత్రాలను, వైవిధ్యమైన కథలను మన తెలుగు ప్రేక్షకులు ఆదరించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. ఇక వాళ్లతో ఆసక్తిని కలిగించే సైన్స్ ఫిక్షన్ అండ్ మైతాలాజికల్ థ్రిల్లర్స్ అంటే, అందునా మన పురాణాలు, ఇతిహాసాల గురించి ఏదైనా అంశంతో రూపొందిన చిత్రమంటే ఎంతో ఆసక్తితో చూస్తారు. సరిగ్గా అలాంటి జానర్‌లోనే రాబోతున్న చిత్రం రహస్యం ఇదం జగత్. రాకేష్ గలేబి, స్రవంతి పత్తిపాటి, మానస వీణ, భార్గవ్ గోపీనాథం ముఖ్యతారలుగా రూపొందుతున్న చిత్రం రహస్యం ఇదం జగత్. సింగిల్ సెల్ యూనివర్స్ ప్రొడక్షన్ పతాకంపై కోమల్ ఆర్ భరద్వాజ్ దర్శకత్వంలో పద్మ రావినూతుల, హిరణ్య రావినూతుల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సైన్స్ ఫిక్షన్ అండ్ మైథలాజికల్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం రూపొందుతుంది. నవంబరు 8న చిత్రం విడుదల కానుంది. ఇటీవల ఈ చిత్రం నుంచి విడుదల చేసిన ప్రమోషనల్ కంటెంట్ డేట్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌కు అనూహ్యమైన స్పందన వచ్చింది. కాగా ఈ చిత్రం టీజర్‌ను అమెరికాలోని డల్లాస్‌లో విడుదల చేశారు మేకర్స్ తొలిసారిగా ఓ తెలుగు చిత్రం అమెరికాలో టీజర్ విడుదల చేయడం ఇదే తొలిసారి. డల్లాస్‌లోని యూనివర్శిటీ ఆఫ్ టెక్సాస్ డల్లాస్‌లో జరిగింది. అక్కడ ఉన్న క్యాంపస్ మూవీ థియేటర్‌లో టీజర్ ఆవిష్కరణ జరిగింది. ఈ వేడుకలో యూనివర్శిటీ స్టూడెంట్స్‌తో పాటు అమెరికాలోని సినీ ప్రేమికులు, తానా నాటా అసోసియేషన్ ప్రతినిధులతో పాటు ఇతర తెలుగు అసోసియేషన్ సభ్యులు కూడా హాజరయ్యారు. ఇప్పటి వరకు యుఎస్‌లో ఇలాంటి ఫంక్షన్ జరగడం ఇదే తొలిసారి కావడంతో భారీ ఎత్తున ఆడియన్స్ హాజరయ్యారు.త



# 'మిస్టర్ ఇడియట్' ట్రైలర్ లాంచ్

మాస్ మహరాజ్ రవితేజతమ్ముడు రఘు కొడుకు మాధవ్ హీరోగా నటిస్తోన్న సినిమా 'మిస్టర్ ఇడియట్'. ఈచిత్రంలో సిమ్రాన్ శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. జెజెఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్‌ఎల్‌పి పతాకంపై శ్రీమతి యలమంచి రాణి సమర్పణలో నిర్మాత జెజె ఆర్ రవిచంద్ మిస్టర్ ఇడియట్ సినిమాను నిర్మిస్తున్నారు. పెళ్లి సందడి చిత్రంతో కమర్షియల్ హిట్ అందుకున్న దర్శకురాలు గౌరీ రోణంకి డైరెక్ట్ చేస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీఅవుతోంది. హైదరాబాద్‌లో మిస్టర్‌ఇడియట్ సినిమా ట్రైలర్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎడిటర్ విప్లవ్ నైషధం మాట్లాడుతూ, మిస్టర్ ఇడియట్ కంటెంట్ ఉన్న మంచి కమర్షియల్ మూవీ. ఈ చిత్రంతో మాధవ్, సిమ్రాన్ పరిచయం అవుతున్నా, వాళ్ల నటన ఎక్కడా కొత్తవాళ్లు చేసినట్లు అనిపించదు. ఈ చిత్రానికి వర్క్ చేసే అవకాశం ఇచ్చిన డైరెక్టర్‌కి, ప్రొడ్యూసర్ రవిచంద్‌కి థాంక్స్ అన్నారు. సినిమాటోగ్రాఫర్ రామ్ రెడ్డి మాట్లాడుతూ, మిస్టర్ ఇడియట్ సినిమా ట్రైలర్ చాలా బాగుంది. నిర్మాత రవిచంద్ నా మిత్రుడు. గతంలో హ్యాష్ ట్యాగ్ బ్రో అనే సినిమా చేశాడు. అది ఒటిటిలో రిలీజైంది. మరో సినిమా చేయాలనుకున్నప్పుడు ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ కథతోనే సినిమా నిర్మించాలని ప్లాన్ చేశాడు. పెళ్లి సందడి సినిమా వంటి చక్కటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చేసిన గౌరి దగ్గర ఉన్న స్క్రిప్ట్ నచ్చి మిస్టర్‌ఇడియట్ ప్రారంభించాడు. ఈ సినిమాలో మాధవ్, సిమ్రాన్ పోటా పోటీగా మూవీచివరి దాకా నటించారు. వాళ్లు ఎక్కడా కొత్త యాక్టర్స్ అనిపించదు. మంచి టెక్నీషియన్స్ ఈ సినిమాకు వర్క్ చేశారు. సినిమా డెఫనెట్‌గా మీ అందరికీ నచ్చుతుంది అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ మాట్లాడుతూ, మిస్టర్ ఇడియట్ సినిమాకు వర్క్ చేయడం మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. గౌరీ వండర్ ఫుల్ డైరెక్టర్. మాధవ్, సిమ్రాన్ ఈ చిత్రంతో తెరకు పరిచయం అవుతున్నారు. ఈ సినిమా వారితో పాటు మా టీమ్ అందరికీ బిగ్ హిట్ ఇవ్వాలని కోరుకుంటున్నా అన్నారు. డైరెక్టర్ గౌరి రోణంకి మాట్లాడుతూ మిస్టర్ ఇడియట్ సినిమాకు మా టీమ్ ఎంతో సపోర్ట్ చేసింది. మ్యూజిక్ డైరెక్టర్ అనూప్‌కి సినిమా ప్రారంభంలోనే చెప్పాను. మీ మ్యూజిక్‌తో సినిమా హిట్టైపోవాలని, ఆయన మా కథను అర్థం చేసుకుని మంచి మ్యూజిక్ ఇచ్చారు అన్నారు. హీరో మాధవ్ మాట్లాడుతూ, ఫస్ట్ టైమ్ మీడియా ముందు మాట్లాడుతున్నా. మిస్టర్ ఇడియట్ ట్రైలర్ లాంచ్‌కు వచ్చిన డైరెక్టర్ ప్రశాంత్ శర్మకి థాంక్స్. అలాగే నిర్మాత బెక్కెం. వేణుగోపాల్‌కి థాంక్స్. మా సినిమాను మీ ముందుకు తీసుకురావడంలో కొద్దిగా లేట్ అయ్యింది. మేము శాటిస్ఫై అయ్యే వరకు సినిమాను రిలీజ్ చేయొద్దని భావించాం అన్నారు. హీరోయిన్ సిమ్రాన్ మాట్లాడుతూ, మిస్టర్ ఇడియట్ ట్రైలర్ రిలీజ్‌లో బాగా మాట్లాడేందుకు ప్రిపేర్ అయ్యా. కానీ మీ అందరి ఎనర్జీ చూశాక మాటలన్నీ మర్చిపోయా. ట్రైలర్ రిలీజ్‌కు వచ్చినదాని కంటే వెయ్యింతల ప్రేక్షకులు థియేటర్స్‌కు వచ్చి ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నా అన్నారు. అతిథిగా వచ్చిన డైరెక్టర్ ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ, రవితేజ ఇండస్ట్రీలో ఎంతో మందిని ఎంకరేజ్ చేశారు. నన్ను కూడా ఆయన ఎంకరేజ్ చేశారు. ఈ ఫంక్షన్‌కు పిలిచినప్పుడు మాధవ్‌ను సపోర్ట్ చేయడం నా బాధ్యతగా భావించి వచ్చాను. నేను కాదు ఇండస్ట్రీలో చాలా మంది మాధవ్‌ను సపోర్ట్ చేస్తారు. సిసిఎల్‌కు వెళ్లినప్పుడు రఘు ఒక సాంగ్ చూపించారు. అది మిస్టర్ ఇడియట్‌లో మాధవ్ చేసిన సాంగ్. చాలా బాగుంది ఎవరు హీరో అని అడిగితే మా అబ్బాయి అని చెప్పారు అన్నారు.



# క్షేత్రస్థాయి అవసరాలు తీర్చాలనే..



బుడమేరు ఆకస్మిక వరదలు బెజవాడ వాసుల ఇళ్లన్నీ ముంచేశాయి. దాంతో కనీవినీ ఎరుగని కష్టాలు వారి కళ్లకు కట్టాయి. కన్నీళ్లు పెట్టేలా చేశాయి. ఈ పరిస్థితి సాటి తెలుగువారందరినీ కదిలించింది. అదుకునేందుకు ఎందరో ముందుకు వచ్చారు. వారిలో తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్‌కు చెందిన తేజస్విని పొడపాటి ఒకరు. అమర్ దర్శిత్, రాజు.. తదితరులతో కలిసి వరద బాధితుల ఇక్కట్లు తీర్చాలనుకున్నారు. దాతలు ఇవ్వాలనుకున్న నిత్యావసరాలు, దుస్తులు, ఆమారం..వంటివి బాధితులకు చేరేలా చేస్తున్నారు. ఏ ప్రాంతవాసులకు ఏమేమి అందాయి? ఇంకా వారికి అవసరమైనవి ఏమిటి? వంటి వివరాలతో ఓ అప్లికేషన్ తయారు చేశారు. దాన్ని చూసిన సిఎం దీనికి మరిన్ని వివరాలు చేర్చి ప్రభుత్వానికి సాయపడ మని కోరడంతో ఆ దిశగానూ అడుగులు వేశారు. ముఖ్యంగా ప్రభుత్వం అందిసోన్న సదుపాయాలు. సౌకర్యాలు క్షేత్రస్థాయిలో ఏ మేరకు అందాయి? బాధితులు ఏం కష్టాలు పడుతున్నారు? ఇప్పటికీ వారిని వేధిస్తోన్న సమస్యలేంటి? వంటి వివరాలు తెలుసుకుని ప్రభుత్వానికి చేరవేసు న్నారు. వీరి ఆలోచనలకు పిటి అంతా కలిసి వరద ప్రభావం ఎక్కువగా ఉన్న 32 వార్డుల్లో తిరుగుతూ రియల్‌టైమ్ డేటాను సేకరించి యాప్‌లో నమోదు చేస్తున్నారు. స్వచ్ఛంద సంస్థల సాయాన్నీ రియల్‌టైమ్ డేటాను సేకరించి యాప్‌లోనమోదు చేస్తున్నారు. స్వచ్ఛంద సంస్థల సాయాన్నీ అర్హులకు డేటాను సేకరించి యాప్‌లో నమోదు చేస్తున్నారు. స్వచ్ఛంద సంస్థల సాయాన్నీ అర్హులకు అందించేలా చేయగలుగుతున్నారు. కష్టమొచ్చినప్పుడు స్పందించడంలోనే మానవత్వం పరిమళిస్తుంది. ఇదే ప్రజల మధ్య సత్సంబంధాలకూ, మంచరి పౌర సమాజ నిర్మాణానికీ పునాది వేస్తుంది. ఆ నమ్మకమే మమ్మల్ని ముందుకు నడిపిస్తోంది అంటారు తేజస్విని. □

# ప్రజల కోసం లక్ష్యాన్ని ఛేదించారు..

వారి ఆలోచనలు ఎప్పుడూ ప్రజల సంక్షేమం చుట్టూ తిరుగుతాయి. ఆలోచనలతో సరిపెట్టుకోకుండా వాటిని ఆచరణలో పెట్టడానికి ఏళ్లపాటు అలుపెరగకుండా శ్రమించారు. ఫలితమే ఐపిఎస్‌లయ్యారు. హైదరాబాద్‌లోని నేషనల్ పోలీస్ అకాడమీలో ఈ మహిళా ఐపిఎస్‌ల స్ఫూర్తిదాయక ప్రయాణం వారి మాటల్లోనే..

## సామాన్యుల కష్టాల్ని పరిష్కరించాలని!...

**వి.మనీషారెడ్డి..** మా సొంతూరు నంద్యాల జిల్లా మహానంది.



టెన్త్ వరకు నంద్యాలలో చదువుకున్నా. నాన్న వంగల సర్వేశ్వరరెడ్డి రైతు.అమ్మ మల్లేశ్వరి గృహిణి. వ్యవసాయ, గ్రామీణ నేపథ్యం కావడంతో పల్లెల్లోని నిరక్షరాస్యత, బాల్య వివాహాలు.. మొదలైన సమస్యల్ని నేరుగా చూసేదాన్ని. 'అరె, నేనేమీ చేయలేకపోతున్నానే' అనిపించేది. ఆ టైమ్‌లోనే 'ఆఫీసర్ అయితే సమాజానికి ఏదైనా చేయొచ్చ'ని నాన్న చెబుతుండేవారు. అలా నాకు సివిల్స్ లక్ష్యం ఏర్పడింది. మొదట్నుంచీ హ్యుమానిటీస్ ఇష్టం. అందుకే ఆర్ట్స్ గ్రూప్ ఎంచుకున్నా. ఇంటర్, డిగ్రీ హైదరాబాద్‌లోని నారాయణ ఐఎఎస్ అకాడమీలో చదివాను 2020లో డిగ్రీ పూర్తయింది. ఆ సంవత్సరమే సివిల్స్ రాసినా..రాలేదు. రెండో ప్రయత్నంలో 2021లో ఐపిఎస్‌కి ఎంపికయ్యా. నిజానికి శిక్షణ చాలా కఠినంగా ఉంటుంది. కాకపోతే ఓ పద్ధతిలో, క్రమంగా స్థాయిని పెంచుకుంటూ వెళ్లడంవల్ల ఇబ్బంది అనిపించలేదు. చిన్న వయసులోనే రావడం వల్ల శిక్షణకు రాకముందు.. ఇది పూర్తిచేయగలనా, తోటివారితో పోటీ పడగలనా' లాంటి సందేహాలెన్నో. కానీ కొద్ది రోజులకే వాటిని మర్చిపోయా. విద్యార్థిగా సరైన వ్యాయామం ఉండదు. అకాడమీలో 16 కి.మీ. పరుగు, 450 కి.మీ. రూట్ మార్చింగ్ చాలా కష్టమైనవి. మొదటిసారి అవి పూర్తిచేశాక చెప్పలేనంత ఆనందం వేసింది. భారతీయ చట్టాలపైన అవగాహన కలిగింది. సైంటిఫిక్ విధానంలో దర్యాప్తు చేయడం తెలుసుకున్నా. సొంత రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కి వెళ్లే అదృష్టం వచ్చింది. కచ్చితంగా కష్టపడి పనిచేస్తా. ఆర్ట్స్ గ్రూప్ తీసుకుంటే భవిష్యత్తు గురించి అనుమానాలు వ్యక్తంచేశారు. నన్ను నేను నమ్మాను. అమ్మానాన్న నాపై నమ్మకం పెట్టారు. నా శాయశక్తులా కృషిచేశా. సివిల్స్ సన్నద్ధతలో ఎన్నో సందేహాలు. మెంటార్ సాయంతో వాటిని అధిగమించి లక్ష్యాన్ని చేరుకున్నా.

## స్కూల్ రోజుల్లోనే లక్ష్యం పెట్టుకున్నా!

**- సోనాలీ మిశ్రా...** మాది ఉత్తర్‌ప్రదేశ్. నేను ఎంపికైంది కూడా సొంత రాష్ట్ర క్యాడర్‌కే. బిటెక్ చేశాక సివిల్స్‌కు సిద్ధమయ్యాను. 2019లో ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్‌కు ఎంపికయ్యా. కానీ నా లక్ష్యం ఐపిఎస్. ఆరో ప్రయత్నంలో ఐపిఎస్‌కు ఎంపికయ్యా. మా కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కువ. ప్రజలకి సాయం చేసినప్పుడు కలిగే సంతృప్తి ఎలా ఉంటుందో వాళ్లని చూస్తే తెలిసేది. స్కూల్లో ఉన్నప్పుడు ఐపిఎస్ ఆఫీసర్ ఒకరు వచ్చారు. ప్రజలకు సేవ చేయడంలో ఐఎఎస్, ఐపిఎస్‌గా మంచి అవకాశం ఉంటుందని చెప్పారు. సివిల్స్ రాయడానికి ఆవిడ మాటలే పేరణ ప్రజలకు సత్వర న్యాయం అందించాలంటే చట్టాలు బాగా తెలిసుండాలి. అందుకే ఈ సబ్జెక్టుని మరింత లోతుగా చదివాను. దాంతో ప్రతిష్ఠాత్మక 'ద మణిపూర్ కప్ ఫర్ లా' దక్కింది. నాది మొదట్నుంచీ సవాళ్లను స్వీకరించే మనస్తత్వం.కానీ నేనీ శిక్షణను పూర్తిచేయగలనా లేదా అని ఇంట్లోవాళ్లు కొద్దిగా భయపడ్డారు. సానుకూల దృక్పథంతో కష్టించి పనిచేస్తే ఏదైనా సాధించగలమని ఈ శిక్షణతో అనుభవమైంది. అకాడమీలో మమ్మల్ని ప్లటూన్లుగా విభజిస్తారు. ప్రతి ప్లటూన్లో 25 మంది వరకూ ఉంటారు. వాళ్లలో మహిళలూ, ఉత్తర-దక్షిణ రాష్ట్రాల వారూ.. ఇలా భిన్నత్వం ఉండేలా చేస్తారు. మేమంతా ప్రతి టాస్క్‌ని కలిసి పూర్తిచేయాలి. ఆ అనుభవం ఎన్నో విషయాలు నేర్పింది. శిక్షణలో భాగంగా త్వరలో జిల్లాలకు వెళ్తున్నాం. ఇక్కడ నేర్చుకున్న అంశాల్ని ప్రాక్టికల్‌గా ఉపయోగించేందుకు ప్రయత్నిస్తా. సెన్సిటైజ్ పోలీసింగ్ విధానాన్ని తెస్తా. బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు ప్రయత్నిస్తా.



## అమ్మ కోసం... - సుస్మితా రామనాథన్....



మాది తమిళనాడులోని కడలూరు జిల్లా. నాన్న రైతు. అమ్మ విద్యా శాఖలో ఉద్యోగి. మేం సివిల్స్ రాయాలనేది అమ్మ కోరిక. నిజానికి ఇది ఆమె లక్ష్యం కానీ నెరవేరలేదు. దాంతో మమ్మల్ని ఐఎఎస్, ఐపిఎస్‌లుగా చూడాలనుకుంది. బిఇ పూర్తి చేసి సివిల్స్ ప్రిపరేషన్ మొదలుపెట్టా. చెల్లి 2020లో రెండో ప్రయత్నంలో ఐఎఎస్‌గా ఎంపికైంది. తనకంటే ఒక ఏడాది ముందు ప్రిపరేషన్ మొదలు పెట్టా. చెల్లి విజయాన్ని ఒత్తిడిగా కాకుండా స్ఫూర్తిగా తీసుకుని చదివా. నా ఆరో ప్రయత్నంలో ఐపిఎస్‌కు ఎంపికయ్యా. 'ఆఫీసర్‌గా ఇంతకంటే పెద్ద సవాళ్ల ఎదుర్కోవాల్సి ఉంటుంది. మరోసారి చదవడం పెద్ద ఇబ్బంది కాదు అనుకుంటూ ప్రయత్నించేదాన్ని. స్కూల్ రోజులనుంచే పత్రికలు చదవడం, టివిలో వార్తలు చూడటం అలవాటైంది. మా లక్ష్యాన్ని ఎప్పటికప్పుడు గుర్తుచేసుకుంటూ ముందుకు వెళ్లేవాళ్లం. ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కి ఎంపికయ్యా. అకాడమీకి 2023 నవంబరులో వచ్చాం. ఈ శిక్షణని పూర్తిచేయగలరా అని ఆరోజు అడిగితే కచ్చితంగా అవునని చెప్పలేకపోయేదాన్ని. కానీ ఇక్కడ శిక్షణ మమ్మల్ని పూర్తిగా మార్చేసింది. 15 కిలోల బరువుతో 40కి.మీ. నడవడమంటే మాటలా? ఎన్ఐఎ, ఇంటెలిజెన్స్ బ్యూరో, వెపన్ ట్రైనింగ్, డిఫెన్స్, గ్రేహౌండ్స్.. ఇలా అనేక విభాగాల గురించి లోతుగా తెలియజేసి సాధారణ వ్యక్తి నుంచి సమర్థనీయ అధికారిగా మమ్మల్ని తీర్చిదిద్దింది అకాడమీ. ఒక మహిళగా పెద్ద లక్ష్యాల్ని పెట్టుకోవడం, వాటి కోసం ప్రయత్నించడం అంత సులభం కాదు. ఈ విషయంలో తల్లిదండ్రులు, కుటుంబం, టీచర్లు.. వీరందరి మద్దతు కావాలి. నా విషయంలో అది దొరికింది. □

# మొదటి మూడు నెలల్లోనే..



**ప్రస్తుత కాలంలో చాలామందికి 'అమ్మ' అనే పిలుపు అంత తేలిగ్గా ఏమీ దక్కడం లేదు.** గర్భధారణ సమయంలో హైపర్‌టెన్షన్, ప్రీఎక్లాంప్సియా(గుర్రపువాతం) లాంటి సమస్యలు తల్లీబిడ్డల ప్రాణాలకే ముప్పు తెస్తున్నాయి. చికిత్స కంటే నివారణే మేలు అన్నట్లుగా, వీటి బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడమే గర్భిణులకు శ్రీరామరక్ష అంటున్నారు పరిశోధకులు. అందుకే, మొదటి మూడు నెలల్లో గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కీలకమనీ, అప్పుడే హైపర్‌టెన్సివ్ డిజార్డర్లు వచ్చే ముప్పు తగ్గుతుందనీ అమెరికన్ హార్ట్ అసోసియేషన్ చేసిన అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందు కోసం, వాళ్లు మొదటిసారి గర్భం దాల్చిన 5వేల మంది మహిళలపై పరిశోధన చేశారు. ఆహారం, శారీరక శ్రమ, నిద్ర, డయాబెటిస్, బిపి, ఎత్తుకు తగ్గ బరువు.. లాంటి కీలక మైన అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. అందుకే, ప్రెగ్నెన్సీ ప్లాన్ చేసుకోవడా నికంటే ముందు, గర్భం ధరించగానే మహిళలు ఆరోగ్యంపై దృష్టి సారించాలంటున్నారు. పోషకా హారం తీసుకుంటూ, బరువును అదుపులో ఉంచుకోవాలని సూచిస్తున్నారు. ఈ దశల్లోనే జాగ్రత్తలు తీసుకుంటే భవిష్యత్తులో తల్లికీ, బిడ్డకీ ఆరోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చని అభిప్రాయపడుతున్నారు. □

# శ్రమించే పని తేలిగ్గా





శ్రమించే పని.. తేలిగ్గా చేసుకోగలిగే పని..రెండింట్లో ఏది ఎంచుకుంటారు? కచ్చితంగా ఈజీగా చేసుకోగలిగిందే కదా! అయితే, మన వంటింటి పని కూడా అలా అవ్వాలంటే ఈ వస్తువు మీ ఇంట్లో ఉండాల్సిందే.

**రెండు వైపులా..** సాధారణంగా మనం రోటీ, బ్రెడ్, పాన్‌కేక్స్.. లాంటివి కాల్చేందుకు గరిటె ఉపయోగిస్తాం. కానీ, దాంతో రోటీ తిరగేసేటప్పుడు అంత సౌకర్యంగా అనిపించదు. అందుకే ఈ 'డబుల్‌సైడెడ్ స్పాచులా'నుతీసుకురండి. ఇది ఒక కాడకు రెండు గరిటెలు అమర్చినట్లుగా ఉంటుంది. దీంతో చికెన్, చేప.. లాంటివి కూడా చక్కగా ఫ్రై చేయొచ్చు. దీని అంచులు కూడా మృదువుగా ఉండడంతో పట్టుకోవడానికి తేలికగా ఉండడంతోపాటు పాత్రలకు ఎలాంటి నష్టాన్నీ కలిగించవు. కుకింగ్, ఫ్లిప్పర్, స్క్రేపర్.. ఇలా త్రీ ఇన్ వన్ పరికరంలానూ

# క్యాబేజీ.. నొప్పి తగ్గించేనా ?




**'కాళ్లు వాచాయా? మోకాళ్ల నొప్పా.. అయితే క్యాబేజీ చుట్టేయండి..'** సోషల్ మీడియాలో ఈ వీడియో తెగ వైరలవుతోంది. ఈ జపనీస్ చిట్కాతో మేం నొప్పి తగ్గించుకున్నామని కొందరంటే.. క్యాబేజీకి కాస్త మయొనైజ్, ఉప్పు కారం కూడా చల్లండని జోక్ చేస్తున్నవారు మరికొందరు. మరి నిపుణులేమంటున్నారు? గంటలకొద్దీ నిల్చున్నప్పుడు పాదాలు వాయడం,కాల్షియం తగ్గాక కీళ్ల వద్ద నొప్పులు సహజమే కదూ! చిన్న చిట్కాతో వాటి నుంచి ఉపశమనం పొందొచ్చు అంటేఎవరైనా ప్రయత్నించకుండా ఉంటారా? అందుకే ఈ 'క్యాబేజీ' చిట్కా వైరల్ అవుతోంది. దీనిలో క్యాబేజీ పొరను సమస్య ఉన్నచోట ఉంచి, వస్త్రం లేదా బ్యాండేజీతో పడిపోకుండా కడతారు. ఈ ఆకుల్లో విటమిన్లు ఫైటో న్యూట్రియంట్లు, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలెక్కువ. ఆకుల్ని మృదువుగా చపాతీ కర్రతో రుద్ది, కడితే ఇవన్నీ చర్మం ద్వారా శరీరంలోకి ఇంకి వాపు, నొప్పి తగ్గుతాయట. నిపుణులూ దీన్ని అంగీకరిస్తున్నారు. అయితే కట్టే ముందు వాటిని శుభ్రపరచడం మాత్రం తప్పని సరట. దీన్ని రోజులో నాలుగైదు సార్లు ప్రయత్నిం చొచ్చు అనీ చెబుతున్నారు. ఎప్సమ్ సాల్ట్‌ను వేడినీటిలో వేసి వాటిలో పాదాలను ఉంచినా, సమస్య ఉన్నచోట యూకలిప్టస్, పెప్పర్‌మింట్, లావెండర్ వంటి నూనెలతో మర్దన చేసినా నొప్పి, ఇన్‌ఫ్లమేషన్ తగ్గుతాయి. చల్లని లేదా వేడి నీటితో కాపడం పెట్టినా ఉపశమనం కలుగుతుంది అంటున్నారు నిపుణులు. అయితే చిట్కాలపైనే ఆధారపడక నిపుణులనీ కలవమంటున్నారు. పెద్ద సమస్య అయితే వెంటనే చికిత్స ప్రారంభించడంతోపాటు పాటించాల్సిన ఆహార నియమాలూ వ్యాయామాలనూ సూచిస్తారు అని సలహానిస్తున్నారు. అదండీ సంగతీ.. మరి మీరేం చేయాలనుకుంటున్నారు? □

# పిండి కలిపే సంచి



పూరీల, చపాతీల కోసం పిండి కలుపుతుంటే చుట్టూ పిండి పడుతుంది. చేతులకు అంటుకుని.. ఒకపట్టాన వదలదు. ఇలాంటి ఇబ్బందులను తొలగించే సాధనం అట్టా మేకర్ బ్యాగ్. ఈ సంచిలో పిండి, తగినన్ని నీళ్లు ఉంచి జిప్ పెట్టేసి రోల్ చేస్తే చపాతీ పిండి తయారై పోతుంది. గట్టు మీద పిండి పడదు, చేతులకు అంటదు. పని కూడా సులువవుతుంది. బ్యాగ్ నాణ్యమైన మెటీరియల్‌తో తయారైనందున చిరుగుతుందనే భయం ఉండదు. □

# సద్గురువును ఆశ్రయిస్తేనే..



సన్యాసి అయినా, గృహస్థు అయినా సద్గురువు మార్గదర్శకత్వంలోనే ఆధ్యాత్మిక పురోగతిని సాధించగలరు. అర్హత లేని గురువును ఆశ్రయిస్తే.. ఆశ్రయం పొందిన ఆరు, ఇచ్చనారూ కూడా భ్రష్టులవుతారు. దీనికి గురుదేవులు రామకృష్ణ పరమహంస చక్కని దృష్టాంతం చెప్పారు. వారు ఓ రోజు తాము పూజారిగా ఉన్న కోల్‌కతా దక్షిణేశ్వరంలో పంచవటి దిశగా వెళ్తుండగా.. సమీపంలోని సరుగుడు తోపు నుంచి ఓ కప్ప దీనారావం వినిపించింది. ఆయన కుటీరంలో చాలా సేపు ధ్యానం చేసుకొని తిరిగి వస్తున్నప్పుడు కూడా కప్ప అలాగే అరుస్తోంది. అది ఎందుకలా దీనంగా శబ్దం చేస్తోందని పరమహంస అటుగా వెళ్లారు. చిన్న పాము కప్పును నోట చిక్కించుకుంది. పాము సన్నగా ఉండటంతో కప్పును మింగలేకపోతోంది. అలాగని వదలడంలేదు. అందుకే కప్ప అరుస్తోంది. సద్గురువు కాని వ్యక్తి చేతిలో పడిన శిష్యుల పరిస్థితి. బతకలేక, మోక్షం పొందలేక అన్నట్లు ఇలాగే ఉంటుందంటూ చెప్పారు పరమహంస, సద్గురువు లభిస్తే.. శిష్యుడి సంశయాలన్నీ తీరి, బంధాలన్నీ తొలగి ప్రశాంతత పొందుతాడు. అదే శిష్యుడు అర్హత లేని గురువును ఆశ్రయిస్తే.. శిష్యుడికి ఉన్న కష్టాలకు తోడు మరిన్ని కష్టాలు వచ్చిపడతాయి. సంశయాలు తీరకపోగా, కొత్త సందేహాలు జత చేరతాయి. అవస్థ తప్పదు. సద్గురువులు బోధ గురువులు, అర్హత లేని గురువులు బాధ గురువులు అంటూ వివరించారు పరమహంస. □

ఆధ్యాత్మికం

# పండగ ప్రత్యేకం గేవర్ !



కలమ్, గేవర్



వినడానికి మనుషుల పేర్లలా ఉన్నా.. నిజానికి ఇవి స్వీట్ల పేర్లు. నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో వీటిని ప్రత్యేకంగా తయారుచేస్తారు. కొన్ని దశాబ్దాల కిందట రాజస్థాన్ నుంచి వలస ఒక అతను చిక్కని పాలను మరిగించి కలమ్ తయారుచేసేవాడు. దీనికి ఎంత గిరాకీ ఉన్నా నాణ్యత విషయంలో అతను ఎప్పుడూ రాజీపడలేదు. తొంభై ఏళ్లు వచ్చినా స్వయంగా తయారుచేసేవాడు. ఆయన కొడుకు ఇప్పుడు ఇదే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు. ఇక గేవర్ విషయానికి వస్తే.. పండగ వచ్చిందంటే చాలు ఈ ప్రాంతంలో అందరికీ ఇదే గుర్తుకొస్తుంది. మైదా, పాలు, నెయ్యి, వనస్పతి, మిఠాయి రంగును ఉపయోగించి చిక్కని పాకంలా తయారుచేస్తారు. కాగేనూనెలో దీన్ని కొద్దికొద్దిగా పోయడంతో రంధ్రాలతో తెట్టులా తయారవుతుంది. దీని మీద చక్కెర పాకం పోసి తినడానికి సిద్ధం చేస్తారు. దూర ప్రాంతాలకు వెళ్లే వాళ్లు కొన్న తర్వాత దీని మీద పాకం వేసుకుని తింటారు. భైంసా వాసులు ఇతర ప్రాంతాల్లోని తమ బంధువులు, స్నేహితుల ఇళ్లకు వెళ్లినప్పుడు ఈ స్వీటును తప్పకుండా తీసుకెళతారు. □

# పార్టీకి రంగుల హంగామా ..



పుట్టినరోజులు, ఫ్రెండ్స్‌తో గెట్‌టూగెదర్..సందర్భం ఏదైనా ఆ పార్టీలో మనం అందరిలోనూ మెరిసిపోవాలని అనుకోవడం సహజమే.కానీ, అయితే, ఫ్యాషన్ నిపుణులు చెప్పే ఈ సూత్రాలు మీ కోసమే..

**నలుపు-తెలుపుల సొగసు:** సందర్భం ఏదైనా, ఎన్ని సార్లు ధరించినా కొత్తదనం కనిపించేలా చేయడంలో బ్లాక్ అండవైట్ రంగులకు మించినవేం ఉంటాయి. అందుకే పార్టీవేర్‌గా.. మీవార్డ్‌రోబ్‌లో వీటిని తప్పక ఉంచుకోవాలి. కాలేజీ అమ్మాయిలకు లిటిల్ బ్లాక్ డ్రెస్, వైట్ జంప్‌సూట్‌లు బాగుంటాయి. వీటిమీదకు స్టేట్‌మెంట్ జ్యూయెలరీ అదిరిపోతుంది. మరీ ఆధునికంగా వేసుకోలేం అనుకుంటే బ్లాక్ అనార్కలీనో, లాంగ్ గౌన్‌నో ఎంచుకుంటే సరి. ఈ సందర్భాలకు నలుపు రంగు చీరకు నప్పుతుంది.



**సీక్విన్-గ్లిట్టర్ హంగులు :** ఏ తరహా రంగు దుస్తులు ఎంచుకున్నా, వాటిమీదకు చమక్కుమనే ఎంబ్రాయిడరీ, సీక్విన్ల డిజైన్ ఉంటే చాలు. ఎంతమందిలో ఉన్నా ప్రత్యేకంగా కనిపించొచ్చు.

**యాక్సెసరీలు:** మీ అవుట్‌ఫిట్‌ని గోల్డ్, సిల్వర్ మెటాలిక్ వెయిస్ట్ బెల్ట్, స్లింగ్ బ్యాగ్, క్లచ్‌లు మరింత అందంగా కనిపించేలా చేస్తాయి. ఇక, చెప్పుల విషయానికి వస్తే.. నలుపు, తెలుపు మాత్రమే కాదు, గ్లిట్టర్, మెటాలిక్ ఫినిషింగ్ ఉన్న ఎరుపు, గోల్డ్, న్యూడ్ కలర్ స్నీకర్స్, స్టిలెటోస్, వెడ్ రకాలు బాగుంటాయి. హైఫ్లాట్‌పామ్ ఫ్లిప్‌ఫ్లాప్స్, బాలేరియన్స్ కూడా మంచి ఎంపికే.







### మహిళల టి20 ప్రపంచకప్ వార్మప్‌లో
## భారత్ ఘన విజయం

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మహిళల టీ20 ప్రపంచకప్ తొలి వార్మప్ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించింది. ఈమ్యాచ్‌లో భారత్ అమ్మాయిల జట్టు 20పరుగుల తేడాతో వెస్టిండీస్ మహిళల జట్టుపై గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 141 పరుగులు చేసింది. జెమీమా రోడ్రిగ్స్ 40 బంతుల్లో 52 పరుగులు, 5 ఫోర్లుతో అర్ధశతకంతో ఆకట్టుకోగా, యస్తిక భాటియా 24 పరుగులు, ఒకఫోర్, ఒకసిక్సర్‌తో ఫర్యాలేదనిపించింది. ఇక వెస్టిండీస్ బౌలర్లలో హేలీ మాథ్యూస్ 4 వికెట్లు పడగొట్టింది. అనంతరం లక్ష్య ఛేదనలో వెస్టిండీస్ 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 121 పరుగులు చేసింది. ఇక ఈ నెల 3 నుండి మహిళల ప్రపంచ కప్ ప్రధాన టోర్నీ ప్రారంభం కానుంది.

## దక్షిణాఫ్రికాపై ఐర్లాండ్ సంచలన విజయం

**ఢిల్లీ:** క్రికెట్ పసికూన ఐర్లాండ్ చేతుల్లోనూ దక్షిణాఫ్రికా ఓటమి పాలైంది. రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా అబుదాబీ వేదికగా జరిగిన రెండో టీ20లో దక్షిణాఫ్రికా ఐర్లాండ్ సంచలన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో గెలుపుతో ఐర్లాండ్ రెండు మ్యాచ్ సిరీస్‌ను 1-1తో సమం చేసుకుంది. టీ20ల్లో ఐర్లాండ్‌కు దక్షిణాఫ్రికాపై ఇదే తొలి విజయం. ఈ మ్యాచ్‌లో ఐర్లాండ్ 10 పరుగుల తేడాతో గెలుపొందింది. అదైర్ బ్రదర్స్ బ్యాట్‌తో, బంతితో చెలరేగి ఐర్లాండ్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ రాస్ అదైర్ మెరుపు శతకంతో 58 బంతుల్లో 100 పరుగులు, 5 ఫోర్లు, 9 సిక్సర్లు కొట్టి విరుచుకుపడటంతో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 195 పురుగులు చేసింది. ఐర్లాండ్ ఇన్నింగ్స్‌లో పాల్ స్టిర్లింగ్ 31 బంతుల్లో 52 పరుగులు చేసి హాఫ్ సెంచరీతో రాణించాడు. దక్షిణాఫ్రికా బౌలర్లలో వియాన్ ముల్డర్ 2 వికెట్లు, ఎంగిడి, విలియమ్‌స, క్రుగెర్ తలో వికెట్ పడగొట్టారు. ఇక 196 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా బ్యాటర్ మార్క్ అదైర్ (4-0-31-4), గ్రహం హ్యూమ్ (4-0-23-3) ధాటికి నిర్ణీత ఓవర్లలో 9 వికెట్టు కోల్పోయి 185 పరుగులు మాత్రమే చేయగలిగింది. కాగా పరిమిత ఓవర్ల క్రికెట్‌లో దక్షిణాఫ్రికా ఇటీవల కాలంలో ఘోర ప్రదర్శనలు చేస్తుంది.

## జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్.. స్వర్ణాలతో మెరిసిన భారత్ షూటర్లు



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ (ఐఎస్ఎస్ఎఫ్) ఆధ్వర్యంలో జూనియర్‌వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ షూటర్లు, ముఖ్యంగా అమ్మాయిలు అదరగొట్టారు. ఈవరల్డ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో స్వర్ణాలతో మెరిశారు. లిమా వేదికగా జరుగుతున్న జూ.వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో పురుషుల, మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ టీమ్ ఈవెంట్స్‌లో స్వర్ణపతకాలను గెలుచుకున్నారు. మహిళలవిభాగంలో కనిష్క, లక్షిత, అంజలి 1,708 పాయింట్లతో బంగారు పతకాన్ని కైవసరం చేసుకున్నారు. అజర్‌బైజాన్, ఉక్రెయిన్ వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచి రజతం, కాంస్య పతకాలను దక్కించుకున్నారు. అలాగే మహిళల వ్యక్తిగత ఈవెంట్‌లో కనిష్క కాంస్యం సాధించింది. ఇక పురుషుల వ్యక్తిగత 10 మీటర్ల ఎయిర్ పిస్టర్ ఫైనల్ చేరిన ఉమేశ్, ప్రధ్యుమ్న 6,8 స్థానాల్లో నిలిచారు. కాగా ఈ వరల్డ్ ఛాంపియన్‌షిప్ పురుషుల విభాగంలో ఉమేశ్, ప్రధ్యుమ్న సింగ్, ముఖేశ్‌తో కూడిన భారత్ త్రయం 1,726 పాయింట్లు సాధించి స్వర్ణాన్ని ముద్దాడింది. ఇటలీకి రజతం దక్కగా, రొమానియా షూటర్లుకు కాంస్యం లభించింది.

### ఛాంపియన్స్ ట్రోఫీ హిస్టరీలో..
# అత్యధిక సిక్సర్లు బాదిన హీరోలు

### టాప్ 3లో భారత్ నుండి ఒక్కరికే ఛాన్స్



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛాంపియన్స్ ట్రోఫీ అంటేనే క్రికెట్ అభిమానులకు అదో పెద్ద పండగా. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ మొదటి ఎడిషన్ 1998లో బంగ్లాదేశ్‌లో జరిగింది. అప్పటినుండి ఛాంపియన్స్ ట్రోఫీ 8 ఎడిషన్లు జరిగాయి. ఛాంపియన్స్ ట్రోఫీ-2025 రాబోయే 9వ ఎడిషన్‌కు ఈ సారి పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. ఈ ఛాంపియన్స్ టోర్నీలో వరకూ చాలా మంది బ్యాట్స్‌మెన్స్ విధ్వంసం సృష్టించి బౌలర్లను బెంబేలెత్తించారు.
పలువురు బ్యాటర్లు సిక్సుల మీద సిక్కులు కొట్టి రాణించి ప్రత్యర్థులను ముప్పుతిప్పలు పెట్టి చిత్తు చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకూ జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాట్స్‌మెన్లు టాప్-3లో టీమిండియాకు చెందిన ఒక స్టార్ ప్లేయర్‌కు కూడా చోటు దక్కింది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక స్సిక్సర్లు కొట్టిన బ్యాట్స్‌మన్స్ టాప్-3లో అగ్ర స్థానంలో టీమిండియాకు చెందిన స్టార్ ప్లేయర్, భారత్ మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ నిలిచాడు. ఈ టోర్నమెంట్‌లో ఈ మాజీ కెప్టెన్ 17 సిక్సర్లు కొట్టాడు. గంగూలీ తొలిసారిగా 1998లో ఛాంపియన్స్ ట్రోఫీ అడగా, మళ్లీ చివరి సారిగా 2004లో పాల్గొన్నాడు. అతడు ఛాంపియన్స్ ట్రోఫీలో మొత్తం 13 మ్యాచ్‌లు ఆడాడు. 73.88 సగటుతో 655 పరుగులు చేశాడు. ఈ సమయంలో సౌరవ్ మూడు సెంచరీలు, హాఫ్ సెంచరీలు చేశాడు. టోర్నమెంట్‌లో అతడి అత్యధిక స్కోరు 141 పరుగులు. ఛాంపయన్స ట్రోఫీలో శిఖర్ ధావన్ తర్వాత అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాట్స్‌మెన్ గంగూలీ కావడం విశేషం. ఇక యూనివర్స్ బాస్ అంటే క్రిస్ గేల్ నిలబడి సిక్సర్లు కొట్టడంలో నిపుణుడు. ఛాంపియన్స్ ట్రోఫీలోనూ అతని మ్యాజిక్ కనిపించింది. 2002 నుండి 2013 మధ్య గేల్ ఈ టోర్నమెంట్‌లో 17 మ్యాచ్‌లు ఆడాడు. ఈ సమయంలో అతను 52.73 సగటుతో 791 పరుగులు చేశాడు. ఇందులో 15 సిక్సర్లు ఉన్నాయి. ఈ సీనియర్ ఎడమ చేతి వాటం బ్యాట్స్‌మెన్ ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్‌లో 3 సెంచరీలు, ఒకక అర్థ సెంచరీని సాధించాడు. అతని అత్యధిక స్కోరు 133 పరుగులు. ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక పరుగులు చేసిన వారిలో గేల్ టాప్-3లో 2వ స్థానంలో ఉన్నాడు. అలాగే ఈ జాబితాలో 3వ స్థానంలో ఇయోన్ మోర్గాన్ ఉన్నాడు. ఇంగ్లండ్ మాజీ ప్రపంచ విజేత ఇయాన్ మోర్గాన్ 2009 నుండి 2017 మధ్య కాలంలో జరిగిన ఛాంపియన్స్‌ట్రోఫీలో 13 మ్యాచ్‌లు ఆడాడు. ఈ సమయంలో అతను 43.90 సగటుతో 439 పరుగులు చేశాడు. అందులో అతని బ్యాటన నుండి 14 సిక్సర్లు వచ్చాయి. ఈ ఎడమ చేతి వాటం బ్యాట్స్‌మన్ టోర్నీలో 4 అర్ధ సెంచరీలు ఆడాడు.




## 147 యేళ్ల ప్రపంచ టెస్ట్‌లో.. టీమిండియా అరుదైన వరల్డ్ రికార్డ్

### ఫాస్టెస్ట్ 50, ఫాస్టెస్ట్ 100 పరుగులు నమోదు
### తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లా 233 పరుగులు

**ఢిల్లీ:** కాన్పూర్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో భారత్‌టాపార్డర్ బ్యాటర్లు చరిత్ర సృష్టించారు. ఫాస్టెస్ట్ 50, ఫాస్టెస్ట్ 100 పరుగులు నమోదు చేసి పలు రికార్డులు నెలకొల్పారు. ఈ రెండో టెస్టులో బంగ్లాదేశ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 233 పరుగులకు ఆలౌట్ అయింది. రెండు రోజుల విరామం తర్వాత సోమవారం ప్రారంభమైన నాలుగో రోజు ఆటలో భారత్ బౌలర్లు చెలరేగారు. 107/3 ఓవర్ నైట్ స్కోరుతో నాలుగో రోజును ప్రారంభించిన బంగ్లాదేశ్ అదనంగా 126 పరుగులు చేసి తమ తొలి ఇన్నింగ్స్‌ను ముగించింది. భారత్ బౌలర్లలో జస్ప్రిత్ బుమ్రా 3 వికెట్లు పడగొట్టగా, సిరాజ్ 2 వికెట్లు, అశ్విన్ 2 వికెట్లు, ఆకాష్ దీప్ 2 వికెట్లు సాధించారు. అనంతరం మొదటి ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన టీమిండియా దూకుడుగా ఆడుతోంది. ఓపెనర్లు రోహిత్ శర్మ, యశస్వీ జైస్వాల్, గిల్ అద్భుతం చేశారు. 147 ఏళ్ల ప్రపంచ టెస్టు క్రికెట్‌లో అరుదైన రికార్డును క్రియేట్‌చేశారు. ఇన్నింగ్స్ ప్రారంభం నుంచే భారత్ ఓపెనర్లు రోహిత్, జైస్వాల్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. వీరిద్దరి దూకుడు ధాటికి భారత్ స్కోర్ కేవలం 3 ఓవర్లలోనే 50 పరుగుల మార్క్‌ను అందుకుంది. తద్వారా వరల్డ్ రికార్డును టీమిండియా తమ ఖాతాలో వేసుకుంది. టెస్టు క్రికెట్ హిస్టరీలోనే ఫాస్టెస్ట్ ఫిఫ్టీ చేసిన జట్టుగా భారత్ నిలిచింది. ఇంతకు ముందు ఈ రికార్డు ఇంగ్లండ్ పేరిట ఉండేది. ఈ ఏడాది జూలైలో వెస్టిండీస్‌తో జరిగిన టెస్టులో ఇంగ్లండ్ 4.2 ఓవర్లలో 50 పరుగులు చేసి ఈ రికార్డు సాధించింది. తాజా మ్యాచ్‌తో ఇంగ్లండ్ ఆల్‌టైమ్ రికార్డును రోహిత్ సేన బ్రేక్ చేసింది. 16 ఓవర్లు ముగిసే సరికి టీమిండియా 2 వికెట్లు నష్టానికి 138 పరుగులు చేసింది. అయితే జట్టు స్కోరు 50 పరుగులు దాటిన తర్వాత ఓపెనర్ రోహిత్23పరుగులతో ఔటయ్యాడు. అయినప్పటికీ జైస్వాల్ జోరు తగ్గించ లేదు వన్ డౌన్‌లో దిగిన శుభ్‌మన్ గిల్‌తో కలిసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ఈ క్రమంలోనే జైస్వాల్, గిల్ జోడీ 10.1 ఓవర్లలోనే జట్టు స్కోరు 100 పరుగులు దాటింది. టెస్టుల్లో వేగవంతమైన 100 పరుగులు కూడా ఇదే కావడం విశేషం. క్రీజులో శుభ్‌మన్ గిల్ 37 పరుగులు, రిషబ్ పంత్ 4 పరుగులతో ఉన్నారు. అదేవిధంగా యశస్వీ జైస్వాల్ 51 బంతుల్లో 72 పరుగులు, 12 ఫోర్లు, 2 సిక్స్‌లతో అద్భుతమైన హాఫ్ సెంచరీ చేసి చెలరేగగా, రోహిత్ శర్మ 23 పరుగులు చేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో మెరుపు ఓపెనింగ్‌ను మిడిలార్డర్ బ్యాటర్లు సమర్థవంతంగా వినియోగించుకున్నారు. వేగవంతమైన 50, 100, 150 తర్వాత టెస్టుల్లో ఫాస్టెస్ట్ 200 మార్క్ అందుకున్న ఘనత కూడా టీమిండియా తన పేరిట లిఖించుకుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా 24.5 ఓవర్లలో 200 మార్క్‌ను అందుకుంది. దీంతో టెస్టుల్లో అతి తక్కువ ఓవర్లలో ఈ మైలు రాయి అందుకున్న జట్టుగా టీమిండియా రికార్డు సృష్టించింది. ఈ క్రమంలో ఆస్ట్రేలియా, పాకిస్థాన్ రికార్డును బ్రేక్ చేసింది.

## 66% పెరిగిన క్రెడ్ ఆదాయం..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30:** క్రెడిట్ కార్డు బిల్లు పేమెంట్స్ యాప్ క్రెడ్ ఆదాయం భారీగా పెరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.2,473 కోట్ల ఆదాయం నమోదు చేసింది. అంతకుముందు యేడాదితో పోలిస్తే 66శాతం వృద్ధి నమోదైంది. మానటైజ్డ్ సభ్యులు పెరగడం, యూజర్‌ను చేర్చుకునే ఖర్చు తగ్గడం ఇందుకు కారణం. అంతేకాదు నిర్వహణ నష్టాలు కూడా రూ.1024 కోట్లతో పోలిస్తే రూ.609 కోట్లకు తగ్గినట్లు కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. గతేడాదితో పోలిస్తే మానటైజ్డ్ మెంబర్ల సంఖ్య 58 శాతం మేర పెరిగిందని సంస్థ వ్యవస్థాపకుఉ కునాల్ షా పేర్కొన్నారు. యూజర్‌ను చేర్చుకునే ఖర్చు సైతం 40శాతం మేర తగ్గిందని తెలిపారు. తమ ప్లాట్‌ఫామ్ వినియోగించే చేసే పేమెంట్ల విలువ కూడా 55శాతం మేర పెరిగిందని, ఒక్క యేడాది రూ.6.87 లక్షల కోట్ల విలువైన చెల్లింపులు జరిగాయని చెప్పారు. క్రెడిట్ కార్డు బిల్లు చెల్లింపులో పాటు యుపిఐ చెల్లింపులు, క్రెడ్ పే ద్వారా చేసే ఆన్‌లైన్ చెల్లింపుల సదుపాయం వల్ల మొత్తం చెల్లింపుల సంఖ్య 254 శాతం పెరిగిందని కునాల్ చెప్పారు. వెహికల్ మేనేజ్ మెంట్ ఫీచర్‌తో గతేడాది తీసుకొచ్చిన క్రెడ్ గ్యారేజ్‌ను 6.5 మిలియన్ వాహనదారులు వినియోగిస్తున్నారని తెలిపారు. క్రెడ్ నుంచి త్వరలో మరిన్ని కొత్త ఉత్పత్తులు కూడా రాబోతున్నాయని పేర్కొన్నారు.




## మూడు లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**ముంబై, సెప్టెంబర్ 30:** దేశీయ స్టాక్ మార్కెట్ల సూచీలు భారీ నష్టాల్లో ముగిసాయి. గరిష్టాల వద్ద ఇన్వెస్టర్ల లాభాల స్వీకరణకు దిగడం, విదేశీ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను వెనక్కి తీసుకోవడం వంటి కారణాలతో సూచీలు భారీగా పతనమయ్యాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసిఐసిఐబ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్ బ్యాంకు షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలను పడేశాయి. సెన్సెక్స్ 1200 పాయింట్లకు పైగా నష్టపోగా, నిఫ్టీ 26వేల మార్కును కోల్పోయి 25,800 స్థాయికి చేరింది. ఇన్వెస్టర్ల సంపద దాదాపు రూ.3.5 లక్షల కోట్లు ఆవిరైంది. బిఎస్ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.474.4 లక్షల కోట్లకు చేరింది. చివరికి సెన్సెక్స్ 1272 పాయింట్ల నష్టంతో 84,299.78 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 368 పాయింట్లు నష్టపోయి 25,810.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 10 పైసలు పడిపోయి రూ.83.80కి చేరింది. జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, టైటాన్ కంపెనీ, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు మాత్రమే లాభపడ్డాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, నెస్లే ఇండియా, టెక్ మహీంద్రా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 71.64 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2669 డాలర్ల వద్ద కొనసాగింది. వృద్ధికి ఊతం ఇచ్చేలా చైనా ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కొన్నిచర్యలు విదేశీ ఇన్వెస్టర్లు అటుగా దృష్టిసారించినట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే షాంఘై, హాంకాంగ్ మార్కెట్లు సోమవారం రాణించాయి. ఇది మన మార్కెట్లకు నెగెటివ్‌గా మారింది. పశ్చిమాసియాలో నెలకొన్న భౌగోళిక ఉద్రిక్తత పరిస్థితులు కూడా ఇన్వెస్టర్లను కలవరపాటుకు గురి చేస్తున్నాయి. లెబనాన్‌పై ఇజ్రాయెల్ విరుచుకుపడుతుండడం ఇందుకు కారణం. ఫెడ్ వడ్డీ రేట్ల కోత ప్రకటన తర్వాత దూసుకెళ్లిన మార్కెట్లకు గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడం కూడా మరో కారణంగా మార్కెట్ అనలిస్టులు చెబుతున్నారు.








## 'చిన్న మొత్తాలపై' వడ్డీరేట్లు యధాతథం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30:** చిన్న మొత్తాల పొదుపు పథకాలపై వడ్డీరేట్లను కేంద్రం మరోసారి యధాతథంగా ఉంచింది. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికి పాత వడ్డీరేట్లే కొనసాగనున్నాయి. పిపిఎఫ్, సుకన్య సమృద్ధి యోజన, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ వంటి పథకాలపై వడ్డీరేట్లను సవరించకపోవడం వరుసగా ఇది మూడోసారి. జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో కొనసాగిన వడ్డీరేట్లే మూడో త్రైమాసికంలోనూ కొనసాగుతాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. నోటిఫికేషన్ ప్రకారం, సుకన్య సమృద్ధియోజన పథకంపై ఎప్పటిలానే 8.2 శాతం వడ్డీ లభించనుంది. మూడేళ్ల టర్మ్ డిపాజిట్‌పై 7.1శాతం వడ్డీ లభిస్తుంది. పబ్లిక్ ప్రావిడెండ్ ఫండ్ పథకానికి 7.1శాతం, పోస్టాఫీస్ సేవింగ్స్ స్కీమ్‌పై 4శాతం వడ్డీ లభిస్తుంది. కిసాన్ వికాస్ పత్ర పథకంపై 7.5 శాతం లభిస్తుంది. 115 నెలల్లో గడువు తీరుతుంది. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్‌పై 7.7శాతం, మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ 7.4శాతం చొప్పున వడ్డీ లభిస్తుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది.

## యుఎస్‌కు పెరిగిన స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30:** భారత్ నుంచి అమెరికాకు స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు భారీగా పెరిగాయి. గత మూడు త్రైమాసికాలలో విలువపరంగా నాన్ ఇండస్ట్రియల్ డైమండ్ల ఎగుమతులను ఇవి అధిగమించాయి. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 2 బిలియన్ డాలర్లకు చేరుకున్నట్లు డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ గణాంకాలు సూచిస్తున్నాయి. అదే సమయంలో డైమండ్ల ఎగుమతులు 1.44 బిలియన్ డాలర్ల వద్ద ఉన్నాయి. స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఆపిల్ ఐఫోన్లే కీలక పాత్ర పోషిస్తున్నాయి. డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 1.42 బిలియన్ డాలర్లకు చేరుకోగా, అప్పుడు డైమండ్ల ఎగుమతులు 1.3 బిలియన్ డాలర్ల వద్ద ఉన్నాయి. ఆ తర్వాత త్రైమాసికంలో ఎగుమతులు పెరిగి 2.02 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. 2024 ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో భారత్ నుంచి అమెరికాకు ఎగుమతుల్లో స్మార్ట్‌ఫోన్లు నాలుగో స్థానాన్ని ఆక్రమించాయి. మొబైల్ డివైజ్‌ల కోసం భారత్ తీసుకొచ్చిన ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకం విజయాన్ని స్మార్ట్ ఫోన్ ఎగుమతులు సూచిస్తున్నాయని నిపుణులు అంటున్నారు. పిఎల్ఐ ప్రవేశపెట్టడానికి ముందు వీటి ఎగుమతుల విలువ 1.6 బిలియన్ డాలర్ల వద్ద ఉండేది. ఇక భారత్ నుంచి స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఆపిల్ ఐఫోన్లదే అధిక వాటా. 2023 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి 5 బిలియన్ డాలర్ల విలువైన ఆపిల్ ఐఫోన్లు ఎగుమతయ్యాయి. మన దేశం నుంచి మొత్తం స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 11.1 బిలియన్ డాలర్లకు చేరడంలో ఇవి గణనీయ పాత్ర పోషించాయి. ఇక 2024 ఆర్థిక సంవత్సరంలో ఐఫోన్ ఎగుమతుల విలువ 10 బిలియన్ డాలర్లకు చేరుకోగా, భారత్ నుంచి మొత్తం స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో 66శాతానికి చేరాయి.



## ఎల్ అండ్ టి చేతికి కీలక ఆర్డర్

**ముంబై, సెప్టెంబర్ 30:** లార్సెన్ అండ్ టూబ్రో (ఎల్‌అండ్‌టి) సోమవారం దేశంలోని దక్షిణ ప్రాంతంలో ఎనర్జీ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్‌ను అభివృద్ధి, అమలు చేయడానికి ఆర్డర్ పొందినట్లు స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. ఈ ఆర్డర్ ఎల్‌అండ్‌టికి పవర్ ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ వర్టికల్‌కు సంబంధించిన అనుబంధ సంస్థ డిజిటల్ ఎనర్జీ సొల్యూషన్స్ ద్వారా వచ్చింది. ఈ ప్రాజెక్ట్‌లో ఆంధ్రప్రదేశ్, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, తెలంగాణాలలో ప్రాంతీయ/రాష్ట్ర లోడ్ డిస్పాచ్ కేంద్రాల కోసం వ్యవస్థలను ఏర్పాటు చేస్తారు. దీనివల్ల ఎలక్ట్రిక్ గ్రిడ్‌కు సంబంధించిన డిజిటలైజేషన్ మెరుగుపడుతుంది. డిజిటల్ ఎనర్జీ సొల్యూషన్స్ అనేది పవర్ సిస్టం నిపుణుల ప్రత్యేక సెటప్. ఇది భారత్, మధ్యప్రాచ్యం, యుఎస్‌లో ఎలక్ట్రిక్ గ్రిడ్‌కు సంబంధించిన డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయడానికి అధునాతన గ్రిడ్ సేవలు, పవర్ కన్సల్టింగ్ సర్వీసెస్, సిస్టం ఇంటిగ్రేషన్ పరిష్కారాలను అందిస్తోంది.

LARSEN & TOUBRO

## వాణిజ్యం

### 2.17 కోట్ల సిమ్‌కార్డుల రద్దు దిశగా కేంద్రం!

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30:** సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోన్న నేపథ్యంలో కేంద్రం మరిన్ని చర్యలకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. నకిలీ పత్రాలు సమర్పించి పొందిన, సైబర్ క్రైమ్‌లలో ప్రమేయం ఉన్న సిమ్ కార్డుల రద్దు దిశగా కేంద్రం అడుగులు వేస్తున్నట్లు తెలిసింది. ఈచర్యలో అమల్లోకి వస్తే 2.17కోట్ల సిమ్‌కార్డులు రద్దు కానున్నాయి. అలాగే 2.26 లక్షల మొబైల్ ఫోన్లను బ్లాక్ చేయనున్నట్లు కథనాలు పేర్కొన్నాయి. ఇటీవల కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నిర్వహించిన సమావేశంలో ఈ కనెక్షన్ల రద్దుకు సంబంధించిన సమాచారాన్ని టెలికం శాఖ సమర్పించినట్లు తెలిసింది. ఆ సమావేశంలో బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్, ఆర్‌బిఐ, జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఎ), ఐటి శాఖ,



సిబిఐకు చెందిన అధికారులు, ఇతర భద్రతా ఏజెన్సీలకు చెందిన నిపుణులు, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు. సిమ్ కార్డులు జారీ చేసేప్పుడు నో యువర్ కస్టమర్‌ని సమర్థవంతంగా అమలు చేసేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. కంబోడియా కేంద్రంగా జరుగుతున్న సైబర్ నేరాల గురించి కొన్ని నెలల క్రితం మీడియాలో కథనాలు వెలువడిన విషయం విదితమే. దాదాపు 5వేల మంది భారతీయులు ఆ దేశంలో చిక్కుకుపోయారని, వారి ఇష్టానికి వ్యతిరేకంగా, వారితో సైబర్ నేరాలు చేయిస్తున్నారని వాటి సారాంశం. డేటా ఎంట్రీ పోస్టులకు భారీ వేతనాల ఆశజూపి, సైబర్ మోసాలు చేయించేవారు. టెలికాలర్లుగా ఫోన్లుచేసి క్రిప్టోకరెన్సీలో పెట్టుబడులు పెడితే భారీగా లాభాలొస్తాయంటూ మోసగించడమే వీరి పని. ఈ విషయం వెలుగులోకి రావడంతో కేంద్రం మంత్రిత్వశాఖలతో కలిపి ఒక కమిటీని వేసింది. బ్యాంకింగ్, ఇమిగ్రేషన్, టెలికం సెక్టార్లలో ఉన్న లోపాలను ఆ కమిటీ గుర్తించింది. ఈ నేపథ్యంలో భారతీయ నంబర్ల మాదిరిగా కనిపించే ఇంటర్నేషనల్ కాల్స్‌ను బ్లాక్ చేయాలని కొన్నినెలల క్రితం టెలికం ఆపరేటర్లకు టెలికం శాఖ ఆదేశాలు జారీ చేసింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.